తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

epaper.vaartha.com WWW.VAARTHA.COM హైదరాబాద్ సిటీ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-8-2017 ఆదివారం సంపుటి :23 సంచిక : 207 పేజీలు :12 వెల : 6.00



ప్రపంచంలోనే అతిపెద్ద షోరూంలలో ఒకటి! 1,30,000 చ॥అ
ముఖ్య అతిథులుగా విచ్చేసి షోరూంను ప్రారంభించువారు.

శ్రీమతి & శ్రీ కె.టి.రామారావు గారు

ఐటీ, పరిశ్రమలు, ఎన్ఆర్ఐ సంక్షేమం, జౌళి, గనులు, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు, తెలంగాణ.

లలితా జ్యువెల్లరి షోరూం
బ్రహ్మాండ ప్రారంభోత్సవం,
నేడు
ఉ॥10.00 గంటలకు
సోమాజిగూడ సర్కిల్,
హైదరాబాద్.
మనసారా ఆహ్వానం పలుకుతున్నాం!



వజ్రాభరణాల విభాగాన్ని ప్రారంభించువారు
శ్రీమతి & శ్రీ ఎ.సుభాస్కరణ్ గారు
చైర్మన్, లైకా గ్రూపు

Lalithaa™
హైదరాబాద్
తిరుపతి • విశాఖపట్నం
చెన్నై • మధురై • తిరుచ్చి • పుదుచ్చేరి • కుంభకోణం
బెంగళూరు • రామనాథపురం • కోయంబత్తూరు



ఇది పెద్దదే కావొచ్చు, కానీ దయచేసి చదవండి,
నగలు కొనే విధానంలో మార్పును తీసుకొస్తుంది!

మనసులోని నా మాట నేరుగా మీతోనే..

ఏడేళ్ల వయస్సులో భోజనానికి కూడా ఎన్నో కష్టాలు ఎదుర్కున్నా. పేదరికంలో పెరిగా. చదువుకునే స్థోమత కూడా లేనందువల్ల.. నెల్లూరులో నగలు తయారు చేసే కేంద్రంలో పన్నెండేళ్ల వయస్సులో కూలీగా చేరా. తనదాకా వస్తేకానీ.. తెలియదు!' అని చెబుతుంటారు. అది వందశాతం అక్షరసత్యమండి! పేదరికాన్ని అనుభవించినందువల్ల, ఈ రోజుకీ నగటు వ్యక్తి కష్టనష్టాలను అర్థం చేసుకోగలను. వేళకు తినక, అహర్నిశలు శ్రమిస్తూనే ఉన్నాం, ఎందుకు?.. రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలను సైతం లెక్కచేయక శరీరానికి విశ్రాంతి లేకుండా పనిచేస్తున్నామే, ఎందుకు? నాలుగు కాసులు సంపాదించుకోవడానికేగా!.. ఆ డబ్బును పిచ్చుకగూడులా చేర్చుకోవడానికేగా? ఇంటి పనులు చూసుకుంటూ, పిల్లల్ని పెంచి పోషిస్తూ, ఉద్యోగానికి కూడా వెళ్తున్నారే మహిళలు- ఎందుకు? కుటుంబ ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడానికేగా?.. ఇలా కష్టపడి సంపాదించిన డబ్బును వృథా చేయవచ్చా? ఒక వస్తువును కొనుగోలు చేసేటప్పుడు దానికి న్యాయంగా చెల్లించాల్సిన డబ్బు కన్నా ఎక్కువగా చెల్లించడం తప్పేగా?

మనదేశంలో బంగారం ఓ అలంకార వస్తువు మాత్రమే కాదండి, అది ఇంటికే ఓ భద్రత! అవసరానికి ఆదుకునే ఆపద్బాంధవ పెట్టుబడి. మరి అలాంటి బంగారాన్ని సరైన ధరకు కొనడం ఎంత ముఖ్యం? నగల వ్యాపారిగా అడగడం లేదు, ప్రజల ఆశీస్సులతో ప్రస్తుతం ఓ మంచి స్థాయికి వచ్చిన తర్వాత కూడా రోజుకు 18గంటల పాటు శ్రమించే ఓ కుటుంబ యజమానిగా అడుగుతున్నా. అంతేకాదు.. నగల తయారీ రంగంలో తమిళనాడులోని వేల్స్ విశ్వవిద్యాలయం నుంచి ఇటీవల డాక్టరేట్‌ను అందుకున్నానన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించాలని అనుకుంటున్నా. 10,700 కోట్ల రూపాయలు టర్నోవర్ చేసే, దక్షిణాదిలో ప్రముఖంగా భాసిల్లుతున్న ఓ నగల సంస్థ అధినేతగా, వ్యాపారవేత్తగా అడగడం లేదు. దయచేసి మీలో ఒకడిగా నన్ను భావించండి. నగలను కొనేటప్పుడు అవసరానికి అధికంగా తరుగు చెల్లించవచ్చా? నగదును వృథా చేయవచ్చా? ఆభరణాల విక్రయాలు మాత్రమే మా లక్ష్యం కాదు.. మేం పొందే 1.25% మార్జిన్ ఆదాయంతో ఎంతో సంతోషపడుతున్నాం. సరైన అవగాహనతో ప్రజలు నగలు కొనాలన్నదే మా ఆశయం.

ఏదో ఆఫర్ ఇస్తున్నారు, నమ్మకంగా చెబుతున్నారు, చాలా రాయితీలు లభిస్తాయి.. అనుకుంటూ మీ దృష్టిని ఏమాత్రం మరల్చకండి. మనం ఎంత నగదు చెల్లిస్తున్నాం.. అందుకు ఎన్ని గ్రాముల బంగారం లభిస్తోంది, ఏ షోరూంలో గరిష్ఠంగా (NETT PHYSICAL WEIGHT OF GOLD IN GRAMS) బంగారం ఇస్తారనే విషయంపై మాత్రమే మీరు దృష్టి కేంద్రీకరించాలి. ప్రతి రూపాయికీ లెక్క చూసుకోండి. ఏమాత్రం తప్పులేదు.. ఎందుకంటే అది మీ డబ్బు! ఇంకో విషయం.. BIS 916 హాల్‌మార్క్ బంగారంతో తయారు చేసిన ఆభరణమేనా అని సరిచూసుకోండి. వజ్రాభరణమైతే అంతర్జాతీయ స్థాయి సర్టిఫికెట్ తప్పకుండా ఉండాలి. ఇది నగాజ్ ఆభరణం, ఇది కాస్టింగ్ ఆభరణం, నగ పనితనం ఎక్కువ అన్న లొసుగులను ఏమాత్రం నమ్మొద్దు. ఎంత పనితనం ఉన్నప్పటికీ మీరు పొందాల్సిన బంగారం బరువులో రాజీ పడొద్దు. ఇదివరకు ఎంతో శ్రమకోర్చిన నగదును అధిక ధరల నగల కోసం వృథా చేసింది చాలు. ఇకపై వాటికి స్వస్తి పలకండి. తయారీ ధరకే బంగారు నగలు, వజ్రాభరణాలు మరియు వెండి వస్తువులు అందజేస్తుండటం చాలా సంతోషంగా ఉంది. మార్కెట్‌లోనే తక్కువ ధరకే మావద్ద నగలు లభ్యమవుతాయి.

బేరమాడే అవసరం మీకు ఏమాత్రం ఉండనంత తక్కువ ధరలకే లభిస్తాయి. మీ సంతోషం కోసం 1 నుంచి 9% తరుగుతో బంగారు ఆభరణాలు (అతి తక్కువ ఆభరణాలకు 10 నుంచి 16% వరకు), దేశంలోనే అతితక్కువ ధరకు వజ్రాభరణాలు లలితా జ్యువెల్లరిలో అందజేస్తున్నాం. వేలాది, లక్షలాది రూపాయలు ఆదా చేయవచ్చు. అలా ఆదాచేసిన డబ్బు ఆదాయమేగా! (Money saved is money earned) నేను చెప్పే విషయాన్ని మీరలాగే పాటించాల్సిన అవసరం లేదు. నాలుగు షోరూంలలో పరిశీలించి ఆ తర్వాత లలితా జ్యువెల్లరికి వచ్చి చెక్ చేసుకోండి. మీరు చెల్లించే నగదుకు తగ్గ బరువులో బంగారాన్ని ఇంటికి తీసుకెళ్తున్నారా అని పరిశీలించండి. ఇకపై మీరు అవసరానికి మించి అధిక నగదు వెచ్చించి నగలు కొనాల్సిన అవసరం లేదు. మా 15వ షోరూంను మహోన్నతమైన తెలంగాణ ప్రజల మధ్య ప్రారంభిస్తుండటం ఆనందంగా ఉంది. తెలంగాణ ప్రజలకు మాత్రమే కాదండి, నా జీవితానికి కూడా ఇది సువర్ణరోజు. లలితా జ్యువెల్లరికి మిమ్మల్నిసాదరంగా ఆహ్వానిస్తున్నాం. మీ ఇల్లు బంగారం కావాలని మంచి మనసుతో లలితా జ్యువెల్లరి కుటుంబం తరపున మనసారా కోరుకుంటున్నాం.

6-3-883, SBR సౌక్, సోమాజిగూడ సర్కిల్,
హైదరాబాద్, తెలంగాణ. ఫోన్: 040 - 6748 6677.

డా॥ యం. కిరణ్‌కుమార్,
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్, లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్.



ట్రస్టు పేరుతో భూములు కొనుగోలు చేసిన ప్రాంతం ఇదే

నల్లగొండ జిల్లాలోను గుర్మీత్ సింగ్‌కు ఆస్తులు

ఆశ్రమం పెట్టే యోచనతో భూమి కొనుగోలు

డేరా సచ్చా సౌదా సిర్సా ట్రస్ట్ పేరుతో రిజిస్ట్రేషన్

నల్లగొండ, ఆగస్టు 26 ప్రభాతవార్త ప్రతినిధి: ఇద్దరు మహిళల అత్యాచారం కేసులో దోషిగా నిర్ధారింపబడి దేశ వ్యాప్తంగా పేరు మారుమోగిపోతున్న గుర్మీత్‌రామ్ రహీమ్ సింగ్‌కు నల్లగొండ జిల్లాలోను ఆస్తులున్నాయి. గుర్మీత్ డేరా సచ్చ సౌదా ఆశ్రమానికి నిర్వాహకులుగా కొనసాగుతున్నారు. 2008 నుంచి నల్లగొండ జిల్లాలోని వెలిమినేడు వద్ద దాదాపు 56ఎకరాల భూమి కొనుగోలు చేశారు. హైదరాబాద్ - విజయవాడ రహదారి ప్రక్కనే ఈ భూమి ఉంది. రోడ్డువైపు ప్రహరీ నిర్మించి ఆయన చిత్రపటంతో ఒక బోర్డు ఏర్పాటు చేశారు. ఇక్కడ ఆశ్రమాన్ని పెట్టె యోచనతో భూమిని కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఈ భూమి దగ్గర శ్యామ్‌లాల్ అనే వ్యక్తి మాత్రమే ఉంటున్నారు. ఇదిలా ఉంటే దీంట్లో కొంత అసైన్డ్ భూమి కూడా ఉందని ప్రభుత్వం వెంటనే పూర్తి సర్వే చేసి ఈ భూమిని దళితులకు భూపంపిణీ కింద పంచాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ముంచెత్తిన వాన

≫ చెట్లు కుప్పకూలాయి. రాత్రి సమయంలో ఒక్కసారి భారీగా వర్షం ప్రారంభమై భారీగా కురవడంతో ప్రజలు ఇబ్బందులు తప్పలేదు. ఏ రహదారిపై చూసినా భారీగా నీరు నిలవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పలేదు. లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. హుస్సేన్‌సాగర్ గరిష్టనీటి మట్టానికి చేరింది. శుక్రవారం రాత్రి నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ఎఫ్‌టిఎల్ నీటి మట్టాన్ని దాటింది. శనివారం ఉదయం 8గంటల వరకు 513.48 అడుగులకు చేరుకుంది. 6గంటల సమయంలో 513.41అడుగులకు చేరుకుంది. వాస్తవంగా సాగర్ గరిష్టనీటి మట్టం 513.41అడుగులు దాదాపు హుస్సేన్‌సాగర్‌లోకి గరిష్టనీటి మట్టాన్ని దాటింది. ఇక 1200క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, 3200 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో ఉంది. రహదారులపై ప్రయాణం చేయడం గగనతరంగా మారింది. గణనాయకుల ఉత్సవాలు ప్రారంభం కావడంతో పాటు సెలవు రోజు కావడంతో బయటకు వచ్చిన వారికి ఇబ్బందులు తప్పలేదు. ఏ రహదారిపై చూసినా నీళ్లు ఉండడంతో గంటల తరబడి ట్రాఫిక్ జాంలు, గుంతల్లో వాహనాలు జారి కింద పడిపోవడం ఇలా చెప్పుకుంటూ పోతూ నగరంలో కురుస్తున్న వర్షాలకు నరకాన్ని చూపిస్తున్నాయని చెప్పొచ్చు. నగరంలో ఎప్పుడు వర్షం కురిసినా నగర వాసులు భయం తప్పడం లేదు. శుక్రవారం నుంచి కురుస్తున్న వర్షాలకు రహదారులపై భారీగా నీరు నిల్వడం, మ్యాన్‌హోల్స్ తెరుచుకోవడం, మోకాలి లోతు వరకు నీళ్లు, లోతట్టు జలమయం అయ్యాయి. ముందస్తు చర్యలు తీసుకున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితం కనిపించడం లేదు. ప్రధానంగా నగరానికి సంబంధించి దీర్ఘకాలికంగా ఉండే ఖచ్చితమైన ప్రణాళిక చేయకపోవడంతోటే ప్రతి సంవత్సరం వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. వర్షం కురిసినప్పుడు వర్షం నీరు సాఫీగా వెళ్లాల్సి ఉండగా, అలా వెళ్లకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

హైదరాబాద్‌కు రావొద్దు!

≫ రికార్డులపై చారిత్రాత్మక ప్రక్షాళన జరగాలని కేసిఆర్ ఆకాంక్షించారు. భూ రికార్డులకు సంబంధించిన ఏ మార్పును అయినా నేరుగా రైతుల ద్వారానే జరగాలని..మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులకు నూతన విధానాలపై అవగాహన కల్పించాలని సిఎం కేసిఆర్ మార్గనిర్దేశం చేశారు. వచ్చే ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు అందరికీ టికెట్లు ఇస్తామని కేసిఆర్ స్పష్టం చేశారు. వారిని గెలిపించే బాధ్యత కూడా తనదేనని ఆయన ప్రకటించారు. రైతు సంఘాల ఏర్పాటులో ప్రజా ప్రతినిధులు క్రియాశీలక పాత్ర పోషించాలని టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలను సిఎం ఆదేశించారు. భూమి రికార్డుల నిర్వహణ, రిజిస్ట్రేషన్ విధానం అత్యంత పారదర్శకంగా ఉండాలని ఆయన సూచించారు. భూరికార్డుల ప్రక్షాళన, రిజిస్ట్రేషన్ విధానంలో మార్పులు, భూ రికార్డుల నిర్వహణ, సమగ్ర భూ సర్వే నిర్వహణ తదితర అంశాలపై సిఎం కేసిఆర్ పార్టీ ప్రజాప్రతినిధులకు మార్గనిర్దేశం చేశారు. డిసెంబరు నెలఖరు నాటికి భూరికార్డులను సరి చేసి వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరచనున్నామన్నారు. ఈసర్వే వివరాలను సేకరించేందుకు..ఆన్‌లైన్‌లో పొందుపరిచేందకు వెయ్యికి పైగా ఆపరేటర్లను నియమిస్తామన్నారు. అలాగే ఆన్‌లైన్ వివరాల ఆధారంగా ఏడాడికి ఎకరాకు రూ. ఎనిమిది వేల రూపాయలను రైతుకు పెట్టుబడిగా ప్రభుత్వం ఇవ్వాలని నిర్ణయించిందని సిఎం కేసిఆర్ పునరుద్ఘాటించారు. కాగా రాష్ట్రంలోని విపక్షాలను ప్రజలు నమ్మడం లేదని..అన్నీ మనకే అనుకూలంగా ఉన్నాయన్నారు. 2019లో జరిగే సాధారణ ఎన్నికల్లో తమ పార్టీ గెలుపు ఖాయమని..అధికారం మనదేనని సిఎం కేసిఆర్ ధీమా వ్యక్తం చేశారు. అయితే ఎమ్మెల్యేలంతా ప్రజలతో మమేకం కావాలని.. నియోజకవర్గంలోని ప్రజలకు ప్రతి ఒక్కరూ అందుబాటులో ఉండాలని సిఎం సూచించారు. సింగరేణిలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల్లో తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం గెలుపునకుపార్టీ ప్రజాప్రతినిధులంతా కృషి చేయాలని ఆయన తెలిపారు.

ఆదివారం నుంచి మంత్రులు నాయకత్వంలో సింగరేణి విస్తరించిన ప్రాంతాలలో ప్రజాప్రతినిధులు సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశించారు.



శనివారం తెలంగాణ భవన్‌లో సమావేశానికి హాజరైన ఎంపీలు, ఎమ్మెల్యేలు



బతుకమ్మ చీరలను పరిశీలిస్తున్న సిఎం కెసిఆర్

పేద మహిళలకు బతుకమ్మ చీరెలు

రేషన్ షాపుల ద్వారా పంపిణీ: సిఎం కెసిఆర్

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్ పేద మహిళలకు బతుకమ్మ కానుక ప్రకటించారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని రాష్ట్రంలోని 18 ఏళ్ళు నిండిన పేద మహిళలందరికీ చీరలను కానుకగా ఇవ్వనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. రాష్ట్రంలోని కోటి 4 లక్షల 57 వేలకు పైగా పేద మహిళలకు రేషన్ షాపుల ద్వారా సెప్టెంబర్ 18,19, 20 తేదీల్లో చీరల పంపిణీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కుల మతాలకు అతీతంగా పేద మహిళలందరికీ చీరలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. పవర్‌లూమ్, హ్యాండ్లూమ్ కార్మికులకు ఉపాధి కల్పించడం కోసం వారు నేసిన చీరలనే కొనుగోలు చేసి పంపిణీకి సిద్ధం చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు పేద మహిళలందరికీ చీరలందించే విధంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. చీరల పంపిణీ కార్యక్రమాన్ని స్వయంగా పర్యవేక్షించాల్సిందిగా ఆయన కలెక్టర్లను ఆదేశించారు.

'రాక్' అమలుకు రహదారి నిధి

≫ అభివృద్ధి, తెలంగాణ రహదారుల అభివృద్ధి కార్యక్రమం (రాక్), తెలంగాణ రహదారుల అభివృద్ధి కార్యక్రమం (టిరాక్) దీనిద్వారా రాష్ట్రంలోని ముఖ్యమైన రోడ్ల అబివృద్ధి అమలుకు ప్రణాళిక, తెలంగాణ రోడ్ల అభివృద్ధ సంస్థకు ఈకార్యక్రమం (రాక్) అమలుకు రాష్ట్ర రహదారి నిధి ఏర్పాటుకు ప్రతిపాదనలపై మంత్రి అధికారులతో చర్చించారు. ప్రధానంగా నూతనంగా ఏర్పడిన 31 జిల్లాల అభివృద్ధిలో భాగంగా ఆయా జిల్లాల ముఖ్య పట్టణాలకు కనెక్టివిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం, ఆర్అండ్‌బి శాఖ అధ్వర్యంలో అసోసియేట్ ్స అనే కన్సల్టెంట్ సంస్థ ద్వారా అధ్యయనం చేయించింది. ఆసంస్థ రాష్ట్రంలోని 31 జిల్లాలను కలిపే బృహత్తమర కార్యక్రమాన్ని తెలంగాణ రహదారుల అభివృద్ధి కార్యక్రమం అనే ఒక ప్రోగ్రాం ద్వారా చేపట్టేందుక ఒక ప్రతిపాదన తెచ్చింది. దీనికి బంగారు తెలంగాణ రహదారుల అభివృద్ధి కార్యక్రమం (టిరాక్) అని పేరు పెట్టారు.

బీహార్ వరదకు 500 కోట్లు

≫ తీవ్ర ఆటంకం ఏర్పడటంతో పాటు సమస్టిపూర్, దర్భంగా విభాగాలలో అనేక రైళ్లనురద్దు చేయాల్సి వచ్చిందని వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయం కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ ప్రధానికి ఓ ప్రత్యేక నివేదికను సమర్పించారు. అనంతరం ప్రధాని సిఎం నితీష్, డిప్యూటీ సిఎం సుశీల్ మోడీలతో కల్సి కిషన్‌గంజ్, కతిహార్, పూర్ణియా, ఆరరియా తదితర ప్రాంతాలలో ఏరియల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వరదనష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందాన్ని త్వరలోనే బీహార్‌కు పంపిస్తానని చెప్పిన ప్రధాని 500 కోట్ల రూపాయల సహాయ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఆరని 'డేరా' జ్వాలలు

≫ ముమ్మురం చేసారు. రాజ్‌నాథ్ సూచనలతో ఇప్పటికే డేరాలకుచేరుకున్న సైన్యం ఈ కేంద్రాలలో ప్రజలతో శాంతియుత చర్చలు జరుతుపుతునే ఇక్కడ ఆశ్రయం పొందుతున్న వారిని తరలించే ప్రయత్నాలు ముమ్మరం చేసింది. మరోవైపు రాష్ట్రంలో హింసాకాండపై హైకోర్టు స్పందించింది. రాజకీయ ప్రేరణలే ఇందుకు కారణంగా పేర్కొంటూ విధ్వంసంలో నష్టపోయిన వారికి పరిహారం చెల్లించేలా చూడాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే బాబా స్థిర, చరాస్తుల వివరాలు అందించాలని ఆదేశాలు జారీ చేయటం విశేషం

రామ్ రహీమ్‌బాబాపై ఆరోపణలు

ప్రస్తుతం అత్యాచార కేసులో దోషిగా తేలిన గుర్మిత్ రామ్ రహీమ్‌సింగ్ సైతం డేరా సచ్చా సౌదా అనే పేరున్నట డేరాకు ఆధ్యాత్మిక గురువుగా ఉన్నారు. కేవలం 10వ తరగతి మాత్రమే చదివిన ఆయన గురు రవిదాస్ వారసుడినని ప్రకటించుకున్నారు. ఈ డేరాలో రవిదాసియా ధర్మాన్ని చరిస్తూ, ఆతని బోధనలను వెలువరించడంతో పాటు తను సర్వమత సమానానికి ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తినంటూ తన పేరును సైత గుర్మిత్ రామ్ రహిమ్ సింగ్‌గా మార్చుకోవటంతో ఈ డేరా బాబా వెలుగులోకి వచ్చారు.

పక్కా వ్యాపారంగా...

గుర్మిత్ ఆధ్యాతికతతో పాటు తన డేరాకు సంబంధించిన అన్ని విభాగాలను పక్కా వ్యాపార కేంద్రాలుగా మార్చేసారు. డేరా వెబ్‌సైట్‌లో పేర్కొన్న విషయాలను ఓ సారి పరిశీలిస్తే గుర్మిత్ పేరున 11 స్కూళ్లు, రెండు కళాశాలలు నిర్వస్తున్న ఆయన పలు హెయిర్‌ఆయిల్స్ మోదులు, వస్త్రాలు, ఇతర సౌందర్య ఉత్పత్తులు తదితర వందకు పైగా వస్తువులను ఎంఎస్‌జి పేరుతో ఆన్‌లైన్ అమ్మకాలు సాగిస్తున్నారు. సినిమాలంటే తీవ్ర మోజున్న ఈ ఆధ్యాత్మిక బాబా ఏకంగా 100 కోట్ల మార్కు చేరుకున్న నాలుగు చిత్రాలలో కథానాయకుడిగా నటించగా, మరో చిత్రం విడుదలకుసిద్ధంగా ఉంది. ఇచ్చి పుచ్చుకునే వ్యవహారాలు కూడా ఈ డేరాలలో నడుస్తున్నట్లు ఆరోపణలు కూడా చాలానే ఉన్నాయి. ఈ క్రమంలోనే బాబా ఇద్దరు సాధ్విలపై అత్యాచా రానికి ఒడిగట్టినట్లు దాఖలైన కేసు విచారించిన సిబిఐ ధర్మానసం గుర్మిత్ బాబాపై వచ్చిన ఆరోపణలకు తగిన ఆధారాలు ఉన్నట్లు స్పష్టం చేసింది. ఈ మేరకు సోమవారం తీర్పును వెలువరించనున్నట్లు ప్రకటించింది. కాగా హర్యానా, పంజాబ్ ఇరు రాష్ట్రాలలో ముఖ్య ప్రాంతాలలో డేరా బాబా అనుచ రులు విధ్వంస కాండకు దిగటంపై హర్యానా హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపధ్యలో ఇరు రాష్ట్రాలలోని ముఖ్య ప్రాంతాలలో 144 సెక్షన్ అమలులోనికి తీసుకువస్తున్నట్లు హోంశాఖాధికారులు ప్రకటించారు.

తనిఖీలలో దొరుకుతున్న ఆయుధాలు

డేరాబాబాకు శిక్షపడిన నేపథ్యంలో జరుగుతున్న అల్లకల్లోలాను ఎదుర్కొనే క్రమంలో సైనిక బలగాలు గుర్మిత్ సింగ్‌కు సంబంధించిన పలు ఆశ్రమాలతో పాటు హర్యానాలోని డేరా ఆశ్రమాలలో సోదాలు నిర్వహిస్తున్నాయి. ప్రధాన కార్యాలయాన్ని విడిచి వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. దాదాపు లక్ష మంది వరకు డేరా బాబా అనుచరులు ఇక్కడ ఉన్నట్లు సిర్సా పోలీసు అధికారి ఒకరు చెప్పారు. కాగా శనివారం నిర్వహించిన సోదాలలో సిర్సాలో డేరాలో రెండు ఏకె 47 తుపాకులు లభ్యంకాగా కురుక్షేత్ర డేరా 2500 లాఠీలు, అనేక ఆయుధాలు లభ్యమైనట్లు ఆ రాష్ట్ర హోంశాఖ అదనపు కార్యదర్శి రామ్ నివాస్ మీడియాకు చెప్పారు.

ఖండించిన రాష్ట్రపతి కోవింద్

గుర్మిత్ రామ్ రహీమ్‌సింగ్‌పై ఆరోపణలు రుజువైనట్లు సిబిఐ కోర్టు తేల్చి చెప్పిన నేపథ్యంలో పంజాబ్ హర్యాలలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకోవటాన్ని రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఖండించారు.

అత్యాచార కేసులో జైలుకు డేరాబాబాను తరలించడం పట్ల నిరసన వ్యక్తం చేస్తున్న ఆతని అభిమానుల మధ్యకు అసాంఘిక శక్తులు చేరి శాంతి భద్రతలకు విఘాతం కలిస్తున్నటుల హర్యాణా ముఖ్యమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ ఆరోపించారు. ఇప్పటి వరకు 37 మంది మరణించారని 300 మంది వరకు గాయాల పాలైనట్లు సిఎం ఆవేదన వ్యక్తం చేసారు.

కేంద్ర హోం మంత్రి సమీక్ష

హర్యానా, పంజాబ్‌లలో గత రెండురోజులుగా చెల రేగుతున్న హింస, ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలపై కేంద్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు ఆరాలు తీస్తోంది. ఈ మేరకు కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేరుగా వీడియో కాన్ఫరెన్స్‌లద్వారా భద్రతా ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు.

ప్రధాని మోడీఆరా

డేరాబాబాని నేరస్తునిగా నిర్ధారిస్తూ కోర్టు తీర్పు చెప్పిన నేపథ్యంలో పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో హింసచెలరేగటంపై ప్రధాని మోడీ ఆందోళన వ్యక్తం చేసారు.

వారం - వర్జ్యం
27-8-2017 ఆదివారం
హేవళంబి నామ సంవత్సరం
దక్షిణాయనం, భాద్రపదమాసం శుక్లపక్షం
షష్టి రా. 10.55
స్వాతి రా. 7.23
రా. సా. 4.30-6.00
వ. రా. 1.27-3.11

బిల్లుల చెల్లింపు వాయిదా!

≫ విధించక తప్పని పరిస్థితులు ఏర్పడుతున్నాయి.అందుకే ఇతర పనులకు బిల్లుల చెల్లింపును తగ్గించి, ప్రతి నెల సర్దుబాటు చేసుకుని జీతాలకు పెన్షన్లకు ముందుగా చెల్లించేందుకు ప్రాధాన్యత ఇస్తూ, నిధుల సర్దుబాటుకు కార్యాచరణకు ఆర్థిక శాఖ సిద్ధం చేసుకుంటున్నది. నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించి ప్రతి నెల రెండు వేల కోట్ల వరకు బిల్లుల చెల్లింపునకు నిధులు కేటాయిస్తామనే హామీ కూడా నెవరవేరడం లేదు. బడ్జెట్ కేటాయింపులు భారీగా ఉండి 27 వేల కోట్లకు పైగానే ఈ శాఖకు కేటాయించినప్పటికీ జరుగతున్న వ్యయం పరిశీలిస్తే ఆర్థిక సంవత్సరం నాటికి 16 వేల కోట్ల వరకు కూడా ఈ పద్దుకింద ఖర్చు చేయడం సాధ్యం కాదని భావిస్తున్నారు. బడ్జెట్ కేటాయింపులతో సంబంధం లేకుం డా మిషన్ భగీరథ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయం కంటే రుణాలు సేకరించి ఖర్చు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 30వేల కోట్ల వరకు రుణాలు సేకరిస్తున్నారు. దీంతో ఈ పనులకు ఆర్థిక ఇబ్బందులు ఏర్పడటం లేదని భావిస్తున్నారు. ఇంటింటికీ నల్లాల ద్వారా రక్షిత మంచినీటిని అందించిన తర్వాతనే 2019 సాధారణ ఎన్నికల్లో పోటీ చేస్తామని స్వయంగా ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రకటించినందున అధికార యంత్రాంగం ఈ కార్యక్రమం అమలుకు అధిక శ్రద్ధ తీసుకుంటున్నది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్‌పి సింగ్ పంచాయతి-గ్రామీణాభివృద్ధి శాఖను నిర్వహిస్తున్నారు. జిల్లా అధికారులతో ఎప్పటికప్పుడు ఆయన సమీక్షిస్తున్నప్పటికీ ముఖ్యమంత్రి కూడా చొరవ తీసుకుంటున్నారు. బడ్జెట్ కేటాయింపులకే నిధుల కొరత అధికంగా ఉన్నప్పటికీ పాలనా యంత్రాంగం ఇతరత్రా హామీలతో కొత్త ఖర్చును ఆర్థిక శాఖ ముందుకు తెస్తుండటంతో ఖజానాపై మరింత భారం పడుతున్నది. తాజాగా ప్రభుత్వం రెడ్డి హాస్టల్ కాంప్లెక్స్‌కు 10 ఎకరాల స్థలం కేటాయించడంతోపాటు పది కోట్ల రూపాయలను మంజూరు చేస్తూ జిఒ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు పది కోట్ల రూపాయలను ఈ కార్యక్రమానికి అందించడానికి జిఒ ఇవ్వడానికి ముందుగా ఆర్థిక శాఖ సుముఖత వ్యకం చేయలేదని తెలిసింది. బడ్జెట్‌లో ప్రతిపాదించని ఇలాంటి కార్యక్రమాలకు నిధుల మంజూరు చేయడం సమంజసం కాదనే విధంగా ఆర్థిక శాఖ ఫైల్‌పై స్పష్టంగా కొర్రీ రాసినా ఫలితం లేకుండా పోయింది. పాలన యంత్రాంగం ఒత్తిడి తేవడంతోపాటు ఈ మేరకు ఆర్థిక శాఖ నిర్ణయాన్ని ఓవర్‌రూల్ చేసిందిజ దీంతో జిఒ జారీ అయింది. బడ్జెట్ కేటాయింపుల ప్రకారం ఆయా శాఖలకు పనులు పూర్తి చేసేందుకు నిధుల కొరత ఏర్పడుతున్నప్పటికీ ఇతర హామీలకు బడ్జెట్‌తో సంబంధం లేకుండా నిధులు మంజూరవుతున్నాయని,ఇది ప్రభుత్వ ఖజానాపై పెను భారంగా మారుతూ, ఆర్థిక ఒడిదొడుకులకు కారణమవుతున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇప్పటికే ఆయా శాఖలకు సుమారు ఆరు వేల కోట్ల రూపాయల బిల్లులు వివిధ దశల్లో పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. ఇందులో సింహ భాగం నీటిపారుదల శాఖకు చెందినవే.

SINGAM KUIL ORANGE FRIDAY
Draw No:115 DrawDate on:25/08/17

SINGAM SERIES
1st Prize Rs.10.000/- S 485758
2nd Prize Rs.7.000/- 79636
3rd Prize Rs.3.500/-
01510 04945 15150 18926 41654
60674 74926 80850 81040 84617
4th Prize Rs.200/-
0405 0438 0501 1391 3417 4557 5201
6078 6644 8043
5th Prize Rs.100/-
0803 4028 4571 4830 5299 6247 6780
6782 8842 8981
6th Prize Rs.50/-
0118 1195 2055 4942 6005 7068 8511
0130 1322 2186 5121 6031 7094 8546
0178 1364 2279 5129 6043 7236 8551
0363 1405 2538 5160 6058 7335 8572
0459 1421 2540 5217 6090 7567 8678
0504 1577 2673 5272 6129 7619 9290
0639 1631 2789 5325 6156 7649 9714
0670 1659 3005 5335 6257 7696 9720
0773 1676 3073 5349 6312 7750 9732
0836 1677 3380 5520 6479 7901 9744
0969 1736 3717 5578 6538 8109
0981 1746 4225 5586 6564 8130
1002 1844 4431 5765 6639 8288
1026 1878 4563 5770 6792 8424
1134 1992 4919 5877 6834 8475

KUIL SERIES
1st Prize Rs.10.000/- K 612813
2nd Prize Rs.7.000/- 91783
3rd Prize Rs.3.500/-
04736 24192 29499 47116 48784
55839 60213 77160 87939 88785
4th Prize Rs.200/-
1355 1567 3416 3440 4606 5128 5796
5925 6322 8216
5th Prize Rs.100/-
0654 2939 3112 5029 6001 6110 6826
7754 7969 8758
6th Prize Rs.50/-
0131 1386 3438 4554 6250 7162 8684
0176 1429 3526 4580 6369 7211 8815
0320 1739 3871 4806 6520 7319 8838
0541 1819 3894 4847 6536 7695 9059
0576 1860 3951 4853 6562 7710 9083
0644 2040 4002 4881 6570 7717 9193
0811 2269 4186 4921 6745 7736 9327
0992 2333 4252 4961 6795 7768 9453
0997 2696 4258 5282 6865 7803 9766
1032 2895 4340 5357 6900 7871 9829
1041 3083 4381 5481 6923 7920
1128 3121 4419 5887 6947 8217
1159 3173 4464 6075 7009 8248
1182 3331 4488 6120 7012 8405
1363 3382 4501 6182 7061 8425

ROSA DEER GOLD FRIDAY
Draw No:115 DrawDate on:25/08/17

ROSA SERIES
1st Prize Rs.10.000/- R 369024
2nd Prize Rs.7.000/- 56791
3rd Prize Rs.3.500/-
02224 12139 15376 16280 25931
59166 71850 79846 95783 98160
4th Prize Rs.200/-
3635 4625 4850 5340 5801 7010 8875
9316 9338 9642
5th Prize Rs.100/-
0064 0869 3169 4639 4701 4801 4839
6633 6763 7753
6th Prize Rs.50/-
0276 1379 2738 4589 6099 7000 9411
0311 1529 3141 4645 6136 7078 9507
0385 1751 3217 4697 6190 7166 9579
0400 1771 3241 4728 6234 7205 9588
0447 1855 3332 4762 6417 7280 9706
0452 1970 3391 4856 6462 7367 9749
0719 2128 3465 4986 6508 7497 9823
0806 2293 3466 5000 6531 7529 9903
0889 2318 3747 5001 6642 7806 9944
1076 2364 4023 5294 6661 7893 9986
1122 2371 4058 5379 6702 8038
1169 2390 4184 5411 6726 8343
1229 2497 4324 5419 6904 8885
1265 2529 4467 5735 6909 8971
1292 2730 4497 5843 6989 9391

DEER SERIES
1st Prize Rs.10.000/- D 043714
2nd Prize Rs.7.000/- 24718
3rd Prize Rs.3.500/-
05456 21213 50183 54820 60041
66943 71874 74097 87409 89003
4th Prize Rs.200/-
0386 1272 2020 2031 3880 5320 7212
7672 9031 9709
5th Prize Rs.100/-
0937 3128 3642 4204 4220 4303 4400
6132 8595 8741
6th Prize Rs.50/-
0045 1298 3109 4452 5417 7399 8894
0111 1357 3235 4460 5566 7411 8915
0289 1367 3360 4487 5689 7583 9086
0395 1439 3371 4545 5746 7706 9174
0451 1451 3573 4546 5781 7880 9177
0456 1657 3652 4674 5794 7971 9630
0535 1901 3697 4682 5879 8031 9665
0579 2047 3751 4750 6035 8053 9811
0661 2412 3965 4866 6285 8090 9922
0694 2509 3969 4870 6443 8362 9948
0777 2613 4070 5003 6465 8372
0972 2638 4154 5142 6766 8450
1051 2708 4239 5240 6863 8693
1080 2845 4276 5380 6910 8694
1196 2849 4423 5415 7300 8753

SINGAM KUIL WHITE SATURDAY
Draw No:115 DrawDate on:26/08/17

SINGAM SERIES
1st Prize Rs.10.000/- S 318439
2nd Prize Rs.7.000/- 47402
3rd Prize Rs.3.500/-
19762 20413 33620 34451 52875
57215 71070 77889 83357 95595
4th Prize Rs.200/-
0362 3690 4249 4371 6145 6976 9046
9272 9494 9858
5th Prize Rs.100/-
2008 2291 2743 2988 4146 5775 5816
7330 8653 9476
6th Prize Rs.50/-
0026 1710 2906 4801 6725 7769 9101
0054 1849 2984 4832 6735 7930 9163
0106 2078 3217 4852 6754 7933 9206
0145 2079 3403 5346 6760 8170 9339
0430 2205 3427 5418 6790 8335 9389
0467 2219 3526 5467 6806 8386 9490
0519 2260 3706 5531 6844 8463 9498
0543 2342 3797 5642 6958 8568 9528
0698 2487 3907 5830 7070 8587 9888
0763 2500 4038 5841 7082 8716 9913
1101 2556 4297 5885 7170 8780
1124 2587 4421 5912 7216 8826
1293 2657 4465 5995 7601 8949
1374 2806 4699 6080 7643 8966
1409 2892 4789 6333 7765 9008

KUIL SERIES
1st Prize Rs.10.000/- K 803941
2nd Prize Rs.7.000/- 58836
3rd Prize Rs.3.500/-
11527 34533 42783 44166 56039
57560 85012 91113 95311 97392
4th Prize Rs.200/-
1418 2009 2110 2539 3368 4731 5022
6210 8149 9924
5th Prize Rs.100/-
0090 0162 0646 1920 2923 4003 5400
5544 8476 9688
6th Prize Rs.50/-
0068 1743 3195 4828 6548 7979 9460
0082 1748 3221 4904 6730 8107 9473
0414 1857 3418 4908 6813 8252 9497
0438 1864 3442 4982 6846 8390 9514
0481 2159 3495 4990 7061 8437 9569
0508 2189 3798 5127 7125 8459 9669
0630 2268 3932 5204 7316 8583 9771
0721 2313 4129 5220 7360 8697 9893
0724 2449 4224 5661 7639 8990 9925
0754 2533 4266 5747 7690 9251 9969
0895 2705 4300 5872 7708 9271
0988 2912 4524 5941 7719 9374
1223 2926 4532 6041 7822 9433
1640 2948 4567 6043 7824 9438
1670 3183 4790 6079 7859 9459

ROSA DEER DIAMOND SATURDAY
Draw No:115 DrawDate on:26/08/17

ROSA SERIES
1st Prize Rs.10.000/- R 234829
2nd Prize Rs.7.000/- 07515
3rd Prize Rs.3.500/-
22366 54818 57679 64219 68956
83302 85316 93099 95249 96806
4th Prize Rs.200/-
0841 1020 3149 4112 4272 4706 6240
7766 9603 9966
5th Prize Rs.100/-
1344 1718 2087 2278 2821 2900 5488
7875 9161 9180
6th Prize Rs.50/-
0070 1201 2835 4189 5604 7382 9050
0230 1220 2839 4359 5802 7435 9082
0277 1484 2863 4458 5865 7511 9090
0358 1493 3080 4462 6011 7704 9125
0422 1760 3156 4472 6092 7808 9256
0588 1823 3166 4530 6176 7874 9499
0602 1839 3172 4653 6358 7898 9516
0611 2027 3314 4710 6385 8076 9703
0655 2056 3378 4759 6392 8102 9739
0778 2175 3390 4885 6433 8508 9935
0795 2182 3617 4981 6499 8523
1068 2629 3711 5018 6649 8656
1109 2780 3981 5031 6961 8756
1138 2791 4040 5122 7028 8936
1173 2825 4102 5135 7234 8995

DEER SERIES
1st Prize Rs.10.000/- D 601334
2nd Prize Rs.7.000/- 88339
3rd Prize Rs.3.500/-
09391 11361 13063 24993 45270
56746 63104 74811 75740 98867
4th Prize Rs.200/-
1666 2547 2909 3312 3348 5230 5692
7132 7726 9025
5th Prize Rs.100/-
1302 1485 2314 2858 3930 4213 4851
5063 5949 9533
6th Prize Rs.50/-
0028 1682 2819 4264 6040 7182 9040
0383 1691 2830 4270 6044 7770 9052
0619 1845 2998 4316 6087 7938 9158
0666 1854 3090 4676 6108 7944 9274
0725 1969 3186 4746 6233 8132 9420
0823 2012 3338 4772 6284 8137 9618
0847 2028 3363 4932 6337 8323 9809
0938 2043 3408 4964 6395 8627 9839
0942 2093 3500 5068 6528 8766 9897
0974 2229 3516 5235 6602 8769 9985
1111 2271 3666 5341 6668 8855
1463 2482 3734 5575 6885 8923
1481 2523 3758 5707 6893 8927
1539 2643 3901 5890 6983 8973
1637 2801 4199 5937 7066 9019

THANGAM NALLANERAM CHARM FRIDAY
Draw No:115 DrawDate on:25/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 471050
2nd Prize Rs.7.000/- 53972
3rd Prize Rs.3.500/-
03231 11170 13271 31430 65432
69441 84014 86289 98941 99981
4th Prize Rs.200/-
0562 1808 2986 3148 3766 3967 7690
9205 9705 9885
5th Prize Rs.100/-
0026 0557 1689 2111 3307 6734 7312
7624 8202 8522
6th Prize Rs.50/-
0057 0855 2974 3978 5756 6903 8719
0092 0859 3040 4020 5824 7284 8830
0163 1110 3190 4037 5851 7353 9043
0182 1164 3201 4187 5869 7357 9196
0203 1362 3215 4338 5928 7491 9334
0307 1470 3263 4392 6374 7513 9437
0325 1512 3272 4473 6518 7516 9457
0457 1574 3439 4495 6532 7804 9461
0500 1892 3592 4512 6589 7805 9628
0517 2138 3608 5118 6613 8172 9772
0552 2144 3777 5192 6645 8245
0563 2326 3799 5239 6824 8321
0610 2450 3885 5351 6825 8373
0647 2639 3887 5620 6857 8399
0678 2850 3948 5632 6892 8576

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 359093
2nd Prize Rs.7.000/- 33753
3rd Prize Rs.3.500/-
06304 21274 26669 28619 31338
47924 52179 67437 73950 90025
4th Prize Rs.200/-
0034 2382 3106 4108 4757 5695 5793
7555 8665 8984
5th Prize Rs.100/-
0156 1354 1885 1956 2190 2868 4320
4323 8466 8931
6th Prize Rs.50/-
0074 1434 2983 5111 6381 7908 9167
0260 1499 3350 5254 6455 7927 9175
0423 1522 3431 5318 6672 8062 9190
0525 1549 3665 5476 6721 8220 9406
0536 1559 3780 5588 6737 8300 9429
0591 1726 3895 5732 6817 8465 9578
0684 1951 3983 5754 6990 8673 9600
0896 2074 3999 5800 7090 8794 9678
0962 2095 4035 5845 7140 8882 9866
0970 2154 4080 5884 7260 8989 9958
1143 2228 4172 5910 7487 9029
1345 2287 4181 5921 7581 9081
1365 2372 4242 6095 7772 9104
1381 2514 4449 6108 7886 9134
1422 2852 4725 6256 7888 9162

KUMARAN VISHNU STORM FRIDAY
Draw No:115 DrawDate on:25/08/17

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 957148
2nd Prize Rs.7.000/- 77745
3rd Prize Rs.3.500/-
02605 06803 39591 45730 50813
61442 62316 69425 86120 88202
4th Prize Rs.200/-
1168 4048 4913 4994 5228 6474 6876
7004 7544 9460
5th Prize Rs.100/-
0204 0234 2346 5146 5251 5601 6615
7217 7477 8075
6th Prize Rs.50/-
0254 1459 3378 4865 6047 7664 8787
0286 1490 3603 4873 6048 7685 8834
0588 1542 3628 4953 6140 7738 8865
0611 1580 3869 4968 6300 7907 9144
0627 1662 3879 5110 6317 7919 9523
0629 1828 3966 5195 6716 8003 9627
0669 1865 3985 5288 6752 8214 9688
0844 1867 3995 5336 6829 8276 9695
0864 1910 4333 5446 6852 8303 9715
0925 1973 4414 5454 6868 8357 9800
0949 1991 4518 5605 6945 8454
1042 2387 4543 5627 7035 8490
1162 2499 4712 5807 7291 8550
1203 2735 4831 5908 7416 8647
1313 2932 4846 6039 7472 8736

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 974078
2nd Prize Rs.7.000/- 61997
3rd Prize Rs.3.500/-
06689 12285 21837 30917 34304
39920 58328 63882 78234 96635
4th Prize Rs.200/-
1641 1778 2022 2833 2922 3788 4446
6494 6696 7783
5th Prize Rs.100/-
0336 0748 0866 3252 3422 3988 4683
5789 6441 9229
6th Prize Rs.50/-
0073 1729 3170 4529 6319 7328 8769
0394 2150 3199 4623 6348 7413 8979
0464 2187 3345 4732 6524 7426 9102
0505 2323 3356 4922 6749 7447 9200
0531 2380 3376 5081 6878 7453 9537
0608 2409 3435 5303 6894 7512 9557
0759 2425 3445 5308 6940 7569 9819
0826 2461 3459 5313 6993 7623 9822
0892 2688 3469 5673 7032 7776 9880
1009 2710 3498 5959 7039 7821 9896
1096 2748 3532 6084 7129 8134
1186 2755 4125 6143 7131 8203
1474 2769 4299 6175 7233 8225
1650 2794 4325 6191 7270 8494
1712 2885 4485 6218 7271 8707

THANGAM NALLANERAM SKILL SATURDAY
Draw No:115 DrawDate on:26/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 436061
2nd Prize Rs.7.000/- 24557
3rd Prize Rs.3.500/-
01640 10196 12235 42328 55853
61571 64071 72602 73587 78580
4th Prize Rs.200/-
0184 5499 6164 7229 7588 8308 9146
9368 9575 9700
5th Prize Rs.100/-
0109 0527 0564 1884 5110 5475 5608
6053 8364 8896
6th Prize Rs.50/-
0242 2203 3883 6064 7608 8557 9386
0257 2553 4428 6084 7631 8610 9399
0448 2770 4433 6089 7654 8642 9454
0628 2864 4505 6271 7712 8649 9649
0804 2954 4515 6375 7773 8742 9717
0946 3007 4683 6621 7788 8934 9743
0987 3110 4687 6666 7839 9033 9787
1089 3144 4903 6854 8105 9037 9840
1136 3230 5025 6888 8205 9078 9870
1197 3366 5275 6966 8236 9156 9886
1683 3582 5303 6970 8248 9170
1687 3648 5462 7060 8295 9203
1814 3700 5771 7074 8360 9236
1949 3720 5833 7540 8512 9294
2106 3806 5956 7561 8545 9348

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 000616
2nd Prize Rs.7.000/- 22151
3rd Prize Rs.3.500/-
03685 18080 40951 43212 49152
68437 70346 71747 93215 96435
4th Prize Rs.200/-
1408 2041 2305 2653 3288 3790 4107
5589 6591 9216
5th Prize Rs.100/-
0340 1244 1524 1562 4256 4621 7110
7249 7952 9609
6th Prize Rs.50/-
0003 2045 3292 5158 6379 8044 9481
0039 2204 3375 5192 6534 8207 9489
0077 2213 3757 5229 6545 8336 9563
0337 2216 3868 5366 6578 8379 9621
0480 2264 4154 5537 6747 8389 9673
0663 2537 4246 5655 6764 8410 9689
0883 2555 4360 5680 7081 8599 9742
0995 2686 4376 5731 7331 8843 9803
1008 2736 4481 5736 7455 8924 9811
1039 2820 4526 5877 7488 8940 9894
1307 2970 4769 5881 7510 9015
1397 3001 4901 5946 7834 9375
1706 3159 4944 6036 7956 9431
1930 3237 4976 6320 7966 9451
1968 3265 5090 6321 8021 9478

KUMARAN VISHNU WAVE SATURDAY
Draw No:115 DrawDate on:26/08/17

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 122388
2nd Prize Rs.7.000/- 72623
3rd Prize Rs.3.500/-
36398 48786 49702 60768 62598
73535 80316 81410 94830 99587
4th Prize Rs.200/-
0567 0936 2003 3300 3902 4840 5480
6984 7833 8302
5th Prize Rs.100/-
0881 1578 2161 3435 3676 3916 4004
5603 7642 9827
6th Prize Rs.50/-
0218 1593 3545 4803 5760 7557 9324
0390 1620 3602 4855 5854 7591 9379
0398 1664 3841 5112 5926 7612 9432
0426 1665 3858 5136 5936 7632 9442
0848 1737 3866 5236 6368 7637 9536
0852 1870 4119 5263 6443 7692 9626
0977 2166 4127 5305 6580 7866 9713
0980 2311 4145 5342 6704 8052 9778
1151 2410 4214 5408 7016 8069 9812
1231 2431 4328 5470 7158 8195 9856
1361 2656 4409 5611 7159 8479
1362 2869 4416 5613 7336 8483
1471 2973 4559 5635 7371 8577
1473 3048 4576 5719 7407 8726
1545 3165 4758 5742 7419 9006

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 109457
2nd Prize Rs.7.000/- 50034
3rd Prize Rs.3.500/-
07689 16328 27596 40755 60538
63204 67390 70443 74615 91726
4th Prize Rs.200/-
0043 1586 2148 2726 2796 3154 6464
7409 7891 8722
5th Prize Rs.100/-
0812 1316 1636 2375 5243 6819 7995
8028 8068 8123
6th Prize Rs.50/-
0036 1184 2276 4250 6019 7559 8993
0322 1242 2298 4351 6155 7716 9064
0373 1268 2341 4363 6191 7778 9240
0522 1273 2517 4497 6421 7802 9400
0534 1382 2693 4540 6595 7813 9472
0621 1407 3100 4692 6607 8067 9607
0638 1572 3125 4802 6684 8120 9659
0677 1603 3218 4857 6688 8319 9861
0689 1750 3718 4980 6692 8378 9901
0743 1792 3818 5208 6853 8468 9961
0783 1896 4007 5248 6891 8506
0810 2075 4051 5663 6991 8589
0943 2098 4067 5809 7266 8681
1010 2252 4073 5880 7283 8776
1038 2253 4077 6014 7530 8869

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years
WWW.VAARTHA.COM
హైదరాబాద్ సిటీ

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM
27-8-2017 ఆదివారం సంపుటి :23 సంచిక : 207 పేజీలు :12 వెల : 6.00



శనివారం బీహార్‌లోని వరద ముంపు ప్రాంతాలను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలిస్తున్న ప్రధాని నరేంద్రమోడీ. చిత్రంలో సిఎం నితీష్ కుమార్ ఉన్నారు.

బీహార్ వరదకు 500 కోట్లు

ముంపు ప్రాంతాల్లో ప్రధాని మోడీ ఏరియల్ సర్వే

త్వరలోనే కేంద్ర బృందాన్ని పంపిస్తామని హామీ

పాట్నా, ఆగస్టు 26: బీహార్‌లో వరద బాధిత ప్రాంతాలలో ప్రధాని మోడీ ఏరియల్ సర్వే నిర్వహించి, ప్రధాని 500 కోట్ల రూపాయల సహాయ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. శనివారం ఆయన ప్రత్యేక విమానంలో పాట్నాకు చేరుకుని సిఎం నితీష్‌కుమార్, ఉపముఖ్యమంత్రి సుశీల్ కుమార్‌లతో కల్సి వరదభీభత్సం, ప్రభుత్వం తీసుకుంటున్న సహాయక చర్యలపై చర్చ జరిపారు. రాష్ట్రంలోని 21 జిల్లాలో వరద ఉద్రిక్తంగా ఉందని, కోటి డెభై లక్షల మంది వరకు ప్రజలు వరద ప్రాంతాలలో చిక్కుకుని ఉన్నట్లు అధికారులు ప్రధానికి వివరించారు. తిర్హుట్ కాలువ ఉప్పొంగి ప్రవహిస్తుండటంతో ముజఫర్ నగర్ పట్టణంతో సహా అనేక ప్రాంతాలు జలమయ్యాయని, బాగ్‌మతి నదిలోకి వరదనీరు చేరుతుండటంతో దర్బంగా పూర్తిగా నీట మునిగిందని, ప్రజా రవాణకి ≫2

ముంచెత్తిన వాన

రాజధానిలో ఏరులైన రహదారులు

గరిష్ట స్థాయికి హుస్సేన్ సాగర్

పలు చోట్ల కూలిన చెట్లు

హైదరాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరంలో శుక్ర, శని వారాలు కురిసిన భారీ వర్షాలు నగరాన్ని వణికించాయి. రెండు రోజులుగా కురుస్తున్న వార్షనికి జనజీనవం అస్తవ్యస్థమైంది. రాత్రి 8గంటలకు ప్రారంభమైన వర్షం 2గంటల వరకు సుమారు నాలుగు గంటల పాటు భారీ వర్షం కురిసింది. వెస్ట్‌జోన్ 12.80సెంటమీటర్ల వర్షం కురవగా, సెంట్రల్ జోన్‌లో 9సెంటీమీటర్లు, ఈస్ట్‌జోన్‌లో 6 సెంటీమటర్లు, సౌత్‌జోన్‌లో 8సెంటీమీటర్ల వర్షం కురిసింది. 65 ప్రాంతాలలో ≫2



హైదరాబాద్‌లో శనివారం కురిసిన భారీవర్షానికి ఏరుల్లా మారిన రహదారులు

రాష్ట్రంలో భూసర్వే పూర్తయ్యే దాకా హైదరాబాద్‌కు రావొద్దు!



శనివారం తెలంగాణ భవన్‌లో ఎంపీలు, ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్న సిఎం కెసిఆర్

80 ఏళ్ల తర్వాత రాష్ట్రంలో భూరికార్డుల ప్రక్షాళనకు విప్లవాత్మక కార్యక్రమానికి శ్రీకారం

ఇక భూవివాదాలకు శాశ్వత పరిష్కారం.. బినామీల భరతం పడతా

సెప్టెంబరు 9 నుంచి 14 వరకు గ్రామ సభలు

సిట్టింగ్‌లందరికీ టికెట్లిస్తాం!.. ప్రతిపక్షాలను ప్రజలు నమ్మడం లేదు!

2019లో అధికారం మనదే.. నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉండండి

పార్టీ ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సిఎం కెసిఆర్ మార్గనిర్దేశనం

హైదరాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో 80 సంవత్సరాల తర్వాత భూ రికార్డులను ప్రక్షాళన చేసే విప్లవాత్మక కార్యక్రమానికి శ్రీకారం చుడుతోన్న నేపథ్యంలో సమగ్ర భూ సర్వే పూర్తయ్యే వరకు పార్టీ ప్రజాప్రతినిధులెవ్వరూ హైదరాబాద్‌కు రావద్దని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఆదేశించారు. శనివారం తెలంగాణ భవన్‌లో టిఆర్‌ఎస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన సమావేశం ఆయ్యారు. సమావేశంలో ఈ భూ సర్వే కార్యక్రమం విజయవంతం చేసేందుకు. ప్రజాప్రతినిధులు నిర్వహించాల్సిన బాధ్యతపై కేసిఆర్ దిశా నిర్దేశనం చేశారు. ప్రధానంగా భూ సమగ్ర సర్వే, రైతు కమిటీలు, సంక్షేమ పథకాలపై, రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన, పార్టీ సంస్థాగత అంశాలే ప్రధాన అజెండాగా ఈసమావేశంలో చర్చ జరిగింది. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభించే విధంగా భూరి కార్డులను ప్రక్షాళన చేయాలని సిఎం కేసిఆర్ ఆదేశించారు. భూ సర్వేలో ప్రతి మూడు గ్రామాలకు ఒక అధికారుల బృందం ఉంటుందని, ఒక్కొ ప్రజాప్రతినిధి తలా మూడు గ్రామాలు యూనిట్‌గా పనిచేయాలన్నారు. గ్రామ స్థాయిలో రైతు సంఘాల ఏర్పాటు, రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన, పార్టీ సంస్థాగత అంశాలే ప్రధాన ఎజెండాగా కేసిఆర్ కోరారు. రైతు సంఘాలను సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు ఏర్పాటు చేసుకోవాలని పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఆయన సూచించారు. సెప్టెంబరు 9 నుంచి 14 వరకు రెవెన్యూ రికార్డుల కోసం గ్రామ సభలను నిర్వహించాలని సిఎం కోరారు. ఈసభల ద్వారా రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన సిద్దం కావాలన్నారు. ఈ భూ సమగ్ర సర్వే ద్వారా బినామీలను అడ్డుకట్ట వేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ సర్వే పూర్తయ్యాక బినామీల తటా తీస్తానని కేసిఆర్ హెచ్చరించారు. అయితే ఈ సందర్భంగా ఏర్పాటు చేసే రైతుసంఘాల్లో రాజకీయాలు లేకుండా చూడాలని సిఎం సూచించారు. రెవెన్యూ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలనీ..భూములకు సంబంధించిన ≫2



నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా దంపతులు శనివారం రాజ్‌భవన్‌లో గవర్నర్ నరసింహన్ దంపతులను కులుసుకున్న దృశ్యం



బాబా గుర్మిత్ రామ్ రహీమ్‌సింగ్



హర్యానాలోని పంచకుల ప్రాంతంలో దగ్ధమవుతున్న వాహనాలు

ఆరని 'డేరా' జ్వాలలు

గుర్మిత్ రామ్‌రహీమ్ సింగ్ అరెస్టుతో హార్యానా, పంజాబ్‌లో పెల్లుబికిన హింసాకాండ

32 మంది మృతి, 300 మందిపైగా క్షతగాత్రులు

రెండు రైల్వేస్టేష్టన్లు, పెట్రోల్ బంకులు, వాహనాలకు నిప్వ-పలుచోట్ల కర్ఫ్యూ

సంయమనం పాటించాలంటూ ప్రజలకు రాష్ట్రపతి, ప్రధాని పిలుపు

భారీగా ఆయుధాలు, తుపాకులు, బాంబులు స్వాధీనం

ఛండీగడ్, ఆగస్టు 26: అత్యాచార కేసులో దోషిగా సచ్చా సౌదా డేరా బాబా గుర్మిత్ రామ్ రహిమ్‌సింగ్‌ని ఆగస్టు 25న సిబిఐ కోర్టు తేల్చి చెప్పడంతో గురువారం చెలరేగిన హింసాకాండ ఇప్పటికీ హర్యానా, పంజాబ్‌లలో కొనసాగుతునే ఉంది. పంజాబ్‌లో రెండు రైల్వే స్టేష్లనతో పాటు పలు పెట్రోల్ బంకులకు కూడా ఆందోళన కారులు నిప్పుపెట్టారు. మన్సా ప్రాంతంలోని ఆదాయపు పన్ను శాఖ కార్యాలయంపై శనివారం డేరా బాబా అనుచరులు కొందరు దాడి చేసి, విధ్వంసాన్ని సృష్టించారు. ఈ కార్యాలయ బయట ఉన్న పలు వాహనాలపై పెట్రోల్‌పోసి నిప్పంట్టించారు. దీంతో భంటిడా, మన్సా ముక్త్‌సర్, ఫిరోజ్‌పూర్ ప్రాంతాలలో కర్ఫ్యూని విధిస్తున్నట్లు హర్యానా ప్రభుత్వం ప్రకటించింది. కాగా పలు ఘటనలలో రాష్ట్రంలో 32 మంది మరణించగా మరి 300 మంది వరకు గాయ పడినట్లు అధికారిక సమాచారం. వీరిలో పంచకులలోనే ఇరవై మంది వరకు మరణించగా, సిర్సాలో ఇద్దరు మరణించగా, డేరా మద్దతుదారులు చేసిన దాడులలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో ఇద్దరు మరణించినట్లు శనివారం సిర్సా ప్రభుత్వ వైద్యులు ప్రకటించారు. రాష్ట్రంలో చెలరేగుతున్న హింసపైనా హర్యానా హైకోర్టు ఆదేశాలతో హర్యానా ప్రభుత్వం ఓ నివేదికను అందించింది. ఇప్పటి వరకు 524 ఆందోళన కారులను అరెస్టు చేసామని, 79 మంది రౌండ్లు కలిగిన 5 తుపాకిలు, 52 రౌండ్లు కలిగిన రెండు రైఫిళ్లతొ పాటు వివిధ డేరాల నుంచి పలు లాఠీలు, ఐరన్ రాడ్లు, 10 పెట్రోలు బాంబులు స్వాధీనం చేసుకున్నట్లు వివరించింది. మరోవైపు బాబాకు శిక్షపడిన వ్యవహారంలో హంస చెలరేగటంపై రాష్ట్రపతి, ప్రధాని ఆందోళన వ్యక్తం చేసారు. ఇరురాష్ట్రాల సిఎంలతో చర్చించడంతో పాటు ప్రజలను సంయమనం పాటించాలని సూచించారు మరోవైపు కేంద్రహోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఎప్పటికప్పుడు ఇరు రాష్ట్రాల డిజిపిలతో చర్చలు జరుపుతు, అవసరమైనంత సైన్యం పంపించే ఏర్పాటు ≫2



ఆత్మహత్య చేసుకున్న కానిస్టేబుల్ చంద్రయ్య

ఎస్‌ఎల్‌ఆర్ గన్‌తో కాల్చుకుని

కానిస్టేబుల్ ఆత్మహత్య

ఆరోగ్య పరిస్థితులే కారణమా?

11లో

తెలంగాణకు గోదావరి జలాలే శరణ్యం

కేంద్ర మంత్రి దత్తాత్రేయ

6లో

బిల్లుల చెల్లింపు వాయిదా!

జిఎస్‌టి ప్రభావం

తెలంగాణ భయం నిజమవుతోంది!



కోనేటి రంగయ్య / హైదరాబాద్

వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) అమలు ప్రభావం అప్పుడే తెలంగాణ ప్రభుత్వంపై పడుతున్నది. ఈ నెలాఖరు లోగా చెల్లించాల్సిన ప్రభుత్వ బిల్లులను వాయిదా వేస్తున్నారు. ఇక నుంచి ప్రతి నెల ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించడానికి, పెన్షనర్లకు కూడా సకాలంలో వారివారి పెన్షన్లను అందించేందుకు ఆయా పనులకు సంబంధించిన బిల్లులను తాత్కాలికంగా పెండింగ్‌లో పెట్టక తప్పదని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. పైగా బడ్జెటేతర వ్యయం ఇబ్బడిముబ్బడిగా పెరుగుతుండటంతో నిధుల సర్దుబాటు ఆర్థిక శాఖకు ఇబ్బందిగా మారిందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. జిఎస్‌టి వల్ల కేంద్రం నుంచి ఆయా రాష్ట్రాలకు అందాల్సిన గ్రాంట్లు ఈ నెల నుంచి ఆలస్యం అవుతుందని ఇప్పటికే ప్రకటించడంతో తెలంగాణ తన ఖజానాకు వచ్చి చేరే నిధులను ఖర్చు చేసే సమయంలో ఆచితూచి వ్యవహరించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కేంద్రం నుంచి మంజూరీలు ఇక ఒకటో తేదీ న కాకుండా 15 తేదీన ప్రతినెల రాష్ట్రాల ఖజానాలకు జమ చేస్తామని, జిఎస్‌టి ప్రభావంతో ఈ విధమైన ఏర్పాటు తప్పదని కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ సర్క్యులర్స్ పంపుతున్నది. దీంతో తెలంగాణ కూడా ఇందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాల్సి వస్తున్నది. ఇప్పటికే బడ్జెట్ అంచనాల మేరకు ఖజానాకు నిధులు జమకాని పరిస్థితుల్లో జిఎస్‌టి అమలుతో తెలంగాణ సర్కారుకు ప్రత్యేక పరిస్థితులు ఏర్పడుతున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ఆయా శాఖలకు నిధులు పెద్దయెత్తున కేటాయించినప్పటికీ పలు శాఖలు నిధుల కొరతతో ఇబ్బందిపడుతున్నాయి. ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా అమలు చేస్తున్న మిషన్ భగీరథ కార్యక్రమానికి బడ్జెట్‌కు సంబంధం లేకుండా నిధులు ఎప్పటికప్పుడు అందించడానికి అవకాశాలున్నందున పనులకు ఆటంకం కలగడం లేదు. నాబార్డు ఇతర ఆర్థిక సంస్థల నుంచి ప్రత్యేకంగా రుణం తీసుకుంటూ మిషన్ భగీరథ పనులను కొనసాగిస్తున్నారు. ఇక ఇరిగేషన్ ప్రాజెక్టుల విషయంలో కాళేశ్వరం పథకం కోసం మాత్రం ఆర్థిక శాఖకు అందిన ప్రత్యేక ఆదేశాల మేరకు నిధుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటూ, వచ్చిన బిల్లులకు వెంటవెంట చెల్లింపులు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల్లో దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు ఆలస్యంగా కేటాయిస్తారని హస్తిన నుంచి అందిన సమాచారం మేరకు తెలంగాణ తన నిధుల వ్యయంపై నియంత్రణ ≫2

పేద మహిళలకు బతుకమ్మ చీరెలు

రేషన్ షాపుల ద్వారా పంపిణికి ఏర్పాట్లు: ముఖ్యమంత్రి కెసిఆర్ 2లో



'రాక్' అమలుకు రహదారి నిధి

అన్ని ముఖ్యపట్టణాలకు కలిపేలా రోడ్లు: మంత్రి తుమ్మల

హైదరాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త: రాష్ట్రంలోని అన్ని ముఖ్య పట్టణాలను కలిపేవిధంగా రూపొందించిన ప్రణాళిక ప్రకారం (టిఆర్‌ఎకె) శనివారం ఎర్రమంజిల్‌లోని అర్‌అండ్‌బి ఇంజినీర్-ఇన్-చీఫ్ కార్యాలయంలో తెలంగాణ రోడ్ల అభివృద్ది కార్యక్రమంపై ఆశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్షించారు. ఈసమావేశంలో ముఖ్యమైన ఎన్నుకున్న రోడ్ల ≫2

మోడీ, షా ద్వయం వ్యూహం మిషన్...2019

కావటి వెంకట్ యాదవ్

బిజెపిఅటు దేశంలో..ఇటు రాష్ట్రంలో..మిషన్-2019 సార్వత్రిక ఎన్నికల లక్ష్యంగా పనిచేస్తుంది. ఈ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా 350లోక్‌సభ స్థానాల వరకు సాధించాలని ప్రధాని నరేంద్రమోడీ, బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్‌షా ద్వయం ముందస్తు వ్యూహాలను పన్నుతోంది. వాటిని ప్రధానంగా బిజెపి అధికారంలో లేని రాష్ట్రాల్లో అమలుకు శ్రీకారం చుడుతోంది. ఆయారాష్ట్రాల్లో అధికార, ప్రతిపక్షపార్టీల్లోని బలమైన అసంతృప్తి నాయకులకు 'ఎర' వేస్తోంది. ఈ ఏడాది ప్రథమార్థంలో జరిగిన ఉత్తరప్రదేశ్ సహా ఐదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో నాలుగింటిలో 'కమల వికాసం' జరిగి అనూహ్యంగా అధికారాన్ని చేపట్టింది.ముఖ్యంగా కులతత్వానికి అధిక ప్రాధాన్యతనిచ్చి ఆ సామాజికవర్గాలకే అధికారం కట్టబెట్టే దేశానికి గుండెకాయ లాంటి ఉత్తరప్రదేశ్‌లో రాజకీయ పండితులే ఆశ్చర్యపోయేలా బిజెపి అనూహ్యంగా రికార్డుస్థాయిలో ఎమ్మెల్యే సీట్లను గెలిచి..అధికారం చేపట్టింది. యాదవ, ఎస్సీ, ఇతర వెనుకబడిన సామాజికవర్గాల నేతలు ఈ రెండు దశాబ్దాల నుంచి యూపిలో అధికారం చేపడు తున్నారు. ప్రధానంగా ములాయంసింగ్ యాదవ్..ఎన్నోఏళ్లుగా తనహవాను కాపాడుకుంటూనే వస్తున్నారు. అయితే ఈ ఎన్నికలకు ముందు సొంత కొడుకు యూపి సిఎం అఖిలేష్‌యాదవ్‌తో వచ్చిన కుటుంబ తగదాలే ఆపార్టీని నిండాముంచాయి. అధికారాన్ని చేజేతులా బిజెపి కి అప్పగించాయనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

ఈ నేపథ్యంలో యుపి సహా మూడు రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చిన కమలనాథులు మంచి జోష్‌లో ఉన్నారు. పార్టీని ఇక మిగతా రాష్ట్రాల్లో ప్రతిపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాల్లో పాగా వేసేందుకు మంత్రాంగం ప్రారంభించారు. ఇందులో భాగంగా ఉత్తర భారతదేశంలో కొన్ని రాష్ట్రాలు తప్ప..మెజారిటీ రాష్ట్రాలను కైవసం చేసుకున్న బిజెపి..ఇక ముందు దక్షిణాది రాష్ట్రాలపై దండయాత్రకు బయల్దేరింది. ముందుగా జయలలిత మరణంతో అంతర్గత కుమ్ములాటలతో ఆగమైపోతున్న అన్నాడిఎంకేను అక్కు న చేర్చుకుని తెరవెనుక రాజకీయం ముమ్మరం చేస్తోంది. ప్రతిపక్ష డిఎంకే ఎలాగూ యూపిఏ కూటమిలో ఉన్నందున నయానో.. భయానో..అన్నాడిఎంకేను తనకూటమి (ఎన్టీఏ)లో చేర్చుకునేందు కు దాదాపు లోపాయికారి ఒప్పందం చేసుకుంది. ఇందుకు ఉదాహరణలే తాజాగా బిజెపి పెద్దలసూచనల మేరకు పన్నీరు- పళనిస్వామి వర్గాల విలీనం..పన్నీరుకు డిప్యూటీ సిఎం..ఆయన అనుచరులకు కొన్ని పదవుల పంపకం జరిగిందని చెప్పవచ్చును.

2019-మోడీ-షా మిషన్ 350 కోసం బ్రహ్మాస్త్రాలను సిద్ధం చేస్తుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో పార్టీ పటిష్టతపై దృష్టి సారిం చింది. కర్నాటకలో ఎలాగూ ఈఏడాది చివరిలో జరిగే ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తుందనే ధీమాను ఆపార్టీ అగ్రనేతలు వ్యక్తం చేస్తున్నారు. తమిళనాడులో అధికార పార్టీనే తమ కనుసన్నల్లో నడుపుతున్నారు. రానున్న ఎన్నికల్లో బహిరంగంగానో.. లోపాయికారిగానో ఆపార్టీలో పొత్తు పెట్టుకోవడమా.. విలీనం చేసుకోవడమా? అనేది దాదాపు ఒప్పందం జరిగిపోయిందని ప్రచారం సాగుతోంది. కేరళలో అధికార సిపిఎంతో అమీతుమీకి బిజెపి సిద్ధపడి పోరాడుతోంది. అక్కడ పార్టీ పట్టుకు పాటుపడుతోంది. ఇక దక్షిణాదిలో మిగిలిన ఏపిలో ఇప్పటికే అధికార టిడిపితో గత ఎన్నికల్లో కుదిరిన పొత్తుతో ప్రభుత్వంలోను భాగస్వామిగా ఉంటూ రెండు క్యాబినెట్ మంత్రి పదవులను కూడా పొందింది.

కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఈ రాష్ట్రం కోసం పద్నాలుగేళ్ల ఉద్యమం చేసిన ఉద్యమపార్టీ టిఆర్ఎస్‌కు 2014 ఎన్నికల్లో ప్రజలు అధికారం కట్టబెట్టారు. తెలంగాణను ఇచ్చామని కాంగ్రెస్ పార్టీ చెప్పుకున్న ప్రజలు..టిఆర్ఎస్ అధినేత, ఉద్యమ సారధి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చెప్పిన వాగ్దానాలు..చేసిన బాసలు వారికినచ్చి కాంగ్రెస్‌ను పక్కనపెట్టి టిఆర్ఎస్‌కు పట్టంకట్టారు. ఈఎన్నికల్లో ఎపిలాగే తెలంగాణలో కూడా టిడిపితో బిజెపి జతకట్టి పోటీ చేసింది. టిడిపికి 15 ఎమ్మెల్యే..ఒక ఎంపీ.. సీట్లు రాగా..5 ఎమ్మెల్యేలు బిజెపి గెలిచింది. ఆతర్వాత టిడిపికి చెందిన 12 మంది ఎమ్మెల్యేలు ఒక ఎంపీ పార్టీని వీడి..అధికార టిఆర్ఎస్‌లోకి వెళ్లినా..బిజెపి నుంచి ఒక్కరు కూడా వెళ్లలేదు. ఇటీవల కాలంగా రాష్ట్రంలో పార్టీ పటిష్టతపై ఆపార్టీ అగ్రనాయకత్వం దృష్టిసారించింది. పార్టీ అధినేత అమిత్ షా రాష్ట్రంలో మూడు రోజులు పర్యటించి పార్టీని గ్రామ స్థాయి నుంచి విస్తరించేందుకు రాష్ట్రనేతలకు మార్గనిర్దేశనం చేయడం తోపాటు.. నల్గొండ జిల్లాలో బూత్ స్థాయి నాయకులతో సమావేశమైనారు. రాష్ట్రంలో 2019ఎన్నికల నాటికి అధికార టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదిగేందుకు ఇప్పటి నుంచే పకడ్బందీ వ్యూహాలు రూపొందిస్తూ..బిజెపి ముందుకు సాగుతోంది. ప్రధానంగా మూడంచెల వ్యూహంతో ఆపార్టీ నాయకత్వం ముందుకెళుతోంది. ఒకటి పార్టీ క్షేత్ర స్థాయి నుంచి పటిష్టం చేయడం అంటే.. బూత్ కమిటీలు..గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా కమిటీలను ఏర్పాటు చేసి సంస్థాగతంగా పార్టీని బలోపేతం చేయడం. ఈ ప్రక్రియ ఇప్పటికే దాదాపు పూర్తయిపోయింది. రెండవది టిఆర్ ఎస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఎప్పటికప్పుడు ప్రజాక్షేత్రంలో వరుస ఉద్యమాలు చేపట్టడం. నాటి మల్లన్నసాగర్ నిర్వాసితుల విషయంలో నుంచి..తాజాగా నేరెళ్ల దళితులపై పోలీసుల దాడిపై తదితర వర్తమాన సమస్యలపై ఎప్పటికప్పుడు కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ, ఆపార్టీ రాష్ట్ర సారధులు డాక్టర్ కె. లక్ష్మణ్, బిజెపి ఎల్పీ నేత కిషన్‌రెడ్డి..ఇతర నేతల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, శ్రేణులు వరుస ఆందోళనలు చేపట్టారు. ఇక మూడో వ్యూహం అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీ ల్లోని బలమైన నేతల్లో అనేక రాజకీయ కారణాల వల్ల అసంతృప్తితో ఉన్న వారికి స్నేహహస్తం అందించి పార్టీలోకి ఆహ్వానించడం. పార్టీలో.. రానున్న ఎన్నికల్లో సముచిత స్థానం ఇస్తామని భరోసా ఇవ్వడం లాంటివి చేస్తున్నారు.దీనిలో భాగంగానే కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్‌గౌడ్, మరికొందరుముఖ్యులు ఇటీవల బిజెపి లో చేరారు. అయితే సిఎం కేసిఆర్ లాంటి మాస్‌లీడర్..అపర రాజకీయ చాణక్యుడి లాంటివారి వ్యూహాలను తట్టుకుని రాష్ట్రంలో పార్టీని విజయపథం వైపు నడిపించే బలమైన నేత కోసం ఆపార్టీ జాతీయ నాయకత్వం ఆరా తీస్తుంది. ఇందుకు పార్టీ పరంగా.. ఆర్ఎస్ఎస్ నుంచి..కేంద్ర ఇంటెలిజెన్స్ వ్యవస్థ నుంచి సమాచారం తెప్పించుకుంటున్నట్లు తెలుస్తోంది. ఇందులో ప్రధాన పార్టీల్లో ఏఏ నాయకులు అక్కడ అసంతృప్తితో ఉన్నారు? వారికి ప్రజల్లో ఉన్న ఆదరణ ఎంత? నియోజకవర్గాలు..జిల్లాల్లో వారి ప్రభావం ఎంత? అనే వివిధ కోణాల్లో వివిధ మార్గాల ద్వారా పార్టీలోకి తీసుకోవాలనే వారి గురించి సమాచారం తెప్పించుకుంటున్నారు. ఈక్రమంలో తెలంగాణ జేఏసి ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం..ప్రజా యుద్ధనౌక గద్దర్, బిసి ఉద్యమనేత ఆర్.కృష్ణయ్య, టిడిపిలో ఇద్దరు ముఖ్యనేతలు.. కాంగ్రెస్‌లో ఇద్దరు సోదరులతోపాటు మరికొందరిపై వారు దృష్టి సారించినట్లు రాజకీయ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. వీరిలో కోదండరాం, గద్దర్‌లు వామపక్ష భావజాలం నుండి వచ్చిన నేపథ్యం ఉన్న వారు కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ 'కమలం' తీర్థం తీసుకోరని వారు అభిప్రాయపడుతున్నారు. ఇక కృష్ణయ్య గత అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి తన బిసి సిఎం అభ్యర్థిగా ప్రకటించి బరిలో నిలిపింది. అయితే అప్పుడు బలంగా ఉన్న తెలంగాణ సెంటిమెంట్‌లో ఉద్యమపార్టీ టిఆర్ఎస్‌కే ప్రజలు పట్టంకట్టారు. అయితే 2019 ఎన్నికల నాటికి ఈ సెంటిమెంట్ ఉండదని 'సామాజిక తెలంగాణ..బిసి సిఎం' అనే నినాదం ఉపయోగపడుతుందని పరిశీలకులు చెబుతున్నారు. అంతేకాక కాంగ్రెస్, టిఆర్ఎస్‌లు తప్ప అన్ని పార్టీలు రాబోయే ఎన్నికల్లో బిసి సిఎం అనే నినాదాన్నే ఎత్తుకుంటున్నాయి. ఇదంతా గత ఎన్నికల్లో టిడిపి బిసి సిఎం ప్రతిపాదించిన ఆర్.కృష్ణయ్యను బిజెపిలోకి ఆహ్వానించాలనే ప్రతిపాదన పార్టీ జాతీయ నాయకత్వం పరిశీలనలో ఉందని చెబుతున్నారు. ఆర్ఎస్ఎస్‌లో కొంతకాలం పనిచేసిన ఆయనకు వారితో ఇప్పటికీ సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఆర్ఎస్ఎస్ వారు కూడా కేసీఆర్‌ను తట్టుకుని నిలబడగలిగే కృష్ణయ్య లాంటి బిసిల్లో మంచి ప్రజాదరణ ఉన్న నాయకుడిని పార్టీలోకి తీసుకుంటే బాగుంటుందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారని చెబుతున్నారు. ఇటీవల కృష్ణయ్యతో భేటీ అయిన గద్దర్ కూడా బిసి సిఎం అభ్యర్థిగా కృష్ణయ్య రానున్న ఎన్నికల సామాజిక శక్తులతో ఐక్య కూటమి ఏర్పాటుకు చర్చలు జరిపారు. కానీ కృష్ణయ్య రాజకీయాల పట్ల విముఖంగా ఉండి..బిసిల సమస్యలపై ఉద్యమాలు చేసి వాటిని సాధించుకోవడమే తనకు ఇష్టమని సన్నిహితులతో చెబుతున్నారు. అలాగే వామపక్షాలు కూడా సామాజిక తెలంగాణ..బిసి సిఎం నినాదంతోనే ఇప్పటికే కార్యక్రమాలు చేపడుతున్నాయి.

మరోవైపు రాష్ట్రంలో 52 శాతానికి పైగా మెజారిటీగా ఉన్న బిసిలను తనవైపు తిప్పుకునేందుకు బిజెపి కూడా బిసి మంత్రాన్ని పఠిస్తోంది. ఇందుకు తొలిఅడుగుగా ఆవర్గానికే చెందిన డాక్టర్ లక్ష్మణ్‌ను రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలకు ఎంపిక చేసింది. ఈదిశగా బిసిలనురానున్నఎన్నికల నాటికి తమపార్టీకి మద్దతుగా నిలిచేలా ఇప్పటి నుంచే ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం పనిచేస్తుంది. అయితే పార్టీకి ఒకఊపు తీసుకొచ్చే.. కేసిఆర్‌ను తట్టుకుని నిలబడే మంచి మాస్‌లీడర్ కోసం మాత్రం జాతీయ నాయకత్వం తనదైన పద్ధతిలో రాజకీయ పాచికలు కదుపుతోంది. దీనికి తెలంగాణలో పార్టీని టిఆర్ఎస్‌కు ధీటుగా తయారు చేసేందుకు ప్రస్తుతం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న రాంమాధవ్‌కు రాష్ట్ర ఇన్‌ఛార్జి బాధ్యతలను అప్పగించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఆయన ఇప్పటికే అస్సాం తదితర ఈశాన్య రాష్ట్రాల్లో పార్టీ కోసం అహర్నిశలు పనిచేసి..అక్కడ పాతికేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను ఓడించి..బిజెపిని అధికారంలోకి తీసుకొచ్చేందుకు మంత్రాంగం నడిపారు. 2019 ఎన్నికల నాటికి తెలంగాణ..ఎపిల్లో కూడా ఇలాగే ఫలితాలు రాబట్టేందుకు బ్రహ్మాస్త్రంగా రాంమాధవ్‌ను ఆపార్టీ అగ్రనాయకత్వం వదలనుందని రాజకీయవిశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. రానున్న ఎన్నికల్లో మోడీ-షా మిషన్ 350లో భాగంగా తెలంగాణలో కనీసం పది ఎంపీలైనా గెలువాలనే వ్యూహంలో ఆయా నియోజకవర్గాల్లోనూ బలమైన నేతల కోసం ఆరా తీస్తున్నారు.

ఒకవైపు రాష్ట్ర స్థాయిలోనియోజకవర్గాల్లో..జిల్లాల్లోప్రభావం చూపే..ప్రజాదరణ ఉన్ననేతలను పార్టీలో చేర్చుకోవడం..మరోవైపు పార్టీని కూడా గ్రామ స్థాయి నుంచి పటిష్టం చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకునేందుకు 'కమల దళపతులు..' దండయాత్రకు రంగం సిద్ధంచేశారు. రానున్న కాలంలో ఈ మేరకు వివిధ పార్టీలోని..రంగాల్లోని ప్రముఖ నాయకులు, వ్యక్తులు..సినిమా నటీనటులు.. బిజెపిలో చేరేందుకు సిద్ధపడుతున్నారని చెప్పటంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. ❐

పతనం అంచున పళని ప్రభుత్వం

తమిళనాడు

మిట్టపల్లి శ్రీనివాస్

తమిళనాడులో అధికార ఎఐఎ డిఎంకెలోఅధికార రాజకీయాలు రెండు గ్రూపుల విలీనంతో సద్దుమణిగాయని భావిస్తున్న తరుణంలో మూడో వర్గమైన టిటివి దినకరన్ తిరుగుబాటు జెండా ఎగురవేశారు. ఆ పార్టీ డిప్యూటీ జనరల్ సెక్రటరీగా ఉన్న దినకరన్ 19మంది ఎమ్మెల్యేలతో ముఖ్యమంత్రి పళనిస్వామి ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకుంటున్నట్లు గవర్నర్ సి.హెచ్. విద్యాసాగర్‌రావుకు అధికారికంగా సంతకాలతో కూడిన లేఖను అందించారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి పళనిస్వామి, మాజీ ముఖ్యమంత్రి పన్నీర్ సెల్వంలు చేతులు కలిపిన కొద్ది గంటల్లోనే దినకరన్ తిరుగుబాటు అస్త్రాన్ని ప్రయోగించడంతో పళనిస్వామి ప్రభుత్వం పతనం అంచులో ఊగులాడుతున్నది. మరోసారి తమిళనాడు రాజకీయాలు వేడెక్కాయి. ఎఐడిఎంకె అధినేత్రి దివంగత నేత జయలలిత మరణించి ఎనిమది నెలలు దాటినా ఆమె మిగిల్చిన రాజకీయ శూన్యం తమిళనాట సంక్షోభాలను కొనసాగిస్తూనే ఉన్నది. పార్టీ, ప్రభుత్వం అస్థిరం దిశగా పయనిస్తున్నాయి.

మరోవైపు తమిళనాడులో మరోసారి అధికారం చేజిక్కించుకోవాలని విపక్ష డిఎంకె ప్రయత్నిస్తుండగా అసలు బలమేలేకున్నా తమ మద్దతుతో కూడిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి శతవిధాలా ప్రయత్నిస్తున్నది. అయినా తమిళనాడులో రాజకీయ సుస్థిరత కన్పించడంలేదు. తమిళనాడులో ప్రస్తుతం 233 మంది సభ్యులున్నారు. ప్రభుత్వంలో కొనసాగాలంటే ఏ పార్టీకైనా ఉండాల్సిన కనీస మెజార్టీ 117 మంది ఎమ్మెల్యేలు. రెండు వర్గాలు విలీనం కావడంతో ఓపిఎస్, ఇపిఎస్ వర్గానికి చెందిన ఎమ్మెల్యేల సంఖ్య 135కు పెరిగింది. అంటే కనీస మెజార్టీకి 18 మంది ఎమ్మెల్యేలు ఎక్కువనే ఉన్నట్లు లెక్క. కానీ హఠాత్తుగా దినకరన్, శశికళ వర్గానికి చెందిన 19 మంది ఎమ్మెల్యేలు గవర్నర్‌కు లేఖ ఇచ్చి అజ్ఞాతంలోకి వెళ్లడంతో పళనిస్వామి ప్రభుత్వం మెజార్టీకి రెండుసీట్లు తక్కువతో బలం 115కు దిగజారింది. దీంతో విలీనం తర్వాత ఇక తమకు తిరుగులేదనుకున్న ఓపిఎస్, ఇపిఎస్ వర్గాలకు విలీన ఆనందం గంటల్లోనే కనుమరుగైపోయింది. రెండు గ్రూపుల విలీనం తర్వాత తమకు సవాల్‌గా నిలిచిన శశికళ,దినకరన్‌లను ప్రభుత్వం నుంచి పార్టీ నుంచి తప్పించి నిజమైన జయలలిత విధేయుల పార్టీగా ఎఐఎడిఎంకెను నిలపాలని పళనిస్వామి ప్రయత్నించారు. కానీ ఆయన ప్రయత్నాలను ఆపార్టీలోని 19 మంది ఎమ్మెల్యేలు విభేదించారు. పళనిస్వామి ప్రభుత్వం మైనార్టీలో ఉన్నందున



పళనిస్వామి



దినకరన్

బలపరీక్ష నిర్వహించాలని దినకరన్ వర్గంతోపాటు విపక్ష డిఎంకె కూడా డిమాండ్ చేస్తున్నది. బలపరీక్ష జరిగితే పళనిస్వామి ప్రభుత్వం పడిపోయే పరిస్థితి ఏర్పడింది. దీంతో బలపరీక్ష జరిపేందుకు అనుమతి ఇవ్వడమే ఇప్పుడు అత్యంత కీలకం. దీనికి స్పీకర్, గవర్నర్‌లు అనుమతిఇవ్వాలి.ముఖ్యంగా ఈ విషయంలో గవర్నర్ పాత్రే అత్యంత కీలకం కానున్నది.

విలీనమైన గ్రూపులకుకేంద్రంలోని ఎన్‌డియే ప్రభుత్వం ఆశీస్సులు ఉన్నాయి.విద్యాసాగర్ అనుకుంటే బలపరీక్ష నిరూపణకు అనుమతి ఇవ్వడంలో కాలయాపన చేసే అవకాశం ఉంది. ఇది గమనించే దినకరన్ వర్గం మరో కొత్త ఎత్తుగడ వేస్తున్నది. స్పీకర్‌గా ఉన్న ధన్‌పాల్‌కు ముఖ్యమంత్రి పదవి, మరో ఎమ్మెల్యే దిండిగల్ శ్రీనివాస్‌కు డిప్యూటీ సిఎం పదవి ఇస్తామని దినకరన్ వర్గం హామీ ఇస్తున్నది. ఈ ఇద్దరు దినకరన్‌వర్గం వైపునకు మళ్లితే దినకరన్ మెజార్టీ 19 నుంచి 32కు పెరుగుతుంది. కొత్తగా దినకరన్‌వర్గంలోకి చేరే13మంది స్పీకర్‌ధన్‌పాల్, దిండిగల్‌శ్రీనివాస్‌కు చెందిన దళిత, దేవరవర్గానికి చెందిన వారు మొత్తం 32 మంది దినకరన్‌వర్గంలో చేరితే డిఎంకె వైపు ఉన్న 98 మంది ఎమ్మెల్యేలతో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్నది దినకరన్ వ్యూహంగా కన్పిస్తున్నది.ఈ మొత్తం రాజకీయ నాటకాన్ని తెరవెనుక ఉండి స్టాలిన్ నడిపిస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. కేంద్రంలోని బిజెపి ఓపిఎస్, ఇపిఎస్ వర్గాల ద్వారా తమిళనాట ఎదగాలనుకుంటుండగా దినకరన్ వర్గం డిఎంకెతో చేతులు కలిపి శశికళను వ్యతిరేకించిన ఇపిఎస్,ఓపిఎస్‌లకు రాజకీయ సమాధి చేయాలని కౌంటర్ వ్యూహాన్ని రచించింది. దీంతో మరోసారి తమిళనాడు రాజకీయాలు రసకందాయంలో పడ్డాయి. మున్ముందు తమిళనాడు రాజకీయాలు సినిమాలోని మలుపులను మించి మలుపులు కన్పించే పరిస్థితి ఏర్పడింది. మైనార్టీ ప్రభుత్వాన్ని పూర్తికాలం పళనిస్వామి కొనసాగించడం కత్తి మీద సాము తప్ప మరొకటి కాదు.దినకరన్ విలీనవర్గాలపై ప్రతీకారాన్ని తీర్చుకోవాలని రోజుకో కొత్త వ్యూహాన్ని రచిస్తున్నారు. జైలులో ఉన్నాసరే శశికళ తాను బయటఉన్న కాలంలో తానే అమ్మవారుసురాలినని ప్రకటించిన పళనిస్వామి జైలుకు వెళ్లగానే పన్నీర్‌సెల్వంతో జతకట్టడం తమనేపార్టీనుంచి బహిష్కరించాలని ప్రతిపాదించడం ఆమెకు కోపంతెప్పిస్తున్నది. ఇది కట్టలు తెంచుకుంటున్నది.తాము అధికారంలో ఉన్నా లేకున్నా సరే తనను మోసం చేసిన పళనిస్వామిని ప్రభుత్వంలో ఉండనిచ్చే ప్రసక్తే లేదని శశికళ జైలు గోడల నుంచే వ్యూహాలను అమలు చేస్తుండడం పరిశీలకవర్గాలు భావిస్తున్నాయి. అయితే అసెంబ్లీలో బలపరీక్షకు గవర్నర్ విద్యాసాగర్‌రావు అనుమతి ఇస్తారా? లేదా? అన్నది ఇప్పుడు అక్కడ ఉత్కంఠగా మారింది. పూర్తిగా ఐదేళ్ల కాలానికి ఉండాల్సిన జయలలిత ప్రభుత్వం ఆమె మరణంతో మూడుముక్కలుగా చెక్కలై అసలు ప్రభుత్వమే కొనసాగించలేని దయనీయపరిస్థితులు ఏర్పడ్డాయి. ❐

మాట తప్పిన ట్రంప్!

అమెరికా, అఫ్ఘనిస్థాన్

ఎ.వి.వి. ప్రసాద్

అమెరికా అధ్యక్షుడు ప్రకటించిన కొత్త అఫ్ఘాన్ విధానం ఆదేశంలోనే గాక దక్షిణాసియా అంతా పెనుదు మారాన్నే సృష్టిస్తోంది. అధ్యక్షుడు కాకముందు ట్రంప్ చెప్పినమాటలకు ఈ విధానం భిన్నంగా ఉండడంతో ఆయన తీరు ఇంటా, బయటా మరి న్ని విమర్శలకు గురవుతోంది. అమెరికా నుంచి శుభసందేశమేదో వస్తుందనుకొన్న అఫ్ఘాన్ ప్రజలకు ట్రంప్ తాజాగా ప్రకటించిన విధానం అశనిపాతంలా తగిలిందనే చెప్పాలి. సీమాంతర ఉగ్రవాదం పెరిగిపోతున్న నేపథ్యంలో అఫ్ఘాన్‌లో తాలిబన్ల నుంచి ఎదురవుతున్న ముప్పును ఎదుర్కోనడానికి అమెరికాదళాలు ఆదేశంలోకి ప్రవేశించినప్పటి నుంచి, అనేక సంవత్సరాలుగా అఫ్ఘాన్‌లో మరింత అశాంతి పరిస్థితులు ఏర్పడ్డాయి గాని పరిస్థితి అదుపులోకిరానేలేదు.పైపెచ్చు దక్షిణాసియాలో మరింత కల్లోల పరిస్థితులేర్పడేప్రమాదంకూడా తొంగిచూస్తోంది.

ఉగ్రవాదులకు ఆశ్రయమిస్తున్నదనే నెపంతో పాకిస్థాన్ విషయంలో వైఖరిమార్చుకొన్న అమెరికా అఫ్ఘాన్ విషయంలో కూడా అదేవిధమైన సంక్లిష్టధోరణిని ప్రదర్శిస్తోంది. నిజానికి పాక్ కంటె అఫ్ఘాన్‌లో మెరుగైన పరిస్థితులే ఉన్నాయి.తాలిబాన్ల బెడద అఫ్ఘాన్‌లో కంటె పాక్‌లోనే ఎక్కువగా ఉంది. అయినా అఫ్ఘాన్ నుండి తమ సైనికులను ఇప్పట్లో ఉపసంహరించుకొనే అవకాశమే లేదన్నట్లుగా ట్రంప్‌చేసిన ప్రకటన నుంచి అర్థమవుతోంది.ఇది గతంలో ఆయనప్రకటించిన అభిప్రాయాలకు కూడా విరుద్ధమే.గత మంగళవారం (22,ఆగస్టు) ట్రంప్ అఫ్ఘాన్ విషయంలో తమ నూతన విధానం ప్రకటిస్తూ భారత్ పేరును కూడా ప్రస్తావించారు. అఫ్ఘాన్-పాక్ విధానంలో అమెరికా అధ్యక్షుడె వరైనా భారత్ పేరును ఇలా ప్రస్తావించడం కూడా ఇదే మొదటిసారి. ఆయన గత మంగళవారం టీవీ ద్వారా దేశప్రజలనందరిని ఉద్దేశించి ప్రసంగిస్తూ తమ దక్షిణాసియా విధానాన్ని వెల్లడించారు.భారత్‌తో వ్యూ హాత్మక భాగస్వామ్యం పెంపొందించుకొనే విధంగా తాము అఫ్ఘాన్-పాక్ విధానం రూపొందించినట్లుగా ఆ ప్రసంగంలో ఆయన చెప్పారు. అఫ్ఘాన్ శాంతి స్థాపనలో భారత్ కీలక పాత్ర పోషించాలనడం సబబుగానే ఉన్నా అక్కడతమ సైన్యాలను కొనసాగించదలిచామనే ప్రకటనే భారత్‌ను ఇరుకున పెట్టేదిగా కనిపించింది.

సంక్షుభిత అఫ్ఘాన్‌లో అమెరికా దళాలు ఇప్పటికే ఎనిమిదివేలు దాటిపోయాయి. ప్రతిసంవత్సరం కొత్త దళాలను పంపుతూండడంతో అమెరికా సైనికులు అఫ్ఘాన్‌లో భారీగానే తిష్టవేశారు. వారుగాక మరో 4000 మంది సైనికులను కాబూల్‌కు పంపనున్నట్లు ట్రంప్ తాజాగా ప్రకటించారు.దీనివల్ల అమెరికా ఖజా నాపై భారం



ట్రంప్



అష్రాఫ్‌ఘనీ

మరింత పెరిగే అవకాశం కూడా ఉంది.అఫ్ఘాన్‌కు సైన్యాన్ని పంపి అమెరికా తప్పు చేస్తున్నదనీ, వందలకోట్ల డాలర్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నదనీ తన ఎన్నికల ప్రచారంలో ఆరోపించిన ట్రంప్ తాను అధ్యక్షుడు కాగానే అఫ్ఘాన్ నుండి తొలుత సైనికులందరిని వెనక్కి రప్పిస్తానంటూ ప్రకటించారు. దానిపై కాబూల్ కూడా అప్పట్లో హర్షంప్రకటించింది. అఫ్ఘాన్ అధ్యక్షుడు అష్రాఫ్ ఘనీ ట్రంప్ ఆలోచనను అభినందిస్తూ ప్రకటన చేశారు కూడా. కానీ ట్రంప్ అధ్యక్షుడైన తర్వాత గత ఏడు నెలలలో దానికి తగినట్లుగా చర్యలు తీసుకొనకపోవడమేగాక, ఇప్పుడు అదనపు సైన్యాన్ని పంపనున్నట్లు ప్రకటించడంతో అఫ్ఘాన్ ప్రజలంతా తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. పదహారు సంవత్సరాలుగా అమెరికా దళాలను తాము భరిస్తున్నామనీ, ట్రంప్ తీసుకొన్న తాజా నిర్ణయం తమను మరిన్ని సమస్యల్లోకి నెట్టివేస్తున్నదనీ ఘనీ వ్యక్తంచేసిన అభిప్రాయం చూస్తేఅమెరికా విధానం అనవసరంగా కొత్తసమస్యలు సృష్టిస్తున్నదనే అనిపిస్తుంది. తాలిబాన్ల బెడద తమ దేశంలో చాలా వరకు తగ్గినా అమెరికాకు ఆ విషయం తెలియకపోవడం ఆశ్చర్యంగా ఉన్నదంటూ ఘనీ కొంతతీవ్రంగానే స్పందించారు. అయితే అమెరికా మాత్రం తన ఆట కొనసా గించదలచుకొన్నట్లే కనిపిస్తోంది.అమెరికా ఆర్థికవ్యవస్థ కూడా సంక్షోభాన్నే ఎదుర్కొంటోంది.ఇతర దేశాలకు చేసే సాయం తగ్గిపోవడం తోపాటు,అనేకానేక సంక్షేమ కార్యక్రమాలపై కూడా ట్రంప్ కోతవిధిస్తున్నారు.ఈ నేపథ్యంలో పెరుగుతున్న సైనిక సహాయ వ్యయాన్ని అమెరికా ఎలా భరిస్తుందనేది పెద్దసందేహం.2001 సెప్టెంబర్‌లో అల్‌కాయిదా పెద్దఎత్తున అఫ్ఘాన్‌పై జరిపినదాడుల తర్వాత అమెరికా సైనిక దళాలు అక్కడికి ప్రవేశించాయి. అప్పటి నుంచి 783 బిలియన్ డాలర్ల మొత్తాన్ని అమెరికా ఆ దళాలపై ఖర్చు చేసింది. ఇంకా ఇరాక్, సిరియా వంటి చోట్ల కూడా అమెరికాదళాలు పెద్దఎత్తునే పోరాడుతున్నాయి.ఆ వ్యయమంతా ఇప్పుడు అమెరికాకు తలనొప్పిగా మారింది. అందుకే అలాంటి వ్యయాలన్నిటిపై కోత విధిస్తున్న ట్రంప్ అఫ్ఘాన్ విషయంలో మాత్రం మరో విధంగా వ్యవహరించడం అందరికి ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. అఫ్ఘాన్‌లో దాదాపు 37 శాతం ప్రాంతం ఇంకా తాలిబాన్ల అధీనంలోనే ఉన్నదనీ,వారిని పూర్తిగా అక్కడి నుంచి తొలగించడమే తమలక్ష్యమనీ ట్రంప్ అంటున్నారు. అయితే అదిసాకుగా అఫ్ఘాన్‌లో అమెరికా సైనికుల పాత్ర పెరిగిపోతున్నదనీ, తమ గడ్డపై తమకే అధికారం లేకుండాపోతున్నదనీ అఫ్ఘాన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఒబామా చెప్పినట్లుగా అఫ్ఘాన్ శాంతి చర్యలు అక్కడి పాలకులకే వదిలివేసి, అవసరమైనప్పుడు మాత్రమే సైనికులను పంపితే సముచితంగా ఉంటుంది. తాలిబాన్ల దాడుల్లో 2,200 మంది అమెరికా సైనికులు కూడా ఇప్పటి దాకా మరణించారు. అంటే అమెరికాకు సైనిక నష్టం కూడా భారీగానే వాటిల్లుతోంది. ఇవన్నీ దృష్టిలోఉంచుకొని అఫ్ఘాన్‌లోని సైనిక బలగాలను కనీస స్థాయికి తగ్గించడమే అమెరికాకు మంచిది. ❐

ఎడాపెడా ఒత్తిడిలో న్యాయమూర్తులకు అగ్నిపరీక్ష

చందుపట్ల రమణ కుమార్ రెడ్డి

ధర్మో రక్షతి రక్షిత: అనేది నానుడి. ధర్మదేవతకు ప్రతిరూపంగా భావించే న్యాయమూర్తులు నేడు అనూహ్యమైన ఒత్తిడిని ఎదుర్కొంటున్నారు. వేగంగా కేసులు పరిష్కరిం చాలంటూ ఒకవైపు మరోవైపు చట్టాల మీద ప్రజలకు అవగాహన కల్పించాలంటూ జనాలను రాజీ మార్గంవైపు నడిపించాలంటూ వారు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కేసులను త్వరితగతిలో పరిష్క రించడం, చట్టాలపైన అవగాహన కలిగించడం న్యాయస్థానాలకు మాత్రమే పరిమితమైన విధా? ప్రభుత్వాలకు, పోలీసు వ్యవస్థకు ఇతర విభాగాల వారికి బాధ్యత లేదా? ప్రతి 10లక్షల జనాభాకు సరాసరి న్యాయమూర్తుల సంఖ్య ప్రపంచ వ్యాప్తంగా 60కిపైగాఉంటే, పాశ్చాత్యదేశాల్లో 100 పైగా ఉన్నది. మరి మనదేశంలో ఆ సంఖ్య 18కి మించడం లేదు. ప్రభుత్వ న్యాయవాదులు, ప్రాసిక్యూషన్ న్యాయవాదుల నియామకాల్లో ఎక్కడవేసిన గొంగళి అక్కడనే ఉన్నది. సగం కోర్టులలో ప్రభుత్వ న్యాయవాదులే లేరు. సంవత్సరాలతరబడి ఇంఛార్జ్‌లతో, నామినేటెడ్ పోస్టులతో నెట్టుకొస్తున్నారు. సాక్షులకు సమన్లుతామీలు చేయడానికి, నిందితులకు నోటీసులు అందించడానికి సరిపడా ప్రత్యేక వ్యవస్థ లేదు. ఉన్న న్యాయమూర్తులకు సరిపడా కోర్టు ఉద్యోగులు లేరు అన్ని అసౌకర్యా ల నడుమ కేసులను త్వరితగతిన పూర్తిచేయాలని న్యాయమూర్తుల ను ఒత్తిడిచేయడం, టార్గెట్‌లు, యూనిట్ల పేరుతో పరుగులు పెట్టిం చడం వలన తీర్పులతో నాణ్యత పడిపోయే ప్రమాదంఉన్నది.

న్యాయమూర్తుల మీద ఒత్తిడి కలిగిస్తున్న మొదటి అంశం లోక్ అదాలత్‌లు,లీగల్ సర్వీసెస్ క్యాంపుల నిర్వహణ,లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 అసలు లక్ష్యం సామాజిక, ఆర్థిక బలహీన వర్గాలకు ఉచిత, సరైన న్యాయసహాయం అందించడం. జస్టిస్ పీ.ఎస్ భగవతి నేతృత్వంలోని కమిటీ న్యాయ సహాయం పేదలకు, బలహీన వర్గాలకు ఉచితంగా అందించాలని చేసిన సిఫారసు ఆధారంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 39ఏ లక్ష్యాలకు అనుగుణంగా లీగల్ సర్వీసెస్ చట్టానికి రూపకల్పన చేయడం జరిగింది. అర్హత కలిగిన వారికి న్యాయసహాయం అందించడం ప్రభుత్వాల బాధ్యత అని ఎన్నోసందర్భాలలో ఉన్నత న్యాయస్థానాలు నొక్కి వక్కాణించాయి. న్యాయ విభాగంలో అంతర్భాగం అయినప్పటికీ ప్రత్యేక యంత్రాంగంతో కొనసాగవలసిన లీగల్ సర్వీసెస్ ఆథారిటీ దురదృష్టవశాత్తు న్యాయ విభాగంలో అంతర్భాగమై అదనపు బాధ్యతగా పరిణమించింది.చట్టాలగురించి పౌరుల హక్కుల గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలదే. దురదృష్టవశాత్తు నేడు ఆ బాధ్యత కూడా న్యాయస్థానాలే మోస్తున్నాయి. లోక్ అదాలత్‌ల ముఖ్య లక్ష్యం కేవలం న్యాయస్థానాలలో కొనసాగుతున్న కేసులను త్వరితగతి పరిష్కరించడం ఎంత మాత్రం కాదు. వివిధ ప్రభుత్వరంగ సంస్థల, కార్పొరేట్ సంస్థల సేవలలో ప్రజలకు ఏర్పడే అసౌకర్యాలను ప్రశ్నించే వేదికను ఏర్పాటు చేయడం, ఆయా సమస్యలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించడం. దురదృష్టవశాత్తు అసలు లక్ష్యం కాస్తా కేసుల రాజీకి కేసులసంఖ్య కుదింపుకి పరిమితమైపోయింది. కేసులను కంపౌండింగ్ పరిధిలోకి తేవడానికి అనేక విధాల ప్రయత్నాలు జరుగుతున్నాయి. ప్రత్యేక చట్టాల కేసులను ప్రధాన కేసు రాజీ అయిందిలే అనే సాకుతో మూసేస్తున్నారు. కేసులు నమోదు చేసిన పోలీసులే రాజీమార్గమంటూ కౌన్సిలింగులు చేయడం, లోక్ అదాలత్‌లలో రాజీ పడ్డారంటూ అవార్డులు జారీ చేయడం వలన ప్రజల్లో న్యాయస్థానాలు తమ ప్రత్యేకతను కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ట్రాఫిక్ చలాన్స్ లాంటి సెకండ్ క్లాస్ కోర్టు విషయాలను, బ్యాంక్‌ల సెటిల్‌మెంట్‌లను కూడా లోక్ అదాలత్ కిందచూపాలంటూ టార్గెట్ కోసం,సంఖ్య చూపుకోవడం కోసం ఒత్తిడి చేయడం న్యాయమూర్తులను చికాకు పరిచే విషయం కాదా? ప్రపంచంలో ఏ దేశ న్యాయవ్యవస్థలో కూడా రాజీ పడండి అంటూ క్యాంపులు పెట్టినట్లు అగుపించదు.ప్రపంచంలో ఎక్కడా న్యాయవ్యవస్థ కక్షిదారుల మధ్య రాజీ కుదర్చండంటూ పోలీసు వ్యవస్థను అడిగినట్లు కనిపించదు.ప్రపంచంలో ఎక్కడా ప్రజల్లో చట్టాల అవగాహన సదస్సులు న్యాయాధికారులే చేపట్టినట్లు కనిపించదు. మనకే ఎందుకు ఈ దుస్థితి? న్యాయాధికారులనే లీగల్ సర్వీసెస్ ఛైర్మన్‌లుగా చేసి పనిచేయాలనడం అదనపు బరువు కాదా? కేసుల విచారణలో ముందస్తు అభిప్రాయానికి వచ్చే ఆస్కారం కల్పిస్తున్నామా? నేరస్తుల శిక్షల శాతాన్ని పెంచడానికి ప్రయత్నించడం లేదు.

న్యాయమూర్తుల మీద ఒత్తిడి పెంచుతున్న రెండో ప్రధాన అంశం కేసుల సత్వర పరిష్కారం. యూనిట్ పద్ధతిలో పనితీరు అంచనాలు. వాస్తవంగా న్యాయస్థానాల పనితీరును తీర్పుల్లోని నాణ్యత, కేసుల తీవ్రత ఆధారంగా నిర్ణయించాలే కానీ సంఖ్య ఆధారంగా నిర్ణయించడం దురదృష్టకరం. సంక్లిష్ట కేసుల్లో తీర్పు కత్తిమీద సాము లాంటిదే.పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించాలంటే న్యాయమూర్తుల సంఖ్య పెంచడం, ఇతరత్రా చర్యలు చేపట్టాలే కానీ ఉన్న కొద్దిపాటి న్యాయమూర్తుల భుజాల మీద ఒత్తిడి పెంచడం జాతి ప్రయోజనాలకు విఘాతంగా మారే ప్రమాదం ఉన్నది. 125 కోట్ల జనాభాగల దేశంలో సుమారు మూడు కోట్లకుపైగా కేసులు పెండింగ్‌లో ఉండగాసుమారు ఒకలక్ష మంది న్యాయమూర్తులు ఉండాల్సిన చోట కేవలం 21,372 పోస్టులు మాత్రమే మంజూరు అయినవి. అందులోనూ ప్రస్తుతం ఉన్న న్యాయమూర్తుల సంఖ్య కేవలం 16,500. అంటే భారతదేశంలో న్యాయమూర్తులు సగటున ఒక్కొక్కరు 1400 కేసులు మోస్తున్నారు. ఇంత మోత బరువుతో నడవటమే కష్టం ఇంకా వారిని పరిగెత్తాలంటే ఎలా?న్యాయస్థానాల పనితీరు మెరుగుపడుతుందనే ఉద్దేశ్యంతో మొదలైన యూనిట్ పద్ధతి చివరకు కిందిస్థాయి న్యాయమూర్తుల మెడకు గుదిబండలా తయారై తీర్పుల్లో నాణ్యత కన్నా యూనిట్ విలువకే ప్రాధాన్యత ఇచ్చే పరిస్థితి ఏర్పడింది. ఒక నెలలో ఇన్ని కేసులు పరిష్కరించాలి. ఇంత సంఖ్యలో లోక్ అదాలత్ కేసుల పరిష్కారం జరగాలి. 2012 కన్నా పాత కేసులను పరిష్కరిస్తే 1/4వంతున యూనిట్ విలువ పెరుగుతుంది. 2012 తరువాత కేసులు పరిష్కరిస్తే 1/4 వంతున యూనిట్ విలువ తగ్గుతుంది. వృద్ధుల దినోత్సవం నాడు లీగల్ సర్వీసెస్ క్యాంపు జరుపుకోవాలి. మహిళాదినోత్సవం నాడు లోక్‌అదాలత్ నిర్వహించాలి. మానసిక వికలాంగుల పేరుతో క్యాంపులుపెట్టాలి. లాడే, రాజ్యాంగ అమలు దినోత్సవాలు జరపాలి అంటూ మెగా లోక్ అదాలత్ లంటూ ఎడాపెడా పనులు పురమాయిస్తుంటే కిందిస్థాయి న్యాయమూర్తులలో ఉద్యోగ నిర్వహణ కత్తిమీద సాములా తయారయింది.వివిధ పత్రికల్లో వచ్చిన వార్తలు, వివిధ వేదికల మీద వక్తల ప్రసంగాలు అవలోకిస్తే కేసుల సంఖ్య కోట్లలో పేరుకొని పోవడానికి కేవలం న్యాయవాదులు, వాయిదాలిచ్చే కొందరున్యాయమూర్తులే బాధ్యులన్నట్లు వాతావరణం అగుపిస్తున్నది.వాస్తవాలనుపరిశీలిస్తే పెండింగ్ కేసులసంఖ్య పెరిగిపోవడానికి ఇంతకుముందు చర్చించినట్లు న్యాయమూర్తుల కొరత ప్రధాన కారణమయితే వీటితోపాటు చర్చకురాని ఎన్నోకారణాలు మనముందున్నాయి.స్వాతంత్ర్యం వచ్చిన 70సం॥ తర్వాత కూడా నేటికీ మనదేశంలో క్రిమినల్ కేసులలో సాక్షులకు సమన్లు/నోటీసులు జారీ చేసే ప్రత్యేక విభాగం లేదు.సుమారు 50 శాతం కోర్టులలో నేటికీపూర్తిస్థాయి ప్రభుత్వ న్యాయవాదులు, పర్మినెంట్ ప్రాసిక్యూటర్లు లేరన్నది గణాంకాలు చెబుతున్న సత్యం.

సివిల్ కేసుల సత్వర పరిష్కారానికి ప్రభుత్వరంగ సంస్థలు ముఖ్యంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ శాఖలతో కోర్టుల అనుసంధానం చాలా అవసరం. చాలా సందర్భాలలో కేసుల పరిష్కారం ఆయా విభాగాల దస్తావేజులతో కూడిఉంటున్నది. ఈ దిశలో ఇంతవరకు అడుగులే పడలేదు. స్టెనోలు, టైపిస్టులు లేకుండా స్వయంగా టైపింగ్ చేసుకుంటున్న న్యాయమూర్తులున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. న్యాయస్థానాల్లో కేసుల వాయిదాకు మరో ప్రధాన కారణం సాక్షుల గైర్హాజరు. కేసుతో సంబంధం లేని ఎందరో సాక్షులు తమ సొంత ఖర్చులతో కోర్టులకు హాజరు అయి సాక్ష్యం చెప్పాల్సి రావడం బాధాకరం.సాక్షులకు బాటా (ఖర్చులు) చెల్లిస్తున్న సందర్భాలు చాలా తక్కువ. ఇటువంటి సందర్భాలలో సాక్షులు ఫిర్యాది లేదా నిందితుల మీద ఆధారపడి కోర్టులకు హాజరు కావడమో లేక సాక్షం ఇవ్వకుండా తప్పించుకోడానికి మార్గాలు వెతుకుతున్నారు. మరో ప్రధాన కారణం సుమారు 50 శాతం న్యాయస్థానాలు ఉద్యోగుల కొరతతో పనిచేస్తున్నాయి. 70 శాతం పైగాకోర్టు ఉద్యోగులు అదనపు భారంతో పనులు వెళ్లదీస్తున్నారు. భారతదేశంలో ఒక్క పోలీసు విభాగం మినహా మరే ఇతర విభాగాల ఉద్యోగులు ఇంత ఒత్తిడితో పనిచేయడం లేదన్నది అక్షర సత్యం. ఇన్ని అవరోధాల నడుమ కేసుల నిర్వహణ నత్తనడకగా కాకుండా ఆగమేఘాల మీద జరగాలనుకోవడం అత్యాశ కాదా? ప్రపంచంలో ఏ దేశంలోని న్యాయస్థానాల్లో లేనివిధంగా భారతదేశంలో న్యాయస్థానాల పనిదినాలు సగటు తీర్పులు అత్యధికంగా ఉండటం పరిస్థితి తీవ్రతను అద్దం పడుతున్నది. కులాలు, మతాలూ, జాతులు, వర్ణాలు,భాషలు, ప్రాంతాలు లాంటి ఎన్నో రుగ్మతల నుండి ఇప్పుడిప్పుడే మార్పు దిశలో పయనిస్తున్న ఈ విస్తృత వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టే ఎన్నో తీర్పులు రావలసిన సంధికాలంలో న్యాయమూర్తుల మీద అనూహ్య ఒత్తిడి తీర్పుల నాణ్యతను మరుగునపడేసి పరిమాణానికి పెద్దపీట వేసే ప్రమాదం పొంచి ఉన్నది. లా కమిషన్ 1987లో తన 120వ నివేదికలో చాలా స్పష్టంగా ప్రతి 10 లక్షల జనాభాకు న్యాయమూర్తుల సంఖ్య 10.5 నుండి (ఆనాటి సంఖ్య) కనీసంగా 50కి పెంచాలని సిఫారసు చేసింది. 30 సంవత్సరాల తరువాత కూడా ఆనివేదిక అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరం. 125 కోట్ల మంది ప్రజలున్న విశాల దేశంలో కనీసం ఒక లక్ష మంది న్యాయమూర్తులుండాలి. కానీ ఆ సంఖ్య నేటికి 13 వేలకు మించకపోవడం శోచనీయం. దేశంలో 24 హైకోర్టులలో 406 న్యాయమూర్తుల ఖాళీల పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతున్నది. ప్రత్యేక చట్టాలు చేస్తూ ప్రత్యేక న్యాయస్థానాలు ఏర్పాటు చేస్తున్నట్లు చట్టసభల్లో చెప్పడమేకానీ వాస్తవంగాఅది కార్యరూపం దాల్చడమేలేదు. ఉన్న న్యాయస్థానాలకే అదనపు బాధ్యతలు అప్పచెప్పుతూ బోర్డులు తగిలిస్తూ అదనపు భారాన్ని మోపుతున్నారనేది వాస్తవం.యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాల వలన జరగని వినాశనం న్యాయవ్యవస్థ విఫలమైన చోట సంభవిస్తుందనేది చారిత్రక సత్యం. అటువంటి అనర్థాలకు ఎటువంటి అవకాశం ఇవ్వరాదన్నది ప్రతి భారతీయుని అభిలాష. ❐

(రచయిత: న్యాయవాది)

వెంకయ్యనాయుడికి తెలుగు ప్రజల నీరాజనం

విమానాశ్రయం నుండి విజయవాడ వరకు 23 కిలోమీటర్ల పొడవునా రహదారిపక్కనే నిలబడి స్వాగతం

గన్నవరం, ఆగస్టు 26, ప్రభాతవార్త: ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారి స్వంత రాష్ట్రానికి వచ్చిన తమ ఆత్మీయ నాయకుడు ముప్పవరపు వెంకయ్యనాయుడికి తెలుగు ప్రజలు నీరాజనాలు పలికారు. గన్నవరం విమానాశ్రయంనుంచి విజయవాడ వరకూ రహదారి పొడవునా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.

న్యూఢిల్లీ నుండి వాయుసేన విమానంలో వెంకయ్యనాయుడు శనివారం 9.10 గంటలకు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, గవర్నర్ నరసింహన్, కేంద్ర మంత్రులు అశోక్ గజపతిరాజు, సుజనా చౌదరి, శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్, మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, నక్కా ఆనందబాబు, ఎంపిలు కేశినేని నాని, సి.ఎం.రమేష్, గల్లా జయదేవ్, కంభంపాటి హరిబాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేష్ కుమార్, డిజిపి ఎన్.సాంబశివ రావు, ఇంటలిజెన్స్ డిజి వెంకటేశ్వర్రావు, జిల్లా పరిషత్ చైర్పర్సన్ అనూరాధ, విజయవాడ కమిషనర్ గౌతమ్ స వాంగ్, పర్యాటకశాఖ ముఖ్యకార్యదర్శి శ్రీకాంత్, జెఎడి కార్యదర్శి అశోక్, జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీ కాంతం, ఎమ్మెల్యే గద్దె రామ్మోహనరావు, టిడిపి నాయకుడు రామకృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు కుమారస్వామి, శామ్యూల్, పలువురు అధికారులు, బిజెపి నాయకులు విమానాశ్రయంలో ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడికి పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.



శనివారం గన్నవరం విమానాశ్రయంలో ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడికి స్వాగతం పలుకుతున్న సిఎం చంద్రబాబు, గవర్నర్ నరసింహన్ తదితరులు

విమానాశ్రయం నుండి విజయవాడ వరకు

గన్నవరం విమానాశ్రయం నుండి విజయవాడ వరకు జాతీయ రహదారిపై ఇరువైపులా బారులు తీరిన వివిధ పాఠశాలలు, కళాశాలలకు చెందిన సుమారు 70 వేల మంది విద్యార్థులు, 30 వేల మంది డ్వాక్రా మహిళలు వెంకయ్యనాయుడికి అపూర్వ స్వాగతం పలికారు. గన్నవరం విమానాశ్రయం వద్ద వెంకయ్యనాయుడికి స్వాగతం పలుకుతూ కిలోమీటరు పొడవైన జాతీయ జెండాను ప్రదర్శించారు. వివిధ కళా బృందాలు పలురకాల వేషధారణలతో నృత్యాలు, విన్యాసాలతో తెలుగు సంస్కృతి, సాంప్రదాయం ఉట్టిపడేలా వెంకయ్యనాయుడికి స్వాగతం పలికారు. కోయ, గిరిజన, కొమ్ము, బేతాళ నృత్యాలు, తప్పెటగుళ్ళు, పగటి వేషాలు, జానపద నృత్యాలు, పులి వేషాలు, జానపద డప్పులు, కోలాట బృందాలు తమదైన శైలిలో ప్రదర్శనలు చేస్తూ ఉప రాష్ట్రపతికి ఘన స్వాగతంపలికారు. స్థానిక వి.ఎస్.సెయింట్ జాన్స్ విద్యార్థులు బ్యాండ్ వాయిస్తూ స్వాగతం పలికారు. వెంకయ్యనాయుడు, గవర్నర్ నరసింహన్, సిఎం చంద్రబాబు, భారీవాహన శ్రేణి అనుసరించగా ఓపెన్ టాప్ వాహనంలో రహదారి పక్కనే బారులుతీరిన ప్రజలకు అభివాదం చేస్తూ వెంకయ్య నాయుడు విజయవాడ బయలుదేరి వెళ్లారు. దేశ ద్వితీయ పౌరుని రాక సందర్భంగా పోలీసులు భారీబందోబస్తు ఏర్పాటుచేసారు. ఉదయం నుండి ట్రాఫిక్ను ఇతర మార్గాల్లో మళ్లించి ఇబ్బందులు లేకుండా చూశారు. వెంకయ్యనాయుడు పర్యటన ఆద్యంతం డ్రోన్ కెమెరాల్లో చిత్రీకరించారు.

నేపాల్, భారత్‌మధ్య భౌగోళికంగా సత్సంబంధాలు కొనసాగుతాయి

నేపాల్ ప్రధాని షేర్ బహుదూర్ దేవ్‌బా



శనివారం తిరుమలలో నేపాల్ ప్రధాన మంత్రి షేర్ బహదూర్ దేవ్‌బాకు స్వాగతం పలుకుతున్న టిటిడి ఇవో అనిల్‌కుమార్ సింఘాల్, జెఇవో శ్రీనివాసరాజు తదితరులు

తిరుమల, ఆగస్టు 26, ప్రభాతవార్త: భారతదేశం,నేపాల్ మధ్య సాంస్కృతికంగా భౌగోళికంగా సత్సంబంధాలు కొనసాగుతాయని నేపాల్ ప్రధాన మంత్రి షేర్ బహదూర్ దేవ్‌బా ఉద్ఘాటించారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సుల దేశం, ప్రపంచంలోని సమస్త మానవాళిపై ఉండాలని ఆకాంక్షించినట్లు నేపాల్ ప్రధాన మంత్రి షేర్ బహదూర్ దేవ్‌బా తెలిపారు. నేపాల్, భారతదేశం మధ్య సంబంధాలు ఎల్లప్పుడూ మంచిగా ఉంటాయని అన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి వారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. నేపాల్ దేశం సస్యశ్యామలంగా ఉండాలని అన్నారు. శ్రీవారి దర్శనార్థం ఆయన కుటుంబ సమేతంగా, అనుచరులతో కలిసి శనివారం మధ్యాహ్నం తిరుమల ఆలయం వద్దకు చేరుకున్నారు. షేర్ బహదూర్ దేవ్‌బా కుటుంబానికి టిటిడి ఇవో అనిల్‌కుమార్ సింఘాల్, తిరుమల జెఇవో శ్రీనివాసరాజు ఆలయ సాంప్రదాయం ప్రకారం అర్చకులతో స్వాగతం పలికారు. తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకున్నారు.

భక్తిప్రపత్తులతో శ్రీవారి ప్రసాదం స్వీకరణ

శ్రీవారిని దర్శించుకున్న అనంతరం రంగనాయకుల మండపంలో నేపాల్ ప్రధాని షేర్ బహదూర్ దేవ్‌బా కుటుంబానికి టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఇవో అనిల్‌కుమార్ సింఘాల్, తిరుమల జెఇవో శ్రీనివాసరాజు, ఆలయ ఓఎస్‌డి డాలరు శేషాద్రి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి మేల్చాట్‌వస్త్రం, శ్రీవారి చిత్రపటం బహుకరించారు. తిరుమల శ్రీవారి దర్శనం తనకెంతో సంతోషాన్నిచ్చిందని దేవ్‌బా తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు మంత్రి కాల్వ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, రాయలసీమ డిఐజి ప్రభాకర్‌రావు, తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్ మహంతి, సబ్‌కలెక్టర్ నిశాంత్‌కుమార్ ఉన్నారు.

రవాణాశాఖలో ఇక ఆఫ్‌లైన్‌లోనూ ఫ్యాన్సీ నంబర్లు

ఎక్సైజ్ మంత్రి జవహర్ చొరవతో రవాణా మంత్రి, కమిషనర్లు సానుకూల స్పందన



శనివారం ఏలూరులో తన కారు రిజిస్ట్రేషన్‌కోసం డిజిటల్ సంతకం చేస్తున్న ఎక్సైజ్ మంత్రి కె.ఎస్.జవహర్,

ఏలూరు, ఆగస్టు 26,ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా ఇంతవరకూ ఆన్‌లైన్ సేవలుద్వారా అందిస్తున్న ఫ్యాన్సీ నెంబర్లను ఇకపై ఆఫ్‌లైన్ విధానంలో పొందేందుకు కూడా వెసులుబాటు కల్పించినట్లు ఎక్సైజ్ మంత్రి కె.ఎస్.జవహర్ చెప్పారు. ఏలూరులోని రవాణా శాఖ ఉప కమిషనరు కార్యాలయంలో శనివారం తన క్రొత్త వాహనం రిజిస్ట్రేషన్‌కోసం మంత్రి జవహర్ స్వయంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం ఆన్‌లైన్ విధానంద్వారా మాత్రమే ఫ్యాన్సీ నెంబర్లకు రిజిస్ట్రేషన్ విధానం అమలు చేయడం మూలంగా చాలామంది ప్రజలు ఇబ్బందులుపడుతున్న వాస్తవాన్ని గుర్తించి ఈ విషయాన్ని రవాణాశాఖ కమిషనరు, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకువెళ్లానన్నారు. దీనిపై వారు స్పందించి ఆన్‌లైన్ విధానంలో ఫ్యాన్సీ నెంబర్లకు రిజిష్టరు చేసుకున్న తర్వాత మిగిలిన ఫ్యాన్సీ నెంబర్లను ఆఫ్‌లైన్‌లో రిజిష్టరు చేసుకునే అవకాశాన్ని రవాణాశాఖ కల్పించిందన్నారు. దీంతో ఈ విధానం రాష్ట్రమంతా అందుబాటులోకి రావడంతో వాహన యజమానులకు వారికి కావాల్సిన నెంబర్లు పొందే వెసులుబాటు కలిగిందన్నారు. ఇదే విధానంతో ఆన్‌లైన్‌లో మిగిలిన ప్రతీ సిరీస్‌లో మిగిలిన ప్రీమియం నెంబర్లు ఆఫ్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకునే అవకాశం కల్పించబడిందన్నారు. ఈ సందర్భంగా రవాణా శాఖ ఉప కమిషనర్ ఎస్.సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ ప్రజల అవసరాలు దృష్టిలో ఉంచుకుని ఎక్సైజ్ మంత్రి జవహర్ ఇచ్చిన సూచన మేరకు ఇంతవరకూ ఆన్‌లైన్‌ద్వారానే ఫ్యాన్సీ నెంబర్లు రిజిస్ట్రేషన్ చేయించుకునే వెసులుబాటుండగా.. ఇప్పుడు ఆఫ్‌లైన్‌ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేసుకునే సౌకర్యం కలిగిందన్నారు. ఈ విషయంపై రవాణా మంత్రి, రవాణా శాఖ ఉన్నతాధికారులతో ఎక్సైజ్ మంత్రి స్వయంగా మాట్లాడి ఈ విధానంలో వాహన యజమానులకు వారికి కావాల్సిన ప్రీమియం నెంబర్లు పొందేందుకు అవకాశం కలిగిందన్నారు. తొలుత ఎక్సైజ్ మంత్రి జవహర్ చొదిమెళ్లలోని ఉప రవాణా కమిషనరు కార్యాలయంలో క్రొత్త వాహన రిజిస్ట్రేషన్, నెంబరుకోసం దరఖాస్తును పూర్తిచేసి అక్కడున్న ఐరిస్ కేంద్రంలో డిజిటల్ సంతకం, ఇతర సమాచారాన్ని స్వయంగా అందించారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణ కమిషనరుఎస్.సత్యనారాయణమూర్తి, రవాణాశాఖ పరిపాలనాధికారి బి.ఆర్.కె.పెద్దిరాజు, రవాణాశాఖకు చెందిన పాల్‌రాజు, తదితర మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, దళిత నాయకుడు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి జవహర్‌ను దళిత నాయకుడు హరికృష్ణ పూలమాల, శాలువాతో సత్కరించారు.

నకిలీ సర్టిఫికెట్లలో ఇరుక్కున్న ఎన్జీవో అధ్యక్షుడు అశోక్‌బాబు

హైదరాబాద్, అగస్టు 26, ప్రభాతవార్త: రాష్ట్ర ఎన్జీవో నేత అశోక్‌బాబు నకిలీ సర్టిఫికెట్లలో ఇరుక్కోవడం చర్చనీయాంశమైంది. ఇంటర్ మాత్రమే చదివిన ఆయన డిగ్రీ చదివినట్లు నకిలీ సర్టిఫికెట్లు దాఖలు చేసినట్లు ఆరోపణలున్నాయి. డిగ్రీ పట్టభద్రుడినంటూ సర్వీసు రికార్డును టాంపరింగ్ చేసినట్లు వెలుగు చూసింది. దీంతో సర్వీస్ రికార్డులో నమోదు చేసిన డిగ్రీ విద్యార్హతను కొట్టేసినట్లు ఉద్యోగవర్గాల్లో చర్చ జరుగుతోంది. కమర్షియల్ టాక్స్ కమిషనర్ కార్యాలయానికి బదలీకోసం చేసుకున్న దరఖాస్తులో డిగ్రీ విద్యార్హతను నమోదుచేసి సంతకంకూడా చేశాడు. ఉన్నతాధికారులు అశోక్‌బాబు సర్వీసు రికార్డును పరిశీలించి అందులో డిగ్రీ పట్టభద్రుడిగా నమోదైనట్లు నిర్ధారించారు. కమిషనర్ కార్యాలయంలో పనిచేయాలంటే.. కనీస విద్యార్హత డిగ్రీగా నిబంధన ఉండడంతో ఆయన తాను డిగ్రీ చదివినట్లు పేర్కొవడం గుర్తించారు. వాణిజ్య పన్నుల శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా ఉద్యోగం ప్రారంభించిన అశోక్‌బాబు ఇప్పటివరకూ పలు పదోన్నతులుపొందారు. నకిలీ విద్యార్హతల విషయంలో విచారణ జరుగుతున్నట్లు వాణిజ్య పన్నులశాఖ డిప్యూటీ కమిషనర్ స్పష్టం చేశారు. అశోక్‌బాబు వ్యవహారంపై గతంలోనే ఫిర్యాదులు రావడంతో దర్యాప్తుచేసిన అధికార్లు వాటిని నిర్ధారించారు. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా 2013 లోనే నోటీసులుసైతం ఇచ్చారు. అయితే ఇప్పటివరకూ వాటికి సమాధానం చెప్పలేదని అంటున్నారు.

గణేశ ఉత్సవాలు రాష్ట్రానికే తలమానికం: మంత్రి దేవినేని

విజయవాడ (ఇంద్రకీలాద్రి), ఆగస్టు 26, ప్రభాతవార్త: నూతన రాష్ట్రంలో ప్రజలకు మేలు జరగాలని, రాజధాని నిర్మాణంలో ఎటువంటి ఆటంకాలు కలుగకుండా చూడమని భగవంతుని ప్రార్ధించానని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. నగరంలోని జింఖానా గ్రౌండ్‌లో డూండీ గణేష్ సేవా సమితి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన 72 అడుగుల భారీ నాట్యగణపతిని శుక్రవారం సందర్శించుకుని మంత్రి దేవినేని, ఎంపి కేశినేని నాని, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రత్యేక పూజలు చేశారు. మంత్రి దేవినేని మాట్లాడుతూ నూతన రాజధానిలో తొలిసారిగా 72 అడుగుల భారీ గణేష్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి రాజధానికి వైభవాన్ని తీసుకొచ్చిన కమిటీని అభినందించారు.

ఏపిలో ఎ అంటే అమరావతి, పి అంటే పోలవరం అనే ధృక్పథంతో ముఖ్యమంత్రి చంద్ర బాబు చేస్తున్న కృషికి భగవంతుని ఆశీస్సులు వర్షం రూపంలో అందాయని సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సమితి వ్యవస్థాపకులు పారేపల్లి రాకేష్ విగ్రహ నిర్మాణం, భక్తులకు ఏర్పాట్లు, ప్రతిరోజూ జరిగే యాగాలు, గురించి వారికి సవివరంగా వివరించారు. రాకేష్ మాట్లాడుతూ భక్తులకు మంచినీటితోపాటు ఎటువంటి అసౌకర్యం కలగకుండా గ్రౌండ్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే పర్యావరణాన్ని కాపాడాలనే ఉద్దేశంతో మట్టి వినాయకులను చుట్టుప్రక్కల ప్రాంతాల ప్రజలకు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.



విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన 72 అడుగుల భారీ గణనాథుడుకి పూజలు నిర్వహిస్తున్న మంత్రి దేవినేని, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న తదితరులు

తొలి రోజున ప్రాంగణంలో పూజలు

ఉదయం వరసిద్ది వినాయక పూజతోపాటు ఆదిత్యాది నవగ్రహ, అష్టదిక్పాలక, అష్టలక్ష్మీ దేవతా అవాహన, కలశస్థాపన, మూర్తి ప్రాణప్రతిష్ట, ఏకవిశంతి పత్రి పూజ, గణపతి సహస్ర నావ ార్చన, ధూప, ధీప, నైవేద్యం, నీరాజన మంత్రపుష్పం అనంతరం ప్రసాద వినియోగం నిర్వహించారు.

మొదటి రోజు లక్ష మంది భక్తులు

వినాయక చవితి సందర్భంగా శుక్రవారం ఒక్క రోజునే లక్ష మందికిపైగా భక్తులు గణనాథుడిని దర్శించుకున్నారు. ఒకపక్క వర్షం పడుతున్నప్పటికీ భక్తులు భారీగా దర్శనానికి బారులు తీరారు. అలాగే శనివారం రోజు జిల్లా కలెక్టర్ లక్ష్మీకాంతం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రోజున 35వేల మంది భక్తులు దర్శించుకున్నారని ఉత్సవ సమితి తెలిపింది. ఈ కార్యక్రమంలో సమితి ప్రెసిడెంట్ గడ్డం రవి, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, కోశాధికారి విస్సంశెట్టి శ్రీనివాసరావు, సెక్రటరీ ముక్తేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ పేర్ల రవి తదితరులు ఉత్సవాల ఏర్పాట్లు పర్యవేక్షించి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకున్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న గవర్నర్ నరసింహన్



గవర్నర్ నరసింహన్‌కు శ్రీ అమ్మవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ట్రస్ట్‌బోర్డు సభ్యులు

విజయవాడ (ఇంద్రకీలాద్రి), ఆగస్టు 26, ప్రభాతవార్త: ఇంద్రకీలాద్రిపై వేంచేసిన దుర్గమ్మను ఉభయ తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఇఎస్ఎల్ నరసింహన్ దర్శించుకున్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులు, సహాయ కార్యనిర్వహణాధికారి ఎస్ అచ్యుత రామయ్యలు ఆలయ మర్యాదలతో ఘనంగా పూర్ణకుంభ స్వాగతం పలికి దుర్గమ్మను దర్శించుకోవడానికి ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆయనకు వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ట్రస్ట్‌బోర్డు సభ్యులు శ్రీ అమ్మవారి శేషవస్త్రం, చిత్రపటం, లడ్డూప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్డు సభ్యులు ధర్మారావు, శంకర్‌బాబు, సూర్యలత, పద్మాశేఖర్‌రావు, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరంచేస్తే ఊరుకోం

సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు రాఘవులు



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు

విశాఖపట్నం, (అల్లిపురం), ఆగస్టు 26, ప్రభాతవార్త: ప్రజల ఆస్తులను అమ్మివేసే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారని పిపిపి పద్ధతిని ప్రజలు పూర్తిగా తిప్పికొట్టాలని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బి.వి.రాఘవులు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణపై సిపిఎం ఆధ్వర్యంలో శనివారం డిఆర్‌ఎం కార్యాలయం నుంచి జివిఎంసి గాంధీ విగ్రహం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. షిప్‌యార్డు, హెచ్‌పిసిఎల్, రైల్వే, రక్షణ రంగం ఇలా ప్రతిఒక్కటి ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పే ఆలోచనలో ప్రభుత్వాలు ఉండటం దుర్మార్గమన్నారు. దేశభక్తుడినని బయటకు చెప్పుకుంటూ దేశాన్ని తాకట్టుపెట్టే మోడీ ఆలోచనలన్నీ చెప్పేవి ఒకటి చేసేవి మరొకటి అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుబు సిహెచ్.నర్సింగరావు, నగర కార్యదర్శి బి.గంగారావు తదితరులు పాల్గొన్నారు.

పర్యాటకరంగం అభివృద్ధికి చర్యలు

హైదరాబాద్, అగస్టు 26, ప్రభాతవార్త: రాష్ట్రంలో పర్యాటకరంగాన్ని అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సుస్థిర పెట్టుబడులు, పటిష్టవంతమైన పర్యాటక, మౌలిక సదుపాయాలు, సేవలద్వారా, ప్రపంచశ్రేణి, వైవిధ్యమైన పర్యాటక కేంద్రాలుగా చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఇందులో భాగంగా ఇప్పటికే రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పర్యాటకరంగం అభివృద్ధికి అవకాశాలున్న ప్రాంతాలను గుర్తించింది. వీటికి సంబంధించిన ప్రతిపాదనలను రూపొందించింది. ప్రధానంగా రాయలసీమ ప్రాంతంలోని కడప జిల్లాలో హెరిటేజ్ సర్క్యూట్, చిత్తూరు, నెల్లూరు జిల్లాలకు సంబంధించి తిరుపతిలో హెరిటేజ్ సర్క్యూట్‌ను మెగా సర్క్యూట్‌గాను, కర్నూలు సర్క్యూట్‌ను అభివృద్ధి చేయడం, చిత్తూరు జిల్లాలోని పులిగొండును సాహస గమ్యస్థానంగా అభివృద్ధి చేయడం, కర్నూలు జిల్లా ఓర్వకల్లులో పర్యావరణ పర్యాటక కేంద్రం అభివృద్ధి, చిత్తూరు జిల్లాలో హార్స్‌లీహిల్స్ అభివృద్ధి, జిల్లా ఏకీకృత అభివృద్ధి, అనంతపురం జిల్లాలో హెరిటేజ్ పర్యాటక సర్క్యూట్ అభివృద్ధి, చిత్తూరు జిల్లా నగరిలో రహదారిపక్కన సదుపాయాల అభివృద్ధిచేయాలనే తలంపుతో ప్రతిపాదనలు రూపొందించి వాటిని పర్యాటక కేంద్రాలుగా రూపుదిద్దేందుకు చర్యలు చేపట్టినట్లు అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి.

జికెవీధి మండలంలో మందుపాతర్ల కలకలం?

విశాఖపట్నం (గూడెం కొత్తవీధి), ఆగస్టు 26, ప్రభాతవార్త: విశాఖ ఏజెన్సీలో మందుపాతర కలకలం సృష్టించింది. గూడెంకొత్తవీధి మండలంలో శనివారం ఉదయం రెండు మందుపాతర్లు పోలీసులు కొనుగొన్నట్టు తెలిసింది. మండలంలో నేరెళ్లబంద అటవీ ప్రాంతంలో ఉదయం పదిన్నర సమయంలో కూంబింగ్ చేసుకుంటూ వస్తున్న పోలీసులు ఈ మందుపాతర్లను గుర్తించినట్టు సమాచారం. కొయ్యూరు, జికెవీధి అటవీ ప్రాంతంలో గాలికొండ దళం కార్యకలాపాలు కొనసాగిస్తోంది. ఆ ప్రాంతంలో గత కొన్ని రోజులుగా మావోయిస్టుల కదలికలు అధికంగా వున్నాయి. ఒడిశా ఎన్‌కౌంటర్ తర్వాత సద్దుమణిగిన మావోయిస్టులు కార్యకలాపాలు కొయ్యూరు, జికెవీధి సమీప అటవీ ప్రాంతంలో ఉధృతమయ్యాయి. ఈ నేపథ్యంలో జిల్లా పోలీసు యంత్రాంగం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి మావోల కోసం గాలిసు_న్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టుల కోసం గాలిస్తున్న పోలీసులకు రెండు మందుపాతర్లు(లేండ్‌మైన్స్) అతిపెద్ద మందుపాతర్లు గురి_ంచారు. శనివారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల పాటు శ్రమించి వాటిని వెలికి తీశారు. అనంతరం ఆ ప్రాంతంలో బాంబుసా న్క్వాడ్ విస్తృతంగా తనిఖీలు చేశారు. పోలీసులు ముందుగా వీటిని గుర్తించడంవల్ల భారీ ప్రమాదం తప్పింది. లేకపోతే పెనుప్రమాదం సంభవించి వుండేది. గతంలోనూ దాడుల్లో తమకోసం గాలించే పోలీసులను లక్ష్యంగా చేస్తూ మావోయిస్టులు పలుమార్లు మందుపాతర్లు పేల్చారు.

గాల్లోనే రాడార్ కేంద్రం

ఉద్యోగ,ఉపాధి అవకాశాలపై యువత ఆశలు

నెల్లూరు (పొదలకూరు),ఆగస్టు, 26, ప్రభాతవార్త: పొదలకూరు సమీపంలో విమాన సర్వీసుల దశ దిశలను నిర్దేశించే రాడార్ కేంద్రంతో పాటు భారత వైమానిక దళం ఏర్పాటు నత్తలతో పోటీ పడుతోంది.ఇక్కడ రాడార్ కేంద్రం ఏర్పడితే ఉద్యోగ,ఉపాధి అవకాశాలు పెరుగుతుతాయని ప్రచారం జరగడంతో యువత ఆశలు పెంచుకుంది.ఈ నేపథ్యంలో గతేడాది చెన్నైకు చెందిన వింగ్ కమాండర్ మణి మండలంలోని నెల్లూరు మార్గం మరుపూరు సమీపంలో 63.6 ఎకరాల ప్రభుత్వ భూమిని ఎయిర్‌ఫోర్స్ కేంద్రం కోసం రెవెన్యూ అధికారులు వద్ద స్వాధీనం చేసుకున్నారు.ఇందుకోసం కలెక్టర్ స్థాయిలో పెద్ద కసరత్తే జరిగింది.ఇక్కడ భారత వైమానికి దళ కేంద్రం ఏర్పడితే నిరుద్యోగులకు ఉద్యోగంతో పాటు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఉన్నత స్థాయి అధికారులు ప్రకటించారు.దినికి అనుగుణంగానే కమాండర్ మాట్లాడుతూ ముందుగా వైమానికి దళం కోసం 100 క్వార్టర్స్‌ను గతేడాది చివరినాటికి నిర్మించాలనేది లక్ష్యంగా పెట్టుకున్నట్లు ప్రకటించారు. విమాన సర్వీసులు దశ,దిశలను కనుగోనేందుకు మరుపూరు వద్ద సిగ్నల్స్ బాగా అందుతుండడంతో భారత వైమానిక దళ ఉన్నత స్థాయి అధికారులు ఇక్కడి భూములను ఎంపిక చేసుకున్నారు.2010లోనే అప్పట్లో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ప్రచారానికి బాగా ఉపమోగపడింది.ప్రస్తుతం పొదలకూరు ప్రాంతంలో రియాల్ వ్యాపారం కుప్పకూలిపోయి వేసిన లేఅవుట్ల్‌లో ఫాట్లు అమ్ముడు పోవడం లేదు.తిరిగి గతేడాది రాడార్ కేంద్రం నిర్మాణం తెర మీదుకు వచ్చి సంబంధితశాఖ అధికారులు భూములు స్వాధీనం చేసుకోవడంతో రియల్ వ్యాపారం చిగురించింది.ఎయిర్ ఫోర్స్ కేంద్రం ఏర్పడితే మరుపూరు వద్ద పెద్ద టౌన్‌షిప్ నిర్మాణం జరుగుతుంది.ముందుగా 100క్వార్టర్స్ నిర్మాణం జరిగినా తర్వాత పెరిగే అవకాశం లేకపోలేదు.పొదలకూరు ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది.అవసరమైతే అదనంగా మరికోంత భూమిని కూడా భారత వైమానిక దళానికి అప్పగించేందుకు రెవెన్యూ అధికారులు సిద్ధంగా ఉన్నారు.

భూములు స్వాధీనానికి పరమితం

ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌అధికారులు రెవెన్యూశాఖ నుంచి భూములు స్వాధీనం చేసుకుని సూమారు ఏడాది గడుస్తున్నా ఇంత వరకు ఎలాంటి పనులను చేపట్టలేదు.అయితే నిధుల విడుదలతో జాప్యం జరిగినట్టుగా తెలుస్తోంది.అధికారులు హద్దులను ఏర్పాటు చేసుకుని ప్రతాలు స్వాధీనం చేసుకుని వెళ్లారు. అయితే ఇదే భూమిలో గతంలో కొందరు మినుము ,పెసర పంటలను చల్లారు.మెట్టపంటల సాగు ఈ పర్యాయం చేపడితే కేంద్ర ప్రభుత్వ భూములైనందున కఠిన చర్యలు తప్పవని తెలుస్తోంది.

తెలంగాణకు గోదావరి జలాలే శరణ్యం

- పాలమూరు ప్రాజెక్టుకు రూ.12 వేల కోట్ల అదనపు భారం, 2019లో ప్రత్యామ్నాయ శక్తిగా బిజెపి

- తాండూరులో 100 కోట్లతో ఇఎస్ఐ ఆసుపత్రి: కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ

తాండూరు, ఆగస్టు 26, ప్రభాతవార్త: తెలంగాణ సస్యశ్యామలం చేసేందుకు గోదావరి జలాలే శరణ్యమని కేంద్ర మంత్రి దత్తాత్రేయ అన్నారు. ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విపక్షాల అభిప్రాయాలను గౌరవించి ప్రాజెక్టులు పూర్తి చేయాలని సూచించారు. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జినుగుర్తి వద్ద ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేంద్రీయ వ్యవసాయ పరిశోధన, శిక్షణ కేంద్రం ఏర్పాటుకు శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం మీడియా సమావేశంలో కేంద్రమంత్రి మాట్లాడారు. పాలమూరు ఎత్తిపోతల పనులు జాప్యం చేస్తున్నారని అన్నారు. 2015 జూన్‌లో శ్రీకారం చుట్టిన రాష్ట్ర ప్రభుత్వం రీడిజైనింగ్ పేరుతో కాలయాపన చేస్తోందని విమర్శించారు. శ్రీశైలం నుంచి 35 టిఎంసిల జలాలను రంగారెడ్డి, నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాలకు అందించాలని ప్రతిపాదించారని గుర్తు చేశారు. రూ.35,350 కోట్ల అంచనా వ్యయంతో శ్రీకారం చుట్టిన ప్రాజెక్టును రీడిజైనింగ్ చేయడం వల్ల రూ.12 వేల కోట్ల అదనపు భారం పడిందని గుర్తు చేశారు. 10 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ఎత్తిపోతల పథకం కోసం ఇప్పటి వరకు కేవలం 1,700 ఎకరాలు మాత్రమే భూ సేకరణ చేపట్టారని చెప్పారు. 17 ప్యాకేజీల కోసం టెండర్లను పిలిచిన ప్రభుత్వం ఇప్పటి వరకు వేగమంతం చేయకపోవడం వల్ల ప్రజలపై అదనపు భారం పడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గడచిన నాలుగేళ్లుగా శ్రీశైలంలో నికర జలాలకే ఇబ్బందికరంగా ఉందని, పాలమూరు పథకం ఎంత ఆలస్యమైతే అంత వ్యయ భారమవుతుందని సూచించారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసేందుకు నిపుణులతో కమిటీలు వేసి వేగమంతం చేయాలని సూచించారు. అవసరమైతే పిఎం, సిఎంతో చర్చిస్తానని దత్తాత్రేయ తెలిపారు. నల్లగొండ, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లాలలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని గుర్తు చేశారు. అసంఘటిత కార్మికులకు ఈఎస్ఐ, జిపిఎఫ్ పథకం వర్తింపజేస్తామని మంత్రి దత్తాత్రేయ వెల్లడించారు. భవన నిర్మాణ కార్మికులకు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లకు, మధ్యాహ్నం భోజన కార్మికులకూ దశలవారీగా వర్తింపజేస్తామని హామీ ఇచ్చారు. తాండూరు ప్రాంతంలో సిమెంట్ పరిశ్రమలు, నాపరాయి గనులు, పరిశ్రమలు ఉన్నందున ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. పరిశ్రమల యాజమాన్యాలు సమగ్ర సర్వే నిర్వహించి కార్మికుల సంఖ్యను నివేదించాలని సూచించారు. 35 వేల పైచిలుకు కార్మికులు పనిచేసే చోట రూ.100 కోట్లతో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఒకవేళ 10 వేల మంది కార్మికులు ఉంటే 30 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈఎస్ఐ కోసం స్థలం కేటాయించాలని కోరారు. పాడి పరిశ్రమ కోసం పశుసంపదను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందన్నారు. గోవుల అక్రమ రవాణాను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నామని, రాష్ట్ర ప్రభుత్వం కూడా కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. 2019లో తెలంగాణలో బిజెపి ప్రత్యామ్నాయ శక్తిగా ఆవిర్భవిస్తుందని బండారు దత్తాత్రేయ ధీమా వ్యక్తం చేశారు. అత్యంత ప్రభావవంతుడైన ప్రధానమంత్రి నరేంద్రమోడీ చరిత్ర సృష్టించారని, ఆయన ప్రవేశపెట్టిన పథకాల పట్ల ప్రజలు ఆకర్శితులవుతున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని ఆయన సూచించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బద్దం బాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కరణం ప్రహ్లాదరావు, నాయకులు నాగారం నర్సింహులు, ప్యాట బాల్‌రెడ్డి, యు.రమేష్ కుమార్, అంతారం లలిత పలువురు నాయకులు పాల్గొన్నారు.



శనివారం వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జినుగుర్తిలో మీడియాతో మాట్లాడుతున్న కేంద్రమంత్రి దత్తాత్రేయ



శనివారం సచివాలయంలో విడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్ ఎస్పీ సింగ్

హరితహారాన్ని వేగవంతం చేయాలి

- శాఖలు తమ లక్ష్యాలను పూర్తి చేయాలి

- సిఎం ప్రత్యేకంగా దృష్టి సారించారు

- మొక్కలు నాటడాన్ని ఈ సీజన్‌లోనే ముగించాలి

- అధికారులతో సిఎస్ ఎస్పీ. సింగ్

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ.సింగ్ తెలిపారు. ప్రభుత్వంలోని వివిధ శాఖలకు కేటాయించిన లక్ష్యాలకనుగుణంగా మొక్కలను నా టాలన్నారు. హరితహారం కార్యక్రమంపై సీఎస్ శనివారం సచివాలయంలో రాష్ట్రస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ప్రత్యేకంగా సమీకిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం వర్షాకాల సీజన్ కావడంతో మొక్కల నాటడాన్ని వేగవంతం చేయాలన్నారు. వ్యవసాయశాఖకు సంబంధించిన అధికారులతో ప్రత్యేకంగా వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించారు. రైతులు పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా ప్రోత్సాహించాలన్నారు. ఎక్సైజ్‌శాఖ ద్వారా ఈత, ఖర్జూర మొక్కలు నాటడాన్ని విస్తృత్తం చేయుటకు ఆ శాఖ అధికారులను మోటివేట్ చేయాలన్నారు. మున్సిపాలిటీలలో మొక్కల పెంపకానికి సంబంధించి ప్రత్యేక వ్యూహం ఉండాలన్నారు. ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం పెంపొందించేలా పార్కులు, ల్యాండ్ స్కేపింగ్, బరియల్ గ్రౌండ్స్, రోడ్డు డివైడర్లలో మొక్కలను నాటాలని సూచించారు. అవుటర్ రింగు రోడ్డు వెంబడి ఎవెన్యూ ప్లాంటేషన్‌ను విస్తృతంగా చేపట్టాలన్నారు. ఆర్‌జీఐ ఎయిర్‌పోర్ట్ నుంచి నగరానికి వచ్చే రహదారిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. దీని కోసమై మంచి మొక్కలను ఎంపిక చేయాలన్నారు. జీహెచ్‌ఎంసీకి కేటాయించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు రెసిడెన్షియల్ అసోసియేషన్లు, స్వచ్ఛంధ సంస్థలు, సామాజిక సంస్థలను భాగస్వామ్యం చేయాలన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా ప్రణాళిలను రూపొందించుకోవాలని జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు సూచించారు. రోడ్డు భవనాల ద్వారా నేషనల్ హైవేస్, స్టేట్ హైవేస్, ఎంహెచ్ఎఐ రహదారుల వెంట మొక్కలు నాటడానికి ప్రత్యేక ప్రాధాన్యతనివ్వాలన్నారు. నీటి పారుదల, పంచాయతీరాజ్, ఆటవీలాంటి వివిధ శాఖల లక్ష్యాల మేరకు మొక్కలు నాటేలా కలెక్టర్లు ప్రత్యేకంగా సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్ సూచించారు. సమావేశంలో ఆర్థికశాఖ ముఖ్య కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఆటవీశాఖ ముఖ్య కార్యదర్శి రజత్‌కుమార్, ఆర్ అండ్ బీ ముఖ్యకార్యదర్శి సునీల్ శర్మ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధిశాఖ కార్యదర్శి నవీన్‌మిట్టల్, వ్యవసాయశాఖ కార్యదర్శి పార్థసారధి, జీహెచ్‌ఎంసీ కమిషనర్ బి.జనార్ధన్‌రెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ చిరంజీవులు, ఎక్సైజ్‌శాఖ కమిషనర్ చంద్రవదన్, పీసీసీఎఫ్ పికె.ఝూ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజాభిప్రాయాలకు విలువలు లేకుండా పోయింది: రేణుకాచౌదరి



శనివారం హైదరాబాద్‌లోని ఐఐసిటిలో రేణుకా చౌదరి నాయకత్వంలోని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీకి వినతి పత్రం సమర్పిస్తున్న కాంగ్రెస్ నేతలు

తార్నాక, ఆగస్టు 26, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రజాభిప్రాయాలకు విలువలు లేకుండా పోయిందని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటి చైర్‌పర్సన్ రేణుకా చౌదరి పేర్కొన్నారు. తార్నాకలోని ఇండియన్ ఇనిస్టీట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ(ఐఐసీటీ)లో శనివారం సంభందిత అధికారులతో కలిసి పర్యటించారు. ఐఐసీటిలో జరుగుతున్న పరిశోధనాలపై ఆమె సంభందిత శాస్త్రవెత్తలతో చర్చించారు. దేశానికి ఉపయోగపడే వివిద పరిశోధనాలపై సైంటిస్టులతో మాట్లాడి వారికి సూచనలు చేశారు. ఆమె హాజరు కానున్న సందర్భంగా వివిద ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, జేఏసీ నాయకులు ఆమెను కలిసి తమ ప్రాంత సమస్యలను వివరించారు. ముఖ్యంగా కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్ట బాధితులు, రంగారెడ్డి జిల్లాలో ఏర్పాటు కానున్న ఫార్మా కంపెనీల బాధితులు ఆమెకు వినతి పత్రాలను అందజేశారు. ఆమెకు సమస్యలపై వినతి పత్రాలను అందజేసిన వారిలో మాజీ ఎమ్మెల్యేలు కోదండారెడ్డి, మర్రిశశిధర్‌రెడ్డిలు ఉన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట ముంపు బాదితులు సమస్యలపై వినతి పత్రాలను రేణుకాచౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా రేణుకా చౌదరి, మాజీ మంత్రి మర్రిశశిధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎలాంటి ప్రాజెక్టలను రూపకల్పన చేసినా ప్రభుత్వం స్థానిక ముంపు బాదితులు, ప్రజల అభిప్రాయాలను సేకరించి మెజార్టీ ప్రజల అభిష్టాను సారంగా నిర్ణయాలు తీసుకోల్సి ఉంటుందన్నారు.అయితే ఇందుకు విరుద్దంగా కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో జరుగడంలేదన్నారు. ఈ ప్రాజెక్ట్ విషయంలో మరో సారి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి ఉమ్మడి జిల్లాలో ఏర్పాటు చేయనున్న ఫార్మకంపెనీల వల్ల తీవ్ర కాలుష్యం వెదజల్లి అది ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ఇప్పటికే ఈ ప్రాంతాల్లో ఉన్న ఫార్మసి కెంపినీల వల్ల స్థానికంగా ఉన్న పలు చెరువులు, కుంటలు కాలుష్యమయ్యాయని ఆరోపించారు. దీనీపై కోర్టు ఆదేశాలు ఇచ్చినా కనీసం వాటిని పాటించడంలేదన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామిక విధానాలు అమలు కావడంలేదన్నారు. ప్రభుత్వం తీసుకుంటున్న ఏకపక్ష నిర్ణయాల వల్ల ప్రజల పాలిట శాపంగా మారాయన్నారు. పర్యావరణ అనుమతులను పొందకుండానే ముఖ్యమైన ప్రాజెక్టుల విషయాల్లో నిర్ణయాలను ప్రభుత్వం తీసు కోవడంలో ఆంతర్యమేమిటన్నారు. ఇలాంటి విధానాలకు స్వస్తి పలికి ప్రజాభిప్రాయం మేరకు కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్ణయం తీసుకోవాలన్నారు. కాలుష్య నివారణ జేఏసీ కమిటీ చైర్మన్ జి.హన్మంత్‌గౌడ్ ఫార్మ కంపెనీలవల్ల తమ ప్రాంత ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలను ఆమెకు వివరిస్తూ వినతి ప్రతాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశిచంద్‌రెడ్డి, ప్రొఫెసర్ పురుశోత్తరెడ్డి, డిసిసి ప్రసిడెంట్ క్యామ మల్లేష్, డా. నర్సింహ్మారెడ్డి, అన్వేష్‌రెడ్డి, నాయకులు వేణుగోపాల్‌రావుతో పాటు ఐఐసీటి శాస్త్రవెత్తలు, పలువురు పాల్గొన్నారు.

కాళేశ్వరానికి ప్రజల సంపూర్ణ మద్దతు

కాంగ్రెస్‌కు కనువిప్పు కావాలి: మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్ ఆగస్టు 26, ప్రభాతవార్త: కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రజలసంపూర్ణ మద్ధతు ఉందని ఇరిగేషన్ మంత్రి హరీష్‌రావు తెలిపారు. దీనిపై చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణలో ఇది తేటతెల్లమవుతుందో న్నారు. హైదరాబాద్‌లో శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రాజెక్టులపై కుట్రలు పన్నుతున్న కాంగ్రెస్ నాయకులకు ఇప్పటికైనా కనువిప్పు కలగాలన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు ఆకుపచ్చ తెలంగాణ నిర్మాణానికి ప్రజలు ప్రభుత్వం వైపు ఉన్నారని ప్రజాభిప్రాయ సేకరణ రుజువు చేసిందన్నారు. రైతుల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తాగునీటి ప్రాజెక్టులతో పాటు సాగునీటి ప్రాజెక్టులన యుద్ధప్రాతిపదికన చేస్తున్న ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదిం చారని తెలిపారు. ప్రజాక్షేత్రం వదిలిపెట్టి గ్రీన్ ట్రిబ్యునళ్లు, కోర్టుల చుట్టూ తిరగడం మానుకోవాలని కాంగ్రెస్ నేతలకు ఆయన సలహా ఇచ్చారు. 15జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ ప్రక్రియ సజావుగా ప్రశాంతంగా ముగిసిందన్నారు. మునుపెన్నడు లేని విధంగా స్వేచ్ఛాయుత వాతావరణం కనిపించిందని చెప్పారు. గతంలో పోలవరం ప్రజాభిప్రాయ సేకరణ సంధర్భంగా పలుఅవాంఛనీయ సంఘటనలు జరిగాయని, పోలీసుల పహారాలో పబ్లిక్‌హియరింగ్ తూతూ మంత్రంగా జరిపారని ఆయన తెలిపారు. మొదటిసారి ప్రభుత్వం ప్రజాస్వామికంగా అందరి అభిప్రాయాలు నమోదు చేసిందని చెప్పారు. ఇప్పటివరకు నల్గొండ, సంగారెడ్డి, కామారెడ్డి, పెద్దపల్లి, నిర్మల్, జగిత్యాల, మెదక్, కరీంనగర్, యాదాద్రి, మేడ్చల్, నిజామాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, సిద్ధిపేట, సిరిసిల్ల జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణపూర్తయిందని ఆయన తెలిపారు.

సిఎం కెసిఆర్‌పై పొన్నాల ఫైర్

- ప్రాజెక్టులపైబహిరంగ చర్చకు రావాలని సవాల్

- కోర్టు అడ్డంకులు లేకుండా జిఓలు ఇవ్వాలి

- ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టుకు జాతీయహోదా ఎందుకు అడగడం లేదు

- కాళేశ్వరం ప్రజాభిప్రాయ సేకరణ టిఆర్ఎస్ బలప్రదర్శనా?



శనివారం మీడియాతో మాట్లాడుతున్న పొన్నాల

హైదరాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి కెసిఆర్‌పై మాజీ పిసిసి చీఫ్ పొన్నాల లక్ష్మయ్య ఫైర్ అయ్యారు. శనివారం ఆయన టిపిసి అధికార ప్రతినిధి రమ్యారావుతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఫామ్‌హౌజ్, ప్రగతిభవన్‌కు పిలిపించుకున్న నేతలతో సిఎం డబ్బా కొట్టించుకుంటున్నారని విమరి ్శంచారు. ప్రభుత్వానికి దమ్ముంటే న్యాయస్థానాలు మొట్టికాయలు వేయకుండా కోర్టు అడ్డంకులు రాకుండా జీవోలు ఇవ్వాలని సవాల్ విసిరారు. ప్రభుత్వానికి దమ్ము ధైర్యం ఉంటే ప్రాజెక్టులపై బహిరంగ చర్చకు రావాలన్నారు. సిఎం కెసిఆర్ వచ్చినా సరే, మంత్రి హరీష్‌రావు వచ్చినా సరే చర్చకు సిద్దమని ప్రకటించారు. కాళేశ్వరంపై ప్రజాభిప్రాయ సేకరణ టిఆర్ఎస్ నేతల బహిరంగ సభల మాదిరిగా మారాయని ఎద్దేవా చేశారు. సిద్ధిపేటలో కాళేశ్వరం నిర్వాసితులను పోలీసులతో బేదిరిస్తూ బాదితులను భయబ్రాంతులకు గురి చేస్తున్నారని, వారిని బలవంతంగా బయటకు వెళ్లగొడుతున్నారని విమర్శించారు. చట్టప్రకారం జరపాల్సిన ప్రజాభిప్రాయాన్ని టిఆర్ఎస్ బల ప్రదర్శనగా మారుస్తోందని విమర్శించారు. ప్రాజెక్ట కింద ముంపు బాధితులను అన్ని విధాలా ఆదుకోవడం ప్రభుత్వం కనీస ధర్మమని అన్నారు. ప్రభుత్వం తీరు చూస్తే ప్రజలకోసం ప్రాజెక్టులు కడుతున్నారా కాంట్రాక్టర్ల కోసం కడుతున్నారా అనే అనుమానం కలుగుతోందని విమర్శించారు. ప్రాజక్టుల పేరుతో ప్రభుత్వం చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. తెలంగాణలో టిఆర్ఎస్ పాలన నిరంకుశ, ఆటవిక గడీల పాలన సాగుతోంద న్నారు. 2015 నవంబరు వరకు ప్రాణహితకు జాతీయ హోదా అడిగిన కెసిఆర్ ఆ తర్వాత డిజైన్ మార్పు ఎందుకు చేశారని ప్రశ్నిం చారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టను ప్రాణహిత లేకండా, చేవెళ్లకు రాకుండా రీడిజైన్ చేశారని విమర్శించారు. సలహాలను సూచనలను పక్కన పెట్టి మల్లన్నసాగర్‌లో మైదాన ప్రాంతంలో నీటి నిలువ చేసే ప్రాజెక్టు చేపట్టి మూర్ఖంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. కంతనపల్లిని పక్కన పెట్టి, ఎస్ఆర్ఎస్‌పి ద్వారా ఆలేరు, నల్గొండలకు నీళ్లువచ్చే వాటన్నంటి పక్కన పెట్టారని విమరి ్శంచారు. ప్రాజెక్టులకు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని, ప్రజలను ముంచి ప్రాజెక్టులంటేనే వ్యతిరేకిస్తామన్నారు. ఇష్టానుసారంగా చేస్తామంటే ఊర్కోమని హెచ్చరించారు. ప్రతి రైతును ఒప్పించి గతంలో కాంగ్రెస్ ప్రాజెక్టులు నిర్మించిందని గుర్తు చేశారు. తెలంగాణ సర్కారు కూడా అలాగే వ్యవహరిం చాలని సూచించారు. కెసిఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ ప్రాంతం అన్యాయానికి ఎదురు తిరిగిన గడ్డ అని సమ్మక్క, సారక్క, చాకలి ఐలమ్మ పోరాటాల స్ఫూర్తిగా నిరంకుశత్వాన్ని ఎదుర్కొంటారని అన్నా రు. తెలంగాణ ప్రజలు 34శాతమే టిఆర్ఎస్‌కు ఓటేశారని, మిగతా 66శాతం ప్రజలు కెసిఆర్‌కు మద్దతు ఇవ్వలేదన్న విషయం గుర్తించాలని హితవు పలికారు.

యాదాద్రి పనులు శరవేగంగా పూర్తి చేయాలి

ప్రాజెక్టు డిజైన్ ఖరారు: జెన్‌కో, బిహెచ్ఇఎల్ సమీక్షలో సిఎండి ప్రభాకర్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త: యాదాద్రి మెగా పవర్ ప్లాంట్ నిర్మాణానికి అన్ని అనుమతులు వచ్చిన నేపథ్యంలో నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని తెలంగాణ జెన్‌కో, బిహెచ్ఇఎల్ నిర్ణయించాయి. 17వేల కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించతలపెట్టిన ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రభుత్వ రంగ సంస్థ బిహెచ్ఇఎల్‌కు రాష్ట్రప్రభుత్వం అప్పగించింది. ఇటీవలే యాదాద్రి పవర్‌ప్లాంట్‌కు సంబంధించి పర్యావరణ అనుమతి లభించింది. ఈ నేపథ్యంలో విద్యుత్‌సౌధలో యాదాద్రి పవర్‌ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన సమీక్షాసమావేశం జరిగింది. జెన్‌కో సిఎండి దేవులపల్లి ప్రభాకర్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బిహెచ్ఇఎల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గోపాలకృష్ణ, జిఎం మనోజ్‌షా, జెన్‌కో డైరెక్టర్ రాధాకృష్ణ, ఇడిలు లక్ష్మయ్య, అజయ్, ఎస్ఇ హనుమాన్ తదితరలు పాల్గొన్నారు. పర్యావరణ అనుమతులు ఇస్తూ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా చూపట్టాల్సిన చర్యలు, సాంకేతిక అంశాలపై చర్చించి ప్రాజెక్టు డిజైన్‌ను ఖరారు చేశారు. ప్లాంట్ నిర్మాణానికి సంబంధించిన పరిపాలన, సాంకేతిక, వ్యయానికి సంబంధించిన అంశాలపై తుది నిర్ణయం తీసుకోవాలని నిర్ణయించారు. ప్రాజెక్టును శరవేగంగా పూర్తి చేయాలని, అన్ని యూనిట్లు ఒకేసారి ప్రారంభించాలని నిర్ణయించారు. తెలంగాణ మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చేందుకు యాదాద్రి పవర్‌ప్లాంట్ అత్యంత కీలకమైనదని ప్రభాకర్‌రావు అన్నారు. గత నెల 25న ఢిల్లీలో బిహెచ్ఇఎల్, జెన్‌కో అధికారులతో ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా సమీక్ష నిర్వహించి మార్గనిర్థేశ్యం చేశారని తెలిపారు. సిఎం సూచనల మేరకు నిర్మాణ బాధ్యతలను బిహెచ్ఎల్‌కు అప్పగించామని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించడానికి రూరల్ ఎలక్ట్రిసిటీ కార్పొరేషన్(ఆర్ఇసి), పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్(పిఎఫ్‌సి) ముందుకు వచ్చాయని ప్రభాకర్‌రావు తెలిపారు. జెన్‌కో ఆధ్వర్యంలో బెల్ నిర్మిస్తున్న కొత్తగూడెం, మణుగూరు విద్యుత్ ప్లాంట్ నిర్మాణాలు కూడా వేగంగా జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ ఏడాది డిసెంబరు నాటికి కొత్తగూడెం 800మెగావాట్ల 7వ యూనిట్ అందుబాటులోకి వస్తుందని చెప్పారు. మణుగూరులో నిర్మిస్తున్న 1080 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 4యూనిట్లలో రెండు యూనిట్లు వచ్చే ఏడాది మార్చి నాటికి మరో రెండు యూనిట్లు వచ్చే ఏడాది సెప్టెంబరు నాటికి అందుబాటులోకి వస్తాయని చెప్పారు.యాదాద్రి పూర్తయ్యేనాటికి తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిలో మెరుగైన పరిస్థితి ఉంటుందని ప్రభాకర్‌రావు ఆశాభావం వ్యక్తం చేశారు. కర్ణాటకలోని కృష్ణానదీ పరివాహక ప్రాంతాల్లో వర్షాలు కురవడం శుభసూచకమని చెప్పారు. ఆల్‌మట్టితో సహా అన్ని నిండి తెలంగాణ ప్రాజెక్టులు నాగార్జునసాగర్, శ్రీశైలం, జూరాల, పులిచింతలకు నీరు వచ్చే అవకాశం ఉందని చెప్పారు.నీరు అందుబాటులోకి వచ్చిన వెంటనే విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించడానికి సన్నాహాలు చేయాలని అధికారులను ఆదేశించారు.

నేషనల్ టాలెంట్ సెర్చ్ పరీక్ష ఫలితాల్లో చరిత్ర సృష్టించిన నారాయణ

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామ్‌రెండవ దశఫలితాల్లో నారాయణ విద్యార్థులుచరిత్ర సృష్టించారు. అత్యుత్తమ ప్రతిభతో నారాయణవిద్యార్థులు అడుగడుగునా అధిపత్యం ప్రదర్శించారు. మొత్తం 23 సెలక్షన్స్ సాధించినారా యణ విజయప్రస్థానాన్ని కొనసాగించారని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డా. పి.సిందూర నారాయణ తెలిపారు. అత్యుత్తమ విద్యకు, అత్యున్నత విజయాలకు నారాయన కేరాఫ్ అడ్రస్‌గా మారిందన్నారు. దేశ వ్యాప్తంగా 10వ తరగతి చదువుతున్న విద్యార్థులను ప్రోత్సాహించేందుకు నిర్వహించే ఈ పరీక్ష రెండు దశల్లో జరుగుతుందని వివరించారు. తుది దశలో అర్హత సాధించిన విద్యార్థులకు భారత ప్రభుత్వం నుంచి స్కాలర్‌షిప్‌లు అందించడం జరుగుతుందన్నారు. స్కూల్‌స్థాయిలో ఏ పోటీ పరీక్ష నిర్వహించిన నారాయణ విద్యార్థులే మొదటి స్థానాల్లో నిలవడం అనవాయితీగా వస్తున్నదన్నారు. నేటి పోటీ ప్రపంచానికి అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. ఇలాంటి అద్భుత విజయాలు సాధించడానికి సైంటిఫిక్‌గా రూపొందించన నారాయణ విద్యార్థు లు సాధిస్తున్న నిరంతర ఘన విజయాల వెనుక నారాయణ సుపీరియర్ ప్లానింగ్, సూపర్ ేటివ్ టీచింగ్ వెన్నుదన్నుగా నిలుస్తున్నాయన్నారు. ప్రతిభావంతులైన, మేదో సంపన్నులైన విద్యార్థులను ప్రపంచా నికి అందించడమే ధ్యేయంగా సంస్థకృషి చేస్తున్నట్లు చెప్పారు. స్కూల్ విద్యకు ఆదునాతన విదానాలు జోడించి విద్యనం దిస్తున్నామన్నా రు. ఈ కారణంతోనే ఒలింపియాడ్ వంటి పరీక్షల్లో ఎప్పుడూ అగ్ర గామిగా నిలుస్తున్నామని చెప్పారు. నేటి పోటీ ప్రపంచం విసరేసవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ, నిరంతరం విజేతగా నిలిచేలా ఆత్మ విశ్వాసాన్ని విద్యా ర్థుల్లో నింపుతున్నట్లు చెప్పారు. దేశంలోనే మొదటిసారిగా ఇంటిగ్రేటేడ్ కరిక్యులమ్ ప్రవేశపెట్టి విద్యనందించడం వల్లనే ఇలాంటి అద్భుతాలు వెలువడుతున్నాయని ఆమె వివరించారు.

ఉద్యోగులు సొంతింటి కలను సాకారం చేసుకోవాలి

వెబ్‌సైట్ ప్రారంభోత్సవంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆకాంక్ష



శనివారం రాజీవ్ స్వగృహ వెబ్‌సైట్ ప్రారంభోత్సవంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, చిత్రంలో సిఎస్ ఎస్పీ సింగ్, చిత్రారామచంద్రన్, ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్,ఆగస్టు 26 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యోగులు తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ఆకాంక్షించారు.సచివాలయంలో శనివారం రాజీవ్ స్వగృహ వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా ప్రభుత్వం ఉద్యోగులకు రాజీవ్ స్వగృహ ఇండ్లను విక్రయించనుందన్నారు.ఆన్‌లైన్‌లో ఓపెన్ బుకింగ్ ద్వారా వీటి విక్రయాలు నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తమ ప్రభుత్వం ఉద్యోగుల కోసం పలు కార్యక్రమాలు చేయూతనిస్తుందన్నారు.రాష్ట్ర ఆవిర్భావం నుంచి ఉద్యోగులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు.ఉద్యోగుల సాధకబాదకాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఇంద్రకరణ్‌రెడ్డి కొనియాడారు.ఉద్యోగుల సొంతింటి కలను నిజం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో నిర్మించిన ఇండ్లను ఉద్యోగులకు అందజేయనున్నామని ఇంద్రకరణ్‌రెడ్డి వివరించారు.ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.హైదరాబాద్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతుందని,ఈ క్రమంలో ఉద్యోగులు సొంతంగా ఇంటిని కలిగి ఉండాలన్నారు.రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన ప్లాట్లను నిర్మించిందని,త్వరలోనే ఆన్‌లైన్ సేవలు అందుబాటలోకి తీసుకువస్తామన్నారు.బండ్లగూడ,పోచారంలలో మొత్తం3710 గృహాలు విక్రయానికి సిద్దంగా ఉన్నాయని ఆయన ప్రకటించారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పి సింగ్ మాట్లాడుతూ రాజీవ్ స్వగృహ ఇండ్లను ప్రభుత్వం ఉద్యోగులకు విక్రయించాలని నిర్ణయం తీసుకుందన్నారు.ప్రభుత్వం అందజేస్తున్న స్నేహపూర్వక కానుకగా అభివర్ణించారు.హైదరాబాద్ లాంటి మెట్రో నగరంలో పరిమిత వనరులున్న ఉద్యోగులు అవకాశాన్ని వినియోగం చేసుకోవాన్నారు.గృహ నిర్మాణ శాఖకు చెందిన ఇండ్లను కొనుగోలు చేయడం వల్ల భవిష్యత్తులో ఏ విధమైన వివాదాలకు తావుండదన్నారు.ఎంతో పారదర్శకంగా గృహ నిర్మాణాలను విక్రయించేందుకు గృహ నిర్మాణ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ చిత్ర రామచంద్రన్,రాజీవ్ స్వగృహ అధికారులు తీసుకున్న చర్యలను ఆయన అభినందించారు.ఎప్పుడడో నిర్మాణాలు పూర్తయిన ఇండ్ల విక్రయం జరుగకపోవడం వల్ల గృహ నిర్మాణ శాఖపై భారం పడుతుందని చిత్ర రామచంద్రన్ పేర్కొన్నారు.రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ వాటాతో కలిపి 1069 కోట్ల రూపాయలు రాజీవ్ స్వగృహపై భారం పడిందనాంనరు.ఇంకా ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ డైరెక్టర్ రాజేంద్ర నిమ్జే,హౌజింగ్ కార్పొరేషన్ సిఇ సత్యమూర్తి,మహబూబ్‌నగర్ ఎంఎల్ ఏ శ్రీనివాస్‌గౌడ్,టిఎన్‌జిఓ అధ్యక్షులు కారెం రవీందర్‌రెడ్డి,జనరల్ సెక్రటరీ రాజేందర్,గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో చేనేత కార్మికులను వదిలేసి కమిషన్లకోసం పక్క రాష్ట్రాలకు బతుకమ్మ చీరల తయారీనా?: టిడిపి మహిళా అధ్యక్షురాలు శోభారాణి

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: బతుకమ్మ కానుకగా పేదింటి ఆడపడుచులకు చీరల పంపిణీ చేస్తాం..రాష్ట్రంలో చేనేత కార్మికులకు ఉపాధి కల్పిస్తామంటూ టిఆర్ఎస్ పాలకులు, మంత్రి కేటిఆర్ చెబుతున్న మాటలు మాటలకే పరిమితమయ్యాయని మరోసారి రుజువైందని టిటిడిపి మహిళా విభాగం అధ్యక్షురాలు బండ్రు శోభారాణి అరోపించారు. చీరల పంపిణీ ద్వారా చేనేత కుటుంబాలకు ఉపాధి కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యం మంచిదైనప్పటికీ టిఆర్ఎస్ పాలకుల ఉదాసీనత, ఆర్డర్లలో జాప్యం వెరసి చేనేత కారి ్మకుల పొట్ట కొడుతున్నారనీ ఆమె విమర్శించారు. శనివారం శోభా మీడియాతో మాట్లాడుతూ బతుకమమ చీరల తయారీ ద్వారా చేనేత కుటుంబాలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యాన్ని పక్కనపెట్టి కమిషన్ల కోసం పక్కరాష్ట్రాల కాంట్రాక్టర్లకు దోచిపెట్టేందుకు సిద్దం అయ్యాయని ధ్వజమెత్తారు. బతుకమ్మ పండుగకు ముందే రాష్ట్రంలో తెల్లరేషన్ కార్డు కలిగిఉన్న 90 లక్షల మంది యువతులు, మహిళలకు చీరల పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా ప్రభుత్వం చేనేత కార్మికులకు 6నెలల ముందే ఆర్డర్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం 3నెలల ముందే ఆర్డర్లు ఇచ్చారంటే పథకం అమలుపై, చేనేత కార్మికులపై టిఆర్ఎస్ పాలకుల చిత్తశుద్ది ఎంత ఉందో అర్థమౌతుందన్నారు. అంతేకాక సిరిసిల్ల చేనేత కార్మికులకు నిర్ణీత సమయంలో చీరల తయారీ, పంపిణీ చేసే సామర్థ్యం ఉందా? అనే విషయాన్ని పట్టించుకోకుండా కేవలం సిరిసిల్ల చేనేత కార్మికులకు మా త్రమే తయారీ ఆర్డర్ ఇవ్వడం వెనుక మతలబు ఏమిటో అర్థం కావడంలేదని ఆమె పేర్కొన్నారు. మరోవైపు ఆదరాబాదరగా చీరల ఆర్డర్లనిచ్చిన ప్రభుత్వం చీరల తయారీకి అవసరమైన ప్రింటింగ్, ప్రాసెసింట్, డైయింగ్ సదుపాయాలు గురించి పట్టించుకోకుండా, ఇప్పుడు తీరా గడువు ముగింపు పేరిట రంగుల తయారీ, అద్దకాలకోసం సూరత, బీవండి, తమిళనాడుకు చెందిన కాంట్రాక్టర్లకు చీరల తయారీని అప్పగిస్తూ అసలు లక్ష్యాన్ని తూట్లు పొడుస్తున్నారనీ ఇది ఖచ్చితంగా కార్మికుల పొట్టకొట్టే చర్చేనని శోభారాణి మండిపడ్డారు.

ప్రమాదాలకు దూరంగా...

రోడ్డు ప్రమాదాల గురించి వినని రోజు లేదంటే ఆశ్చర్యం లేదు. తప్పు ఎవరిది అనేది ప్రమాదం నుంచి మనల్ని రక్షించదు. అందుకే వాహనాలు నడిపేటపుడు ఏ చిన్న పొరపాటు జరగకుండా, అశ్రద్ధకు చోటివ్వకుండా ఉండటం అత్యవసరం. అశ్రద్ధ, అజాగ్రత్త, హడావిడి వల్ల జరిగే ప్రమాదాల శాతం ఇప్పుడు ఎక్కువగానే ఉంటోంది. మరి మీరూ వాహనం నడుపుతున్నారా? అయితే డ్రైవింగ్ లైసెన్స్, సీబుక్, హెల్మెట్ లేదా సీట్‌బెల్ట్ ఇవన్నీ ఉంటే సరిపోదు. అంతకు మించిన జాగ్రత్త ఉండాలి. కొన్ని చిన్న చిన్న విషయాల్లో కూడా పెద్దగానే శ్రద్ధపెట్టాలి. అప్పుడే మీ ప్రయాణం క్షేమం, హాయి...



✦ ట్రాఫిక్ ఎక్కువైన చోట ఊరికే చికాకుపడుతూ వాహనాన్ని అటూ ఇటూ కదిలిస్తూ ఆ చికాకును కోపం రూపంలో ఎవరొకరిపై చూపించకండి. ట్రాఫిక్‌పై మండిపడేకంటే అది తప్పదు అని నిర్ణయించుకుని ముందుకుపోవడమే మంచిది. ఎందుకంటే చికాకుపడి, హడావిడిపడి అక్కడ సాధించేదేమీ ఉండదు. ఇంకాస్త ఆలస్యం కావడం తప్ప.

✦ మీరు నెమ్మదిగా వెళ్లేటపుడు వెనుక ఉన్న వాహనాలకు దారి ఇవ్వడం మంచి పద్ధతి. దీనికి చేయవలసిందల్లా మీ వాహనాన్ని పూర్తిగా ఎడమ పక్కకు నడపడమే.

✦ అవసరమైనపుడు తప్పనిసరిగా సిగ్నల్స్‌ను ఉపయోగించండి. అశ్రద్ధచేసి వెనకవచ్చే వారికి ప్రమాదం తెచ్చిపెట్టవద్దు. మీరూ ప్రమాదంలో చిక్కుకోవద్దు.

✦ పక్కనున్నవాళ్లు లేదా మీ పక్కనుంచి వెళ్లే వాహనదారుల మాటలకు అనవసరమైన ఉత్సాహానికి గురికావద్దు. వాహనం మితిమీరిన వేగంతో నడిపి ప్రమాదాల బారినపడే అవకాశం ఉంటుంది.

✦ మీ వాహనం హార్న్ అవసరమైతేనే వాడండి. అదికూడా ఇతరులకు ఇబ్బంది కలిగించేలా అదేపనిగా మోగించకుండా మధ్యలో కాస్త విరామం ఇచ్చి చిన్నగా మోగించండి.

✦ మీరు వెళ్లే దారులు ఎంత రద్దీగా ఉంటాయో మీకు అవగాహన ఉంటుంది కాబట్టి కాస్త ముందుగా బయలుదేరితే ఎలాంటి ఒత్తిడి, హడావిడి ఉండదు. కాస్త హాయిగా ప్రయాణం చేయవచ్చు.

✦ స్నేహితులతో పిచ్చాపాటి కబుర్లు చెప్పడానికి, సెల్‌ఫోనులో మాట్లాడటానికి రోడ్డు మధ్యలో వాహనాన్ని నిలపకుండా వెంటనే పక్కకు తీసుకోవాలి. ఇది ప్రమా దాలకు దూరంగా ఉంచే, ఇతరులకు ఇబ్బంది లేకుండా చేసే విధానం.

✦ ఎవరో ట్రాఫిక్ రూల్స్ పాటించడంలేదని మీ దృష్టంతా వారిని తిట్టడంపై మళ్ళిస్తే ఈలోగా మీ వాహనం అదుపు తప్పడం ఖాయం. వాహనం నడుపుతున్నంతసేపు మీ డ్రైవింగ్‌పై దృష్టిపెట్టండి.

✦ వాహనాన్ని నడుపుతున్నపుడు ప్రశాంతమైన సంగీతం వినండి. అంతే కాని ఉద్రేకపరచే సంగీతాన్ని వింటే అది మీరు అనుకోకుండా మీ వాహనం వేగాన్ని పెంచేలా చేస్తుంది. ఇది చాలా ప్రమాదకరమైన పద్ధతి కూడా.

✦ వాహనాన్ని నడుపుతున్నపుడు వీలైనంత మేరకు నిశ్శబ్దంగా ఉండటమే మంచిది.

✦ ట్రాఫిక్ స్తంభించినపుడు, ఎవరిమీదైనా మీకు బాగా కోపం వచ్చినపుడు మీ కోపం అదుపు తప్పకుండా ఉండేందుకు గట్టిగా ఊపిరి పీల్చుకోండి. ఎందుకంటే కోపంలో వారిని ఏమీ అనకపోయినా అది మీ డ్రైవింగ్‌పై ప్రభావాన్ని చూపుతుంది.

అన్నింటికి మించి డ్రైవింగ్ చేసేటపుడు ప్రశాంతమైన మనసుతో ఉంటే ఎలాంటి ప్రమాదాల బారినా పడకుండా ఉండవచ్చు. ❐

అభ్యుదయ భావాలే అభివృద్ధికి సోపానం



'రోజంతా ఆలోచించే ప్రకారమే మనిషి స్వభావం ఉంటుందన్నాడు' ఎమర్సన్. మనిషి ఆలోచనలూ, ఆదర్శాలూ వాటి ఫలితమే అతని స్వభావంగా రూపొందుతుంది. ప్రతి ఆలోచనా మిమ్మల్ని అభివృద్ధికో, పతనానికో దారిచూపుతూ ఉంటుంది. మనిషి ఎప్పుడూ తన స్వభావాన్ని తానే రూపొందించుకుంటాడు.

❂ బాధ్యతను స్వీకరించడాన్ని నేర్చుకోండి. ఇతరులతో సత్సంబంధాలను నెలకొల్పుకోండి. వాటిని కాపాడుకోండి. సమస్యలను వర్తమాన దృష్టితోనే పరిష్కరించండి. అంతేగాని గడిచిన కాలం లేదా రాబోయే కాలం పరంగా కాదు. మీరు చేసిన తీరును నిజాయితీతో అంచనా వేసుకోండి. మీ భావాలనూ తెలియజేయండి. ఇతరుల భావాలను అర్థం చేసుకోండి.

❂ మీ శక్తి సామర్థ్యాల ఆధారంగా అసాధ్యాన్ని సుసాధ్యంగా, అసంభవాన్ని సంభవంగా నేను మార్చుకోగలనన్న నిర్ణయాన్ని మీరు తీసుకోవాలి. ప్రతి పరిస్థితిలోనూ ఒక రాజనీతి దురంధరుడిగా ముందుచూపుతో సాగిపోతూ ప్రశంస విమర్శలను ఖాతరు చేయకుండా ఉండాలి. మంచి పనులను చేస్తున్నప్పుడూ దాని ఫలితాన్ని గురించి ఆలోచించడం మానాలి. నెమ్మదిగా, తొందరపాటు లేకుండా శాంతంగా ధైర్యంగా పరిపక్వ దృష్టితో ఆలోచించగల బాధ్యతాయుత వ్యక్తిగా, అన్ని విషయాలలో జాగరూకతతో మెలిగే వ్యక్తిగా తయారుకండి.

❂ మీ సామర్థ్యం పట్ల నమ్మకాన్ని పెంచుకోండి. మీ మెదడు నుండి అపజయం, భయం, క్రోధం, ఈర్ష్య, పగ మొదలైన ఆలోచనలను పారద్రోలండి. విజయం, ధైర్యం, శాంతి, ప్రేమ, సఖ్యత లాంటి సృజనాత్మక భావాలతో నింపుకోండి. ప్రతి అనుభవం ప్రతి ప్రయత్నం మీలో తెలివితేటల్ని, నేర్పరితనాన్ని విశ్వాసాన్ని పెంచుతుంది. జయం అన్నది దృఢమైన మానసిక స్థితి. అపజయం అన్నది నిరాశాజనకమైన మానసిక స్థితి.

❂ 'నేను చేయగలను' అన్నది చాలా సమర్థవంతమైన ప్రయోగం. ఆత్మవిశ్వాసం లేని కారణంగా, ఇతరుల శక్తిసామర్థ్యాలను ఎక్కువ అంచనా వేయడం వలన, తప్పువైఖరుల వలన, లేదా సులభంగా సాధించగల లక్ష్యాల వలన, సోమరితనము కారణంగా మనం వెనుక బడుతున్నాం. ఆత్మవిశ్వాసం అన్నది తెలివితేటలు కౌశల్యం నుండి రాదు. నిజానికి తెలివితేటలూ, కౌశల్యం అన్న ఆత్మవిశ్వాసం ఫలితమే.

❂ ధైర్యంలో అందరూ చేసేదానికి భిన్నంగా చేయండి. ఇతరులను అనుసరించకుండా కొత్తరకం పనులను చేపట్టింది. సహృదయంతో స్పందించండి. మీ మార్గంలో మీకు లభించే అవకాశాలను చేపట్టే కొత్త అనుభవాల్ని పొందండి. ఆ తరువాత కొత్తరంగాలలో ప్రవేశించి విజయం సాధించడం అన్నది మీ అలవాటై పోతుంది.

❂ మార్పు ప్రగతికి పునాది లాంటిది. మీ ఆలోచనలూ, భావాలూ వైఖరి మారుతున్నట్లు మీ ప్రగతి మారుతుంటుంది. మీ మనసును కొత్త భావాల వైపుకు మళ్లించగలిగితే ఎవరి ప్రమేయం లేకుండా మీరుగా భావాత్మకంగా, ఆధ్యాత్మికంగా అభివృద్ధి చెందుతూ వస్తారు. ప్రేమ, శాంతి, ఆరోగ్యం, ఆనందం, సుసంపద అనే విత్తులను నాటినప్పుడే దానికి తగిన ప్రతిఫలం మనకు లభిస్తుంది. మీరు ఏమి కావాలో మొదట్లో తెలుసుకోండి. దాన్ని గురించి ఖచ్చితమైన అభిప్రాయాన్ని కలిగి ఉండండి. ఆ తరువాత సాధించేందుకు దాని వెంట పడింది.

❂ ఇతరులతో మీరు పంచుకోదగినవిగా మీ అలవాట్లు లేదా ఆసక్తి ఉండాలి. ఆ పంచుకోదగినది క్రీడగానూ, సాంస్కృతిక విషయంగానూ, మీరు ఇతరులతో పంచుకున్నప్పుడు వారు వాటిని ప్రోత్సహిస్తారు. మీ జీవితాన్ని ఆసక్తిదాయకంగా మార్చుకోవాలను కున్నప్పుడూ మీ ఆలోచనలను గురించి మీ అభిప్రాయాలను గురించి ఇతరులు ఏమనుకుంటున్నారన్న విషయాన్ని పట్టించుకోకండి.

❂ ముందుచూపు కలవారిగా ఉండాలి. ఇతరుల యందు ఆసక్తిని కనబరచాలి. మీరు కాకుండా ఇతరులను కూడా అభిమానించాలి. ఫలితాలను గురించి ఆలోచించకుండా మీరు చేస్తున్న పనిని ఇష్టపడితే జీవితం ఆసక్తికరంగా తయారవుతుంది.

❂ జీవితం ఒక సవాలు లాంటిది. దానిని ఆనందదాయకంగా మార్పు చేసుకోవడానికి దానిని సంపూర్ణంగా ఎదుర్కోవాల్సి వస్తుంది. ప్రజల పట్ల ఆసక్తిని కనబరచి, వారి పట్ల దయా భావాన్ని కనబరచి మీరు మీ జీవితాన్ని ఆసక్తిదాయకంగా మార్పు చేసుకోవచ్చును.

❂ ఇతరులు మన తప్పులను ఎలా క్షమించాలి అనుకుంటామో అలాగే ఇతరుల తప్పులను మనం క్షమించాలి. విమర్శించడం వల్ల కలిగే భావాలు ఎలా ఉంటాయో తెలుసుకుని ఇతరులను విమర్శించే ముందు వాటిని గుర్తుపెట్టుకోవాలి. ఇతరులు నిందించడం వల్ల కలిగే బాధలను అనుభవించిన వారికి ఉంటా. ఇతరులను నిందించే ముందు వాటిని మననం చేయాలి.

❂ జీవితం బహుముఖాల సాగే ఒక అసాధారణ ఘటన. దీని ఆకృతులు ఎత్తుపల్లాలతో ఉత్సాహం మందకొడితనాలతో వ్యక్తమౌతుంటాయి. జీవితంలోని వివిధ రకాల దశలను అనుభవించటం ఎవరికైనా ఒక అనుభవం వంటిది. విలువలు, క్రమశిక్షణ, క్రమబద్ధమైన జీవన విధానం నిలబెట్టటం వీటన్నిటిని మించి ప్రతివారిపట్ల సహనంతో ఉండాలి.

❂ మీ అభిరుచుల పరిధిని విస్తృతం చేసుకోండి. చదవడం, సంభాషణలలో పాల్గొనడం, వినడం ద్వారా మీ మెదడును విస్తరింపజేసుకోండి. నిజాయితీతో ఉండండి.

❂ వాస్తవాన్ని ఎదుర్కొనండి. ముఖ్యమైన అంశంపై మనస్సును కేంద్రీకరించండి. అవసరం లేని వాటిని గురించి కంగారుపడకండి. ఇంతేనా అని తక్కువ అంచనా వేయకండి. మిమ్మల్ని ఇబ్బంది పెట్టేంతటి గంభీరమైన సమస్య అయినప్పుడు దానిని గురించి గంభీరంగా ఆలోచించడం మంచిది.

❂ ఎలాంటి పక్షపాత భావం లేకుండా మీ మనసును శుభ్రంగా ఉంచుకోండి.

మీ పరిష్కారం అతి ఉత్తమమైన పరిష్కారం కావలసిన అవసరం లేదు. నిశ్చయాత్మకమైన దృష్టిని కేంద్రీకరించండి. ఒప్పుకున్న అంశాలను నొక్కి చెబుతూ, ఉన్న అభిప్రాయ బేధాలను తెలుసుకోండి.

❂ ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకుండా భగవంతు డిపై నమ్మకం పెంచుకోండి. దానివల్ల కావలసినంత ధైర్యం, ఆత్మవిశ్వాసం లభిస్తుంది. అది పరిష్కారమార్గం వైపు మిమ్మల్ని తీసుకు వెళ్లగలదు. అన్ని సమస్యలనూ పరిష్కరించ గలనని మీరు నమ్మగలిగితే మీరు వాటిని తప్పక పరిష్కరించుకోగలరు. ❐

పిల్లల్లో ఉద్వేగాలు



పిల్లలు పుట్టినపుడు ఉత్తేజము మాత్రమే ఉంటుంది. అలాగే పిల్లలు పుట్టినపుడు వాళ్లలో సామాన్యఉద్రిక్తత కనబడుతుంది. కాని కొంతకాలం పోయిన తర్వాత ఉద్వేగాలు ఒక నమూనాను అనుసరించడం, మనం గమనించవచ్చు. మొదటి సంవత్సరంలోనే ఉద్వేగాత్మక అభివ్యంజనము విశదంగాను, స్పష్టంగాను ఉంటుంది. కాబట్టి పసిబిడ్డ ఆలోచనలు, భావాలు మనకు అర్థమవటం జరుగుతుంది. 5సంవత్సరాలకు సిగ్గు, వ్యాకులత, భయం, విసుగు, ఆశాభంగము, కోపము, ఈర్ష్య, దుఃఖం, అసూయ, నమ్మకం, ఉత్తేజం, ఆనందం, సంతోషం, ఉల్లాసం, పిల్లలు, పెద్దల పట్ల ప్రేమ మొదలైనవి కనపరచటం జరుగుతుంది. పుట్టుక నుంచి అంతస్రావగ్రంథులు చురుకుగా లేనందువల్ల ఉద్వేగ ప్రతిస్పందనలు మొదట్లో అలా సౌమ్యంగా ఉండి రాను రాను గ్రంథులు చురుకుగా పనిచేసే కొద్దీ ఉద్వేగము తీవ్రమవుతుంది. చిన్న పిల్లలకు ఏ వస్తువు చూసినా భయం ఉండదు. చీకటిని చూసినా, ఎత్తయినా స్థలాల మీద ఉన్నా పిల్లలకు భయం ఉండదు క్రమక్రమంగా జ్ఞానేంద్రియ, చలన సామర్థ్యాల పరిపక్వత వ్యక్తమవుతుంది. ❐

కానుక

★ ఆలుబుఖారా గుజ్జును ముఖంపై పూత లాగా పూయడంతో ముఖకాంతి పెరుగుతుంది. అలాగే కళ్లకింది నల్లటి చారలు ఉంటే వాటిపై ఈగుజ్జును రాస్తే నల్లటి చారలు మటుమాయం అవుతాయి.

ఆలుబుఖారాలను డయాబెటీస్ ఉన్నవారు కూడా తీసుకోవచ్చని, ఇందులో క్యాలరీలు తక్కువ మోతాదులో ఉంటాయట. కిడ్నీ వ్యాధితో బాధపడేవారికి ఆలుబుఖారాను తీసుకుంటే వారి కిడ్నీపై తీవ్రమైన ప్రభావం చూపిస్తుందని, దీంతో మూత్ర విసర్జన చేయడం వంటి ఇబ్బందులు తలెత్తుతాయని వైద్యులు తెలిపారు. ❐

బచ్చలి పొంగలి



కావలసినవి

బియ్యం- 200గ్రా, పెసరపప్పు-50గ్రా.
బచ్చలికూర-రెండు కట్టలు, పచ్చిమిరపకాయలు-8
ఉల్లిపాయలు-3, టమాటాలు-3, పచ్చివంకాయలు-3
అల్లం-అర అంగుళం ముక్క, గరం మసాలా పొడి-అర టీస్పూన్
నెయ్యి-మూడు టేబుల్ స్పూన్స్, జీలకర్ర-ఒక టేబుల్ స్పూన్
జీడిపప్పు ముక్కలు-రెండు టేబుల్‌స్పూన్స్, కరివేపాకు-కొద్దిగా

తయారుచేసే విధానం

స్టవ్‌మీద వెడల్పు గల బాణలి పెట్టి వేడి అయ్యాక బియ్యం, తర్వాత పెసరపప్పు విడివిడిగా వేయించి(నూనెవేయకుండా) పెట్టుకోవాలి. ఉల్లిపాయలు, టమాటాలు, వంకాయ సన్నగా ముక్కలు తరగాలి. పచ్చిమిరపకాయలు నిలువుగా రెండు ముక్కలుగా తరగాలి. బచ్చలికూర వీలయినంత సన్నగా తరగాలి. వెడల్పు గల బాణలిలోగానీ, ప్రెషర్ పాన్‌లో గానీ, స్టవ్‌మీద పెట్టి వేడెక్కిన తర్వాత నూనె పోసి వరుసగా పచ్చిమిరపకాయలు, ఉల్లిపాయలు, వంకాయలు వేసి వేయించాలి. దాంట్లో టమాటాలు ముక్కలుగా తరిగి వేయాలి. మెత్తగా ఉడికిన తర్వాత బచ్చలికూర వేసి వేయించాలి. దాంట్లోనే అల్లం ముక్కలు, మసాలాపొడి ఉప్పు వేసి 4 లేక 5 కప్పుల నీరు పోయాలి. నీరు కాగిన తరువాత వెంటనే బియ్యం, పెసరపప్పు కలిపి ప్రెషర్ కుక్కర్ పాత్రలో పోయాలి. ఆ పాత్రను ప్రెషర్ కుక్కర్‌లో పెట్టి పదినిమిషాల సేపు ఉడకపెట్టాలి. ఉడికిన తర్వాత వేయించిన జీలకర్ర, జీడిపప్పు, కరివేపాకు వేసి కలపాలి. మిగిలిన నెయ్యిని వేడిచేసి అన్నంలో పోసి కలిపి వేడిగా వడ్డించాలి. ❐

మెప్పు పొందే వస్త్రధారణ

దుస్తులు ఖరీదుకన్నా వాటి వెరైటీ, అవి సరిగా సరిపోయినట్లు ఉన్నాయో లేదో అనే దానిమీద మీ అందం ఆకర్షణ ఆధారపడుతుంది. దుస్తులు నలుగురు మెచ్చుకునేలా ధరించడం ఒక కళ. నాలుగైదు రకాల డ్రస్‌లలో అందరిని మెప్పించవచ్చు. నలుగురిని మెచ్చే వస్త్రధారణ ఏవిధంగా ఉంటుందో తెలుసుకుందాం.

ఒక చీరకు ఒక మ్యాచింగ్ బ్లౌజ్ అనే పద్ధతి వల్ల వెరైటీ కోల్పోతున్నారు.

చీరలను ఎప్పుడూ ఒకేవిధంగా కట్టరాదు.

చీరెను ఒక్కొక్కసారి ఒక్కొక్క పద్ధతిలో కట్టడం వల్ల ఒకే చీరను ధరించినా ఆ విషయం ఇతరులకు తెలియదు.

పమిటను ఎడమ నుండి కుడికి మార్చడం తలమీదకు పమిట చెంగును తేవడం వంటి విధానాలను నేర్చుకోవచ్చు.

పంజాబీ డ్రస్ ధరించే అలవాటు కలవారు ఒక కమీజ్ సరిపోయేలా రెండు మూడు సల్వార్ రంగులు ఎంచుకోవచ్చు.

కొన్ని రంగులు ఏ ఇతర రంగుకైనా మ్యాచ్ అవుతాయి. అటువంటి రంగులను కొని వాటితో పాటు వివిధ రంగులు పట్టాలను కొనుక్కుంటే ఎంతో వెరైటీ కనిపిస్తుంది.

మనదేశంలో ఉన్న డ్రస్ వెరైటీ మరెక్కడా ఉండదు. కనిపించదు. ఎంబ్రాయిడర్, మిర్రర్ ఎంబ్రాయిడర్, రాజస్థానీ ప్రింట్, గుజరాతీ అద్దకాలు ఆయా చీరలను ఎగ్జిబిషన్ లేదా ప్రత్యేక కౌంటర్ల ద్వారా అమ్మకాలు జరిపినప్పుడు కొనుక్కోవాలి. ఈ దుస్తులలో వెరైటీ కన్పిస్తుంది.

పార్టీలకు ఫంక్షన్లకు వెళ్లినప్పుడు కంచి పట్టుచీరెలు ధరిస్తే అందంగా వెరైటీగా ఉంటుంది.

చీరలను వెతికి వెతికి కొనుక్కోగలిగితే వెరైటీ ఉంటుంది.

తక్కువ సంఖ్య చీరలను కొన్నా వెరైటీ మెయిన్‌టెయిన్ చేయవచ్చు. చీరలను కొనేటప్పుడు ఎవరికివారు తమ శరీరఛాయ ఒంపుసొంపులు బట్టి నిర్ణయించుకోవాలి.

ఏ తరహా చీరలు కొనాలి ఏ రంగు చీరలు కావాలన్నది ఎవరికి వారే నిర్ణయించుకోవాలి.

ఇతరులు కట్టుకున్నప్పుడు అందంగా కనిపించాయని ఆ రంగు ఆ వెరైటీ చీరనే కావాలని కొనుక్కునేవారు ఆ చీర తమ శరీర ఛాయకు సరిపోతుందా అనే విషయం నిర్ణయించుకుని చీరను ఖరీదు చేయాలి. ❐



భయభక్తులతో సేవ చేద్దాం

అంతర్వాణి

ఒక యువకుడు ఒక దైవజనుడిని ఈవిధంగా ప్రశ్నించాడు...'అయ్యా! నిజమైన దేవుడిని సేవిస్తున్న క్రైస్తవులు ఎందుకని ఎప్పుడూ ఏదో కోల్పోయినట్లుగా కనిపిస్తుంటారు. జీవంగల దేవుడిని ఆరాధిస్తున్నా, వారిలో ఆ సంతోషం కనిపించదు. చిన్నచిన్న విషయాలకే కలతచెంది, ఉక్కిరిబిక్కిరైపోతుంటారు. ప్రపంచంలో ఉన్న దారిద్ర్యత అంతా వీరివద్దే ఉన్నట్లుగా కనిపిస్తారు. ఎందుకని?' అందుకు ఆ సేవకుడి నుంచి ఎలాంటి సమాధానం లేదు. మౌనంగా మిన్నకుండిపోయాడు. దేవుడిని విశ్వసిస్తే అంతా ఆనందమే, పట్టింది బంగారం కావాలి, చేసేపని సవ్యంగా అయి పోవాలి, పిల్లలు, ఆరోగ్యం..అన్ని ఆశీర్వాదకరంగా సాగిపోవాలి. అప్పుడే దేవుడు ఉన్నట్లుగా నమ్ముతారు. కష్టం ఏమాత్రం రాకూడదు. వస్తే, దేవుడు లేడని అర్థం. అనేకుల క్రైస్తవుల్లో ఉండే భావన ఇదే కదా! అంతేతప్ప ప్రభువు కోసం కుటుంబాన్ని, డబ్బు త్యజించాలనే భావన కలుగదు. దేవాదిదేవుడు మనకోసం పరలోకాన్ని, తండ్రితో ఉండే సహవాసాన్ని వదిలేసి, వచ్చాడు.

'క్రీస్తుయేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి. ఆయన దేవుని స్వరూపము కలిగినవాడైయుండి, దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచుకొనలేదుగాని మనుష్యుల పోలికగా పుట్టి, దాసుని స్వరూపమును ధరించుకొని, తన్నుతానే రిక్తునిగా చేసికొనెను. మరియు, ఆయన ఆకారమందు మనుష్యుడుగా కనబడి, మరణము, పొందునంతగా, అనగా సిలువమరణము పొందునంతగా విధేయత చూపినవాడై, తన్నుతాను తగ్గించుకొనెను' (ఫిలి 2:5-9). నేడు మనం ఇంత హాయిగా పరిశుద్ధగ్రంథాన్ని చదువుతున్నామంటే, మందిరంలో స్వేచ్ఛగా దేవుడిని ఆరాధిస్తున్నాం అంటే దీనివెనుక అనేకుల ప్రాణత్యాగం ఉందనేది వాస్తవం. వారు విశ్వసించిన ప్రభువు కోసం బంధుమిత్రువులను, ఉద్యోగాలను, ఆస్తులను స్వల్పంగా భావించారు. వాటిని వదిలేసి, స్వచ్ఛందంగా ప్రభువు స్వరాన్ని విని, ఆయన మాటకు లోబడి, పరిచర్య చేశారు. విలియంకెరీ, సాధుసుందర్‌సింగ్, భక్తసింగ్, జాన్‌వెస్లీ, డి.ఎల్.మూడీ వంటి మహనీయులు విశ్వవ్యాప్తంగా సంచరించి, దేవుడి సేవను చేశారు. ఏమాత్రం మనుష్యులపై ఆధారపడకుండా, దేవుడిపై ఆధారపడి, అద్భుతమైన సేవను చేసారు. ఆ పరిచర్య సువాసనలు కోట్లాది మంది హృదయాలను కదిలించి, దేవుడిని వెంబడించేలా చేసింది. వారి ప్రార్థనాజీవితం, పరిశుద్ధత, యథార్థమైన మనసుతో చేసిన ఫలాన్ని మనం అనుభవిస్తున్నాం. కానీ మనం మాత్రం ఆ సుఖాలను అనుభవిస్తూ, ఏమాత్రం భారం లేకుండా, ఆ పెద్దల సేవ ద్వారా దేవుడు ఇచ్చిన ఆస్తుల కోసం, పరిచర్య కోసం పోటీలుపడుతున్నాం, ఒకరిపై ఒకరు కోర్టులు, పోలీస్టేషన్‌లో కేసులను వేసుకుని, క్రైస్తవ్యాన్ని నడివీధుల్లో నలిపేస్తున్నాం. దేవుడి మనసును గాయపరుస్తున్నాం. కొందరు డబ్బుకోసం, మరికొందరు పదవులకోసం పోటీపడుతున్నారు.

దేవుడి సంఘంపై ఏమాత్రం అనురాగం, భారం, ఆసక్తి లేకుండా, తమ స్వార్థం కోసం ప్రాకులాడు తున్నారు.

ఇలాగే జీవిస్తుంటే..మనం దేవుడి ఉగ్రత నుంచి ఏవిధంగా తప్పించు కోగలం? ***'అటువలె క్రీస్తు కూడా సంఘమును ప్రేమించి, అది కళంకమైనను ముడతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదకస్నానము చేత దానిని పవిత్రపరచి, పరిశుద్ధపరచుటకై దానికొరకు తన్నుతాను అప్పగించుకొనెను' (ఎఫె 5:27).*** సంఘం పరిశుద్ధంగా ఉండేందుకు ప్రభువు తన ప్రాణాన్ని ఇచ్చాడు. ఇలాంటి సంఘం పవిత్రతు కాపాడాల్సిన బాధ్యత మనపైన లేదా? ప్రభువుకు మహిమకరంగా సంఘాన్ని తీర్చిదిద్దాల్సిన అవసరం లేదా? కాబట్టి ఇప్పటికైనా మించిపోయింది లేదు. ప్రభువు దయగల దేవుడు, క్షమించేందుకు సిద్ధమనసు గలవాడు కనుక, ఆయన చెంతకు చేరి, స్వార్థం, సంకుచితం, ధనాపేక్ష వంటి మనసును వదిలేసి, ప్రభువుకు ప్రీతికరంగా పరిచర్యను చేద్దాం. దేవుడు అట్టి కృపను మనకు అనుగ్రహించునుగాక.

- పి.వాణీపుష్ప

వార్తా ఫలం

మేషం: జాయింటు విడిపోవుట, రుణాలతో సంచారం. వృత్తివ్యాపారాల్లో ధనలాభాలను పొందుతారు. వాహనమరమ్మత్తులు చేస్తారు. విశాల హృదయంతో వ్యవహరిస్తారు. అందరిపట్ల సమన్యాయాన్ని కనబరుస్తారు.

వృషభం: మనోధైర్యం, తీర్థ యాత్రలు, కుటుంబ సౌఖ్యాలు. ధార్మిక చింతనతో రోజంగా గడుపుతారు. వ్యాపార రంగంలోని వారికి అనుకూలం. కొనుగోళ్లను సాగిస్తారు. జీవితభాగస్వామితో కీలక విషయాలపై చర్చలు సాగిస్తారు.

మిథునం: భోజన సౌఖ్యం, ఆరోగ్యం బాగుంటుంది. విశేషధనలాభాలకు అవకాశం. క్రీడాకారులు మంచి ఫలితాలను సాధించగలుగుతారు. దీక్షా కార్యక్రమాలు చేపడతారు. వ్యాపారపరంగా తీసుకునే నిర్ణయాలు ఫలిస్తాయి.

కర్కాటకం: ఉద్యోగ భంగం, సామాన్య సంతోషాలను అనుభవిస్తారు. వృత్తివ్యాపారాల్లో ధనలాభాలను పొందుతారు. మీ అభిప్రాయాలతో పెద్దలు కూడా ఏకీభవిస్తారు. సంతాన విషయమై శ్రద్ధను కనబరుస్తారు.

సింహం: చంచలత్వం, జాయింటు సమస్యలు. వాహన యోగం, ప్రమోషన్స్‌కు అవకాశం. సొంత నిర్ణయాలను తీసుకుంటారు. దారి, తెన్నూ లేని వ్యవహారాలను ఒక గాడిలో పెట్టడానికిగాను చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కన్య: రుణాల బాధ, సామాజిక సంఘర్షణలు. వినోద కార్యక్రమాలకు, విలాసాలకు ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు, ఖర్చులు ఆలోచింప చేస్తాయి. ఆరోగ్యానికి ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు.

తుల: వృత్తియందు ధనవృద్ధి, రుణాలు తీర్చుట. నూతన రంగంలోని వారితోటి పరిచయాలు ఏర్పడతాయి. మానసిక ఒత్తిడికి దూరంగా ఉండగలుగుతారు. ఉత్తర ప్రత్యుత్తరాలను సాగిస్తారు.

వృశ్చికం: గౌరవం, అధికారుల ఒత్తిడి, శత్రువులపై విజయాన్ని పొందుతారు. వృత్తివ్యాపారాల్లో ధనలాభాలను పొందుతారు. శుభవార్తా శ్రవణం చేస్తారు. సలహాలు, సూచనలు ఇచ్చేవారు అధికంగా ఉంటారు. నిందారోపణలకు గురి చేస్తున్న వారిని గుర్తిస్తారు.

ధనుస్సు: సామాన్య ధన లాభాలు, వ్యవహారంలో విజయాన్ని పొందుతారు. మనోల్లాసములు. పార్ట్‌టైం జాబ్‌వర్క్‌లను సంపాదించుకోగలుగుతారు. ఆశించిన రుణాలను అందుకోగలుగుతారు. ప్రతి విషయాన్ని స్ఫూర్తిగా తీసుకుంటారు.

మకరం: దారిద్ర్య బాధలకు అవకాశం. రుణాలు చేస్తారు. అధికార సందర్శనాలు చేస్తారు. రచనా వ్యాసంగాలను సాగిస్తారు. గృహాలంకరణలకు ప్రాముఖ్యతనిస్తారు. ఉపయుక్త మైన ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

కుంభం: వ్యాపారంలో రుణాలు చేయాల్సి రావచ్చు. వృత్తి ఉద్యోగాల్లో వ్యతిరేకతలకు అవకాశం. ఆహార నియమాలను పాటించడం చెప్పదగినది. ప్రయాణాలు లాభిస్తాయి. ఆర్థికస్థితి మెరుగ్గా ఉంటుంది.

మీనం: అప్పులు తీరతాయి. వ్యాపారంలో తగిన జాగ్రత్తలు పాటించడం మంచిది. అనాలోచిత నిర్ణయాలను తీసుకుంటారు. తొందరపాటు దుడుకుతనం కలిగి ఉంటారు. చెల్లింపుల విషయమై ఎక్కువగా ఆలోచిస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



కల్యాణ్‌రామ్‌కు జోడీగా

కల్యాణ్‌రామ్ కొత్త దర్శకుడు ఉపేంద్ర మాధవ్ దర్శకత్వంలో ఎమ్మెల్యే (మంచి లక్షణాలున్న అబ్బాయి) అనే సినిమాతోపాటు జయేంద్ర దర శకత్వంలో మరో మూవీ చేస్తున్నారు..ఎంఎల్ఎ చిత్రంలో కాజల్




హీరోయిన్‌గా నటిస్తుండగా, జయేంద్ర దర్శకత్వంలో వస్తున్న సినిమా మిల్కీబ్యూటీ తమన్నా హీరోయిన్‌గా ఫైనలైజ్ చేశారు..సాధారణంగా కల్యాణ్‌రామ్ సినిమాల్లో ఎక్కువ మంది హీరో యిన్లు కొత్తవాళ్లే . ఇపుడు ఆయ న స్ట్రాటజీ మార్చి టాప్ హీరోయిన్లతోసినిమా చేస్తున్నారు.. ఈస్ట్‌కోస్ట్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో నిర్మిస్తున్న ఈమూవీలో తమన్నా సెప్టెంబర్ నుంచి షూటింగ్‌లో జాయిన్ అవ్వనున్నారు.

‘శరభ’ ఫస్ట్‌లుక్, పోస్టర్ విడుదల



అకాష్‌కుమార్, మిస్టిచక్రవర్తి హీరో హీరోయిన్లుగా జయప్రద ప్రధానపాత్రలో రూపొందుతున్నచిత్రం ‘శరభ’. ఎస్.నరసింహా రావు దర్శకుడు. అశ్వనికుమార్ సహదేవ్ నిర్మా. ఈచిత్రం ఫస్ట్‌లుక్, మోషన్ పోస్టర్‌నుమెగాస్టార్ చిరంజీవి విడుదల చేశారు.. ఈసందర ్భంగా ఆయన మాట్లాడారు.. జయప్రద తనను కలిసిన సందర్భంలో ఈ శరభ సినిమాకు సంబంధించిన కొన ఇన క్లిపి ్పంగ్స్‌నుచూశానని అన్నారు.. తనకు బాగా నచ్చాయని పేర్కొన్నారు . జయప్రద, కాష్ నటన అద్భుతంగా ఉందన్నారు.. డైరెక్టర్‌నరసింహారావు ఆషామాషీగా తెరకెక్కించటం లేదని అన్నారు.. ఇదొక సోషల్ ఫాంటసీ చిత్రమని , దేవుడు, దెయ్యం, మనిషి మధ్య జరిగే కథ అన్నారు.. తను చేసిన జగదేకవీరుడు అతిలోక సుందరి మూవీలా ఉంటుం దన్నారు.. జయప్రద నటనచూసి ఎగ్జయిట్ అయ్యానని చిరంజీవి పేర్కొన్నారు.. ఈ సినిమా పెద్ద హిట్‌అవుతుందని నమ్మకంగా చెప్పగలను అని అన్నారు. జయప్రద మాట్లాడుతూ, శరభ చిత్రం కంటే ముందుక తనకు చాలా తెలుగు సినిమాల్లో అవకాశాలు వచ్చినా మంచి ఫెర్ఫామెన్స్ ఉన్న రోల్స్‌నుచేయాలని వెయిట్ చేశానని తెలిపారు..అలాంటి సమయంలో దర్శకుడు శరభ కథతో తన వద్దకు వచ్చారని అన్నారు.. హైటెక్నికల్ వాల్యూస్‌తో కూడని సోషియో ఫాంటసీ చిత్రం అన్నారు. ఆకాష్‌కు ఈచిత్రం మంచి బ్రేక్‌అవుతుందన్నారు.. దర్శకుడుఎస్. నరసింహరావు మాట్లాడుతూ, తండ్రి సెంటిమెంట్‌తోపాటు నరసింహస్వామి దైవబలం కూడ ఈ సినిమాలో ఉంటుందని అన్నారు.. కార్యక్రమంలో సురేష్ కపాడియా, హీరో ఆకాష్‌కుమార్,తదితరులు మాట్లాడారు..





అనుకున్న విధంగానే

ఎన్టీఆర్ నటిస్తున్న ‘జైలవకుశ’ ప్రచార కార్యక్రమాలు ఊపందుకునానయి.. ఇప్పటికే జై, లవ పాత్రలను రివీల్ చేస్తూ చిత్రం యూనిట్ టీజర్లను విడుదల చేసింది.. టీజర్లకు వస్తున్న స్పందన చూస్తుంటే ఎన్టీఆర్‌కు మరో భారీ హిట్ ఖాయంగా కన్పిస్తోందని అంటున్నారు.. వినాయకచవితి సందర్భంగా పండుగ రోజున లవ టీజర్‌ను విడుదల చేశారు.. ఆడియన్స్‌నుంచి ఈ టీజర్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోందని యూనిట్ చెబుతోంది.. ఇప్పటికే ఈటీజర్‌కు 6 మిలియన్ వ్యూస్ లభించాయి. ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.. కుశ లుక్‌ని కూడ విడుదల చేశారు.. ఎన్టీఆర్ ఈచిత్రంలో త్రిపాత్రాభినయం చేస్తుండటంతో ఇంతటి క్రేజ్ ఏర్పడింది.. ఈచిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.

రొమేనియాలో పాట చిత్రీకరణ

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, ఎఆర్ మురుగదాస్ కాంబినేషన్‌లో ఠాగూర్ మధు సమర్పణలో ఎన్‌విఆర్‌సినిమా ఎల్‌ఎల్‌పి , రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై ఎన్‌వి ప్రసాద్ నిర్మిస్తున్న భారీ చిత్రం ‘స్పైడర్’. ఈచిత్రానికి సంబంధించిన బ్యా లెన్స్ ఉన్న పాట చిత్రీకరణ రొమేని యాలో ఆగస్టు 25న ప్రారంభ మైంది.. ఆగస్టు 31 వరకు ఈపాత్ర చిత్రీకరణ జరుగుతుంది.. దీంతో మొత్తం షూటింగ్ పార్ట్ పూర్తవుతుంది.. తెలుగు, తమిళ భాషల్లో ఏకకాలంలో రూపొందుతున్న ఈచిత్రాన్ని దసరా కానుకగా సెప్టెంబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. సూపర్‌స్టార్ మహేష్‌బాబు , రకుల ్ప్రీత్‌సింగ్, ఎస్‌జెసూర్య తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈచిత్రానికి సంగీతం హేరిస్ జయరాజ్, సినిమాటోగ్రఫీ: సంతోష్ శివన్ పనిచేస్తున్నారు.

యాక్షన్ సన్నివేశాల్లో



స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్, అనుఇమ్మా న్యుయేల్ జంటగా వక్కంతం వంశీ దర్శకుడిగా పరిచయం అవుతూ తెరకెక్కుతున్న చిత్రం ‘నా పేరు సూర్య–నా ఇల్లు ఇండియా’. కె.నాగబాబు సమర్పణలో , రామలక్ష్మీ సినీ క్రియేషన్స్ బ్యానర్‌లో శిరీష్ శ్రీధర్ నిర్మాతగా, బన్నీ వాసు సహ నిర్మాతగా ఈచిత్రం నిర్మిస్తున్నారు.. ఈచిత్రంలో యాక్షన్ కింగ్ అర్జున్, శరత్‌కుమార్‌లు ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు.. నా పేరు సూర్య– నా ఇల్లు ఇండియా చిత్రం షూటింగ్ రామోజీ ఫిల్మ్‌సిటీలో ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్స్ రామ్‌లక్ష్మణ్‌ల సారథ్యంలో యాక్షన్ సన్నివేశాల చిత్రీకరణ జరుపుకుంటోంది.. ఈసినిమాను వచ్చే ఏడాది ఏప్రిల్27న విడుదల చేయనునానరు.. బాలీవుడ్ సంగీత ద్వయం విశాల్–శేఖర్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్మాత శిరీషా శ్రీధర్ మాట్లాడుతూ, స్టైలిష్‌స్టార అల్లు అర్జున్ నటిస్తున్న ఈచిత్రం ప్రస్తుతం రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోందన్నారు.. అత్యంత భారీ తారాగాణం, సాంకేతిక నిపుణులతో చిత్రాన్ని ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా చిత్రీకరిస్తున్నామని అన్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసి 2018 ఏప్రిల్ 27న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నామన్నారు..

హిట్‌పెయిర్‌పై భాష్యం

ఓసారి ఓ హీరోతో నటించిన తర్వాత ఈచిత్రం హిట్టయితే తదుపరి చిత్రంలో కూడ ఆయా హీరోలతోనే చేసినందువల్ల ఆ హీరో ప్లస్‌లు, మైనస్‌లపై హీరోయిన్లకు, హీరోయిన్ల గురించి ఆయా హీరోలకు మంచి అండర్‌స్టాండింగ్ ఉంటుందని సమంత అంటోంది.. ఏ సీన్‌లో ఏ హీరో ఎలా నటిస్తాడనేది ముందుగానే ఓ అంచనా ఉండటంతో ఆయా హీరోయిన్లు దాన్ని సులువుగా అర్థం చేసుకుని ఆ హీరోలకు తగిన విధంగా టైమింగ్, యాక్టింగ్‌ను మార్చుకునే సౌలభ్యం తమకు కూడ ఉంటుందని, దాన్ని దృష్టిలో పెట్టుకునే ఆడియన్స్ కూడ హిట్ పెయిర్ అంటే ఆసక్తి చూపుతారని , అది అభిమానులకే కాఉద, తమకు కూడ ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని చెబుతోంది. తాను నాగచైతన్య, మహేష్‌బాబు, ఎన్టీఆర్‌లతో ఎక్కువసార్లు జోడీ కట్టినందువల్ల వారి యాక్టింగ్ స్కిల్స్ తనకు తెలుసు కాబట్టి వారి సరసన నటించటం ఎంతో ఈజీగా అన్పిస్తుందని పేర్కొంది..

నూతన ప్రయత్నమే

‘మేడ మీద అబ్బాయి’ ట్రైలర్ వేడుకలో అల్లరి నరేష్

అల్లరి నరేష్ కథానాయకుడుగా చేస్తున్న తాజా చిత్రం ‘మేడ మీద అబ్బాయి’. జాహ్నవి ఫిల్మ్స్ పతాకంపై బొప్పన చంద్రశేఖర్ నిర్మిస్తున్న ఈచిత్రం ట్రైలర్‌ను హైదరాబాద్‌లో హీరో అల్లరి నరేష్ విడుదల చేశారు..ఈసందర ్భంగా ఆయన మాట్లాడారు.. ఈ మధ్య మీ సినిమాలు మూస ధోరణిలో ఉంటున్నాయి.. కొంచెం కొత్తగతా ప్రయత్నించండి..అని చాలా మంది చాలా రోజులుగా అడుగుతున్నారు.. కొత్త ఏం చేయాలిర్ఘు ఎలా చేయాలి? అని నేను ఆలోచిస్తూనేఉన్నాను.. అలా ఆలోచించి కొత్తగా చేసిన ప్రయత్నమే ఈచిత్ర మన్నారు.. మీలో మరో నటుడున్నారు.. ఆ నటుడుని బయటకు తీసుకురావాలి మీలో ఉన్న ఆ నటన అంటే నాకు చాలా ఇష్టం నేను , గమ్యం చిత్రాల తరహాలో సీరియస్‌గా సినిమా చేద్దాం అని ‘కెవ్వుకేక ’ సమయంలో నిర్మాత బొప్పన చంద్రశేఖర్ అన్నారని ఆయన పేర్కొన్నారు.. మలయాలంలో ఈచిత్రాన్ని నివీస్ పాల్‌చేశాడు.. అతని బాడీ లాంగ్వేజ్‌ని అనుకరించకుండా నా పంథాలో చేసిన చిత్రమిదని అన్నారు. సెప్టెంబర్ 8న విడుదల చేయనున్నామని పేర్కొన్నారు.. నిర్మాత బొప్పన చంద్రశేఖర్‌మాట్లాడుతూ, అల్లరి నరేష్ నటించిన అల్లరి, ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో .. ఈనాలుగు చిత్రలు కలిస్తే ఎలా ఉంటుందో మా ‘మేడ మీద అబ్బాయి’ చిత్రం ఆ స్థాయిలో ఉంటుం దన్నారు.. కార్యక్రమంలో హైపర్ ఆది, గేయరచయిత విజయ్‌కుమార్, ఎగ్జిక్యూటివ్ నిర్మాత ఎంఎస్ కుమార్, సీతారామరాజు తదితరులు పాల్గొన్నారు.





లవ్, హారర్‌గా ‘వలపు సౌధం’

సాయికిరణ్, ప్రాచి అధికారి హీరోహీరోయిన్లుగా మాజీ మిస్టర్ ఆంధ్ర బల్వాన్ ప్రధానపాత్రలో తుల్జా భవానీ ఫిల్మ్స్ పతాకంపై పి.విజయ శేఖర్ సమర్పణలో కృష్ణమోహన్‌ను దర్శకుడిగా పరిచేస్తూ సునీల్ సాగర్, మజు ్న సోహ్రాబ్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం ‘వలపు సౌధ ం’. ప్రస్తుతం షూటింగ్ పూర్తిచేసుకుని శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులుజరుపుకుంటోంది.. ఈచిత్రం ఆడియోను త్వరలో విడుదల చేసి చిత్రాన్ని చిత్రాన్ని దీపావళి కానుకగా విడు దల చేస్తామని దర్శక, నిర్మాతలు తెలిపారు. నిర్మాతల్లో ఒకరైన సునీల్ సాగర్ మాట్లా డారు.. లవ్, హారర్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని రూపొం దించామని, ఏడు పాటలు న్నాయన్నారు.. నూతన సంగీత దర్శకుడు ఎస్‌కె. మజ్ను స్వరపరిచిన పాటలు ప్రేక్షకులను అలరిస్తాయని అన్నారు.. ఈచిత్రానికి ఆర్‌ఆర్ అద్భు తంగా చేస్తున్నారన్నారు.. దర్శకుడు మాట్లాడుతూ, నువ్వేకావాలి, ప్రేమించు చిత్రాల తర్వాత సాయికిరణ్ కు ఈచిత్రం మంచి బ్రేక్ ఇవ్వగలదని అన్నారు.. మాజీ మిస్టర్ ఆంధ్ర బల్వాన్ పోలీసు ఇన్వెస్టిగేషన్‌ఆఫీసర్‌గా నటిస్తున్నారని ఈ క్యారెక్టర్ ఈచిత్రానికి హైలెట్ అవుతుందని అన్నారు.

‘దర్పణం’ ప్రారంభం



వి. చినశ్రీశైలం యాదవ్ ఆశీస్సులతో శ్రీ సిద్ధి వినాయక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై వి.రామకృష్ణ దర్శకత్వంలో వి.ప్రవీణ్‌కుమార్ యాదవ్ (వెంకట్‌యాదవ్) నిర్మించనున్న చిత్రం ‘దర్పణం’ ఈచిత్రం షూటింగ్ హైదరాబాద్‌లోని రామా నాయు డు స్టూడియోలో లాంఛనంగా ప్రారంభమైంది.. తనిష్క్ రెడ్డి, అలెక్సియస్, సుభాంగి పంత్ హీరో హీరోయిన్లుగా నటి స్తున్న ఈచిత్రం ముహూర్తపు సన్నివేశానికి పూజాకార్యక్రమాలు చినశ్రీశైలం యాదవ్ నిర్వహించారు.. పరుచూరి వెంకటేశ్వర రావు మొదటి సన్నివేశానికి క్లాప ఇచ్చారు.. దర్శకుడు ఎస్.శంకర్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. జూబ్లీహిల్స్ ఎంఐఎం నేత నవీన్ యాదవ్, ప్రముఖ రచయిత శివశక్తి దత్తా, దర్శకుడు డమరుకం శ్రీనివాసరెడ్డి, కాదంబరి కిరణ్, కొమరం వెంకటేష్,బందరు బాబీ, కెమెరామెన్ ప్రభాకర్‌రెడ్డి, అపూరూప్ పాల్గొన్నారునిర్మాత ప్రవీణ్‌కుమార్‌మాట్లాడుతూ సింగిల్ షెడ్యూల్‌లో చిత్రీకరణ పూర్తిచేస్తామన్నారు. నవీన్ యాదవ్, మహేష్, సంగీత దర్శకుడు సిద్దార్ద్ సదాశివుని, సహనిర్మాత కేశవ్ దేశాయ్‌లతో పాటుహీరో హీరోయిన్లు పాల్గొన్నారు.

ఇన్ఫోసిస్ సూపర్ సిఇఒ నీలేకని



బెంగళూరు, ఆగస్టు 26: యుఐడిఎఐ అధిపతిగా దేశంలో ఆధార్‌కు విశిష్టగుర్తింపుతెచ్చిన నందన్ నీలేకని తిరిగి ఇన్ఫోసిస్‌కు సిఇఒగా వచ్చారు. గతంలో కూడా కంపెనీ సిఇఒ బాధ్యతలు నిర్వర్తించిన నీలేకని ఇకపై ఇన్ఫోసిస్‌కు సూపర్‌సిఇఒగా నిలుస్తారన్నది నిపుణుల అంచనా. 62 ఏళ్ల నీలేకని కంపెనీ నాన్ ఎగ్జిక్యూటివ్‌ఛైర్మన్‌గా గురువారం వెల్లడికాగానే ఇన్ఫోసిస్‌లో నెలకొన్న సంక్షోభం సమసిపోయిందని అందరూ భావించారు. గతవారంలో ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణమూర్తిని బోర్డు యాజమాన్యం తీవ్రస్థాయిలో ధనుమాడిన తర్వాత సిఇఒ విశాల్ సిక్కా నిష్క్రమణకు దారితీసింది. తనపై వ్యక్తిగత ఆరోపణలతో తానుకొనసాగలేనని స్పష్టంచేసిన సిక్కా స్థానంలో నీలేకని బాధ్యతలు స్వీకరించారు. కొత్త సిఇఒను అన్వేషించడం, ప్రస్తుతం ఉన్న బోర్డును పునర్వ్యవస్థీకరించడం కీలక ఎగ్జిక్యూటివ్‌లతో కలిసి పనిచేయడం, బోర్డు కమిటీలో డైరెక్టర్లపరంగా సత్సంబంధాలు, కొత్త వ్యూహాత్మక అడుగులు వంటి వాటితోపాటు యాజ మాన్యంలో కూడా కొన్ని మార్పులుచేర్పులు ఉండవచ్చని టెక్కీ నిపుణుల అంచనా. వ్యూహంపై స్పందించడం ఇప్పటికిప్పుడు సరికాదని అన్నారు. అక్టోబరులో ఆ వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. బోర్డు సభ్యులు రవివెంకటేశన్, డిఎన్ ప్రహ్లాద్‌లతోపాటు ఇతర ముగ్గురు సభ్యుల కమిటీతో కూడా పనిచేయాల్సి ఉంటుంది. సిఇఒ యుబి ప్రవీణ్‌రావు వ్యూహకర్త దీపక్ పడకి ముఖ్య ఆర్థిక అధికారి ఎండి రంగనాథ్ వంటివారుకొత్త వ్యూహాలకు రూపకల్పన చేస్తారు. కొత్తసిఇఒను నియమించడంతోపాటు కంపెనీ వ్యూహాత్మక దుగులపై కూడా కొత్త ప్రణాళికలకు రూపకల్పన జరుగుతోందన్నారు. ఇన్ఫోసిస్ ఇన్నొవేషన్ ఫండ్ 500మిలియన్ డాలర్లుగా నిర్ణయించారు. బిజినెస్ మరింత పెంచేందుకువీలుగా ఇన్ఫోసిస్ మరికొందరు టాప్ ఎగ్జిక్యూటివ్‌లను నియమించుకునే అవకాశం ఉంది. కొత్త టెక్నాలజీ అమలు, టాప్ ఫార్చ్యూన్500 క్లయింట్లకు ధీటుగా వారితో వెళ్లడం అనేది కంపెనీ కీలక లక్ష్యంగా కనిపిస్తోంది. యాంత్రీకరణ, కొత్త టెక్నాలజీ కొత్త సంస్థల కొనుగోళ్ల వంటివి వీటిలో కీలకమని కంపెనీ సీనియర్లు చెపుతున్నారు. అలాగే క్లయింట్ల సంబంధాలు పెంపొందించేందుకు మరింతగా పెట్టుబడులు పెంచాల్సి ఉందన్నారు. టెక్నాలజీ పరంగా మరిన్ని అధునాతన పరిష్కారాలు అందించేదిశగా సాగాల్సి ఉందని నీలేకని చెపుతున్నారు. కంపెనీ కొత్త వ్యూహాత్మక నిర్ణయకమిటీని రూపొందించింది. సిఎఫ్‌ఒ రంగనాథ్ పడాకి, డిప్యూటీ సిఒఒ రవికుమార్‌ఎస్,జోషి వంటి ఉన్నతోద్యోగులు ఈ కమిటీలో ఉన్నారు. ఇన్ఫోసిస్ ఇప్పటివరకూ 62మిలియన్ డాలర్లు తొమ్మిది స్టార్టప్‌లలో పెట్టుబడులుపెట్టింది. మరోరెండు వెంచర్ కేపిటల్ సంస్థల్లో కూడా పెట్టుబడులున్నాయి. అయితే 15 మిలియన్ల పెట్టుబడులు రద్దుచేసింది. డిడబ్ల్యుఎ నోవాలో ఉన్న పెట్టుబడులు రద్దుచేసింది. తదనంతరం ఆ స్టార్టప్ కంపెనీ కూడా మూతపడింది.

నీలేకని ఇన్..నలుగురు ఔట్!

ముంబయి, ఆగస్టు 26: ఇన్ఫోసిస్ సిఇఒగా విశాల్ సిక్కా అనూహ్య రాజీనామా తర్వాత ఇన్ఫోసిస్‌కు తగిలిన గట్టిషాక్‌నుంచి రికవరీకి కంపెనీ సత్వరమేప్రయత్నాలు ప్రారంభించింది. రెండులక్షల మందికిపైగా ఉద్యోగులున్న అతిపెద్ద ఐటి సంస్థ కావడం దేశంలోనే అతిముఖ్యమైన ఐటి కంపెనీల్లో ఒకటికావడంతో అందరికళ్లు వీటిపైనే ఉన్నాయి. ఐటి రంగానికి దిక్సూచిగా నిలిచిన ఈకంపెనీలో అనిశ్చితి పరిస్థితి ఏర్పడటం కార్పొరేట్ వర్గాలను కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ నేపథ్యంలో కంపెనీ సారధ్యబాధ్యతలు ఎవరు తీసుకోవాలన్న అంశంపై గడచిన నాలుగైదురోజులుగా తీవ్రస్థాయిలో చర్చలు సాగుతున్నాయి. మళ్లీ పాతబాస్ నారాయణ మూర్తి లేదా నందన్ నీలేకని రావాలని వాటాదారులు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. కార్పొరేట్ సుపరిపాలన అంశంకూడా ఎదురవడటంతో ఇక పాతబ్యాచ్ అంతా చూస్తూ ఊరుకోలేకపోయింది. అడ్డగోలు జీతాలు పెంపు అని అనేక వివాదాస్పద నిర్ణయాలు తీసుక్ను పాతబోర్డుపై నారాయణ మూర్తి, మోహన్‌దాస్ పాయ్, బాలకృష్ణన్ వంటి వారు విరుచుకుపడుతూ వచ్చారు. దీనితో విశాల్ సిక్కా ఛైర్మన్‌పదవికి రాజీనామా చేయకతప్పలేదు. అయితే ఈ గండం ఇంత త్వరగా గట్టెక్కుతుందని ఎవ్వరూ ఊహించలేదు.



నందన్ నీలేకనికి సారధ్యబాధ్యతలు అప్ప గించింది. దీన్ని ఇబ్బందిగా భావించిన పాతబోర్డు మొత్తం రాజీనామా చేసింది. కొత్తగా సంస్థ తీసుకున్న నిర్ణయాల్లో నందన్ నీలేకని నాన్ ఎగ్జిక్యూటివ్, నాన్ ఇండిపెండెంట్ డైరెక్టర్ బోర్డు ఛైర్మన్‌గా తక్షణమే బాధ్యతలు స్వీకరిస్తారు. బోర్డుఛైర్మన్‌గా వ్యవహరించిన శేషసాయి రాజీనామా ఆమోదించారు. ఎగ్జిక్యూటివ్ వైస్‌ఛైర్మన్ బోర్డు డైరెక్టర్ పదవులకు విశాల్‌సిక్కాచేసిన రాజీనామా ఆమోదం. బోర్డులోమరో సభ్యుడు ప్రొఫెసర్ జెఫ్రీ లెహ్మాన్‌రాజీనామాను కూడా ఆమోదించారు. సంస్థ కోఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న రవి వెంకటేషన్ రాజీనామా కూడా ఆమోదం పొందింది. ఆయన స్వతంత్ర డైరెక్టర్‌గా మాత్రమే సంస్థలో కొనసాగుతారు. గతంలో టాటాసన్స్ ప్రమోటింగ్ కంపెనీలో జరిగిన తరహాలోనే ఇపుడు ఇన్ఫోసిస్ యాజమాన్య ప్రక్షాళన జరుగుతోంది. టాటాసన్స్‌కు సైరస్‌మిస్త్రీరాజీనామాచేయడం, తాత్కాలికంగా రతన్‌టాటా ఆతర్వాత బోర్డుకు టిసిఎస్ ఎండి సిఇఒ నటరాజన్‌చంద్రశేఖరన్ ఎగ్జిక్యూటివ్‌ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సంగతి తెలిసిందే.

నాకు మొదట ఉద్యోగం ఇచ్చింది నారాయణమూర్తే!

ఇన్ఫోసిస్ నీలేకని

బెంగళూరు, ఆగస్టు 26: ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు ఎన్ఆర్ నారాయణమూర్తి తనకు మొట్టమొదట ఉద్యోగం ఇచ్చారని కొత్త సిఇఒ నందన్ నీలేకని గుర్తుచేసుకున్నారు. నాన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కంపెనీ ఎనిమిదేళ్ల దూరంగా ఉన్న కాలంలోనే ఆయన ఆధార్‌ప్రాజెక్టుకు పనిచేసారు. నారాయణమూర్తి మంచి దూరదృష్టి ఉన్న వ్యక్తి అని ఐఐటి బాంబే నుంచి గ్రాడ్యుయేట్ అయిన తర్వాత 1980లో తనకు ఉద్యోగం వచ్చిందన్నారు. పాట్నీ కంప్యూటర్స్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా




చేరానని ఆయన గుర్తుచేసుకున్నారు. పదేళ్లపాటు సిఇఒగా పనిచేసిన ఈ కంపెనీలో తదనంతరం ప్రభుత్వ ఆధార్‌ప్రాజెక్టుకు బాధ్యతలు స్వీకరించాల్సి రావడంతో రాజీనామా చేశానన్నారు. 2002 నుంచి 2007 వరకూ సిఇఒగా పనిచేసిన నీలేకని వైస్‌ఛైర్మన్‌గా పనిచేసారు. తదనంతరం 2009 లో కంపెనీని వీడి ఆధార్‌ప్రాజెక్టుకు బదిలీ అయిన సంగతి తెలిసిందే. ఇన్వెస్టర్లలో నూరుశాతం విశ్వాసం నింపడమే తన లక్ష్యమని ఆయన అన్నారు.

మూడంచెల వ్యూహాంతో కొత్త సిఇఒ

ఇన్వెస్టర్లలో విశ్వాసాన్ని మరింత పెంపొందిస్తా
కొత్త ఛైర్మన్ నందన్ నీలేకని

బెంగళూరు, ఆగస్టు 26: ఇన్ఫోసిస్ బోర్డుకు కొత్త ఛైర్మన్‌గా అందరూ ఊహించినట్లుగానే బాధ్యతలు స్వీకరించిన మాజీసిఇఒ నందన్ నీలేకని కంపెనీలో గతంలో తలెత్తిన అభిప్రాయభేదాలు దురదృష్టకరమని పేర్కొన్నారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ కంపెనీకి పూర్తిస్థిరత్వం తీసుకువచ్చేం దుకు బోర్డు కృషిచేస్తుందని, డైరెక్టర్ల కమిటీ సిఇఒ, యాజమాన్యంతో కలిసి పనిచేసేందుకు కట్టుబడి ఉన్నారని ఆయన అన్నారు. కంపెనీలో ఇన్వెస్టర్లకు వాటాదారులకు విశ్వాసం నింపడమే తమ ప్రధాన లక్ష్యమని 100శాతం వాటాదారుల శ్రేయస్సు కోసమే పనిచేస్తానని నీలేకని వెల్ల డించారు. కంపెనీ భవిష్యత్తుపైనే దృష్టిపెట్టిందని, సుపరిపాలనదిశగా ముందుకు వెళుతుందనిరిపోర్టింగ్‌యాజమాన్యం రూపొందించిన నోట్‌ను విడుదలచేసింది. పనయాకు సం బంధించి 2900 మిలియన్ డాలర్ల కొనుగోలు



కుంభకోణాలు ఇతర సంఘటనలపై విచారణల కు సంబంధించి కంపెనీ మరింత ముందుకు వెళుతుందన్నారు. ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకులు నారాయణమూర్తి బోర్డు డైరెక్టర్లమధ్యనెలకొన్న పరిణామాలు ఎంతో దురదృష్టకరమని, అయితే నారాయణ మూర్తి కంపనీ సుపరిపాలనప్రమాణాలకు పునాదులు వేసారన్నారు. కంపెనీ ఎల్లవేళలాఅత్యంత కార్పొరేట్ సుపరిపాలన ప్రమాణాలకే ప్రాధాన్యతనిస్తుందని ఇన్ఫోసిస్ విశాల ధృక్పథంతో వాటాదారులను నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఎల్లవేళలా ముందుకు వెళుతుందన్నారు. అంతేకాకుండా బోర్డు డిఎన్ ప్రహ్లాద్‌ను ఎడ్జ్‌వెర్వ్ లిమిటెడ్‌కు ఛైర్మన్‌గా నియమిస్తూ తక్షణమే అమలులోకి వస్తుందని వెల్లడించింది.

నీరసించిన విదేశీ కరెన్సీ ఖజానా

ముంబయి, ఆగస్టు 26: భారత్ విదేశీ కరెన్సీ నిల్వలు స్వల్పంగా దిగజారాయి. 211.1 మిలియన్ డాలర్లుక్షీణించి 393.401 బిలియన్ డాలర్లుగా ఉన్నట్లు తేలింది. ఆగస్టు 18వతేదీతో ముగిసిన వారానికిగాను కరెన్సీ నిల్వలను ఆర్‌బిఐ వెల్లడించింది. అంతకుముందు వారంలో నిల్వలు 63.8 మిలియన్ డాలర్లు పెరిగి 393.612 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. విదేశీ కరెన్సీ ఆస్తుల పరంగా చూస్తే డాలర్లలో 2081. మిలియన్ డాలర్లు క్షీణించి 369.690 బిలియన్‌డాలర్లకు తగ్గాయి. డాలర్‌విలువలను ప్రామాణికంగా తీసుకున దాంతోత కరెన్సీల్లో హెచ్చుతగ్గులను కరెన్సీ ఆస్తులుగాపరిగణిస్తారు. వీటిలోయూరో, పౌండ్, యెన్ ముఖ్యంగా ఉంటాయి. బంగారం నిల్వలు స్థిరంగా 19.943 బిలియన్ డాలర్లవద్దనే నిలిచాయి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ వద్ద 1.2 మిలియన్ డాలర్లు తగ్గి 1.497 బిలియన్ డాలర్లకు చేరాయి. ఐఎంఎఫ్ వద్ద భారత్‌నిల్వస్థాయి క్షీణించింది. 1.8మిలియన్ డాలర్లు తగ్గి 2.269 బిలియన్‌డాలర్లుగా ఉన్నట్లుఆర్‌బిఐ వెల్లడించింది.

బులియన్ మార్కెట్‌కు పండగ కళ

న్యూఢిల్లీ,ఆగస్టు 26: బంగారంధరలు రూ.250 పెరిగి పది గ్రాములు 29,950లకు చేరాయి. శనివారం దేశ రాజధాని పరిసరాల బులియన్ మార్కెట్లలో స్థానిక జ్యూయెలర్లు, రిటైలర్లనుంచి కొనుగోళ్లు పెరగడం, విదేశీ మార్కెట్ల సానుకూలధోరణులు బులియన్ మార్కెట్‌కు కలిసొచ్చాయి అదే బాటలో వెండి కూడా పయనించింది. అయితే స్వల్పంగానే ఉంది. కిలో ఒక్కింటికి రూ.40,200గా పలికింది. జ్యూయెలర్లనుంచి కొనుగోళ్లు పెరగడం వల్లనే బంగారంధరలు దేశీయస్పాట్ మార్కెట్‌లో పెరిగాయని అంటారు. అంతర్జాతీయంగా బంగారంధరలు 0.39 శాతంపెరిగి ఔన్సు ఒక్కింటికి 1290.80డాలర్లుగా నిలిచింది. వెండిధరలు కూడా 0.59శాతంపెరిగి న్యూయార్క్‌లో ఔన్సు ఒక్కింటికి 17.05డాలర్లుగా నిలిచింది. దేశరాజధాని పరిసరాల్లో బంగారం 99.9 కేరట్లు, 99.5 కేరట్ల బంగారం 250 రూపాయలు పెరిగి రూ.29,950గాను, 29,800లుగాను ధరలు పలికాయి. శుక్రవారంఒక్కరోజే పదిగ్రాములు రూ.150కి దిగజారింది. సవర్లలో చూస్తే బంగారం ధరలు ఎనిమిది గ్రాములు రూ.4,500గా నిలిచింది. వెండిధరలు కూడా స్థిరంగా ఉన్నాయి. కిలో ఒక్కింటికి రూ.40,200గా పలికింది. వారంవారం పంపిణీ కింద 40రూపాయలు తగ్గిరూ.39,010గా నిలిచింది. వెండినాణేలు ప్రతి వంద నాణేల కొనుగోళ్లకు 73వేలు, అమ్మకాలకు రూ.74వేలు ధరలు పలికాయి.



స్వల్పలాభాలకే సరిపెట్టుకున్న స్టాక్ మార్కెట్లు

ముంబయి, ఆగస్టు 26: విదేశీ సానుకూల సంకేతాల నేపథ్యంలో గత వారం దేశీ స్టాక్ మార్కెట్లు స్వల్ప లాభాలతో ముగిసాయి. వినాయకచతుర్థి పర్వదిన సందర్భంగా శుక్రవారం మార్కెట్లుకు సెలవు కాగా గురువారంతో ముగిసిన గత వారం 71 పాయింట్లు సెన్సెక్స్ లాభపడి 31,596 పాయింట్ల వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం20 పాయింట్లు లాభపడి 9857 వద్దనిలిచింది. నిఫ్టీ సాంకేతికంగా కీలకమైన 9850 ఎగువన స్థిరపడింది. మార్కెట్ల బాటలోనే చిన్న షేర్లు నడిచాయి. డిమాండ్ పెరిగింది. గత వారం బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచి 44 పాయింట్లు పెరిగి 15,252 వద్దముగిస్తే స్మాల్‌క్యాప్‌సూచి 29 పాయింట్లు పెరిగి 15,647 పాయింట్ల వద్దకు చేరింది. గడచినవారం మొత్తం ఫార్మా కౌంటర్లు జోరు చూపించాయి. స్కిజోఫ్రీనియా తదితర వ్యాధుల చికిత్సకు వినియోగించగల క్యూటియాపిన్ ఔషధానికి యుఎస్ఎఫ్‌డిఎ అను అభివృద్ధికి ఔట్‌లెసెన్సింగ్ ఇవ్వడంతదో డాక్టర్ మతి లభించడంతో లూపిన్ 5.4శాతం జంప్ రెడ్డీస్ సైతం 5.3శాతం దూసుకెళ్లింది. ఇదే బాట చేసింది. సోరియాసిస్ సంబంధిత వ్యాధుల చికిత్సకు ఉద్దేశించిన డిఎఫ్‌డి 06 ఔషధ తదుపరి దశలో సన్‌ఫార్మా యాక్సిస్‌బ్యాంకు 3శాతం స్థాయిలో పుంజుకున్నాయి. అయితే ఆటో దిగ్గజాలు బజాజ్, ఆటో, హీరోమోటో మూడుశాతం చొప్పున పతనం అయ్యాయి. హిందూస్థాన్ యూని లీవర్, ఇన్ఫోసిస్, టిసిఎస్, విప్రో, 0.5 నుంచి రెండుశాతం మధ్య బలహీనపడ్డాయి. వీటన్నింటి కంటే విదేశీ మార్కెట్ల ధోరణులు మార్కెట్లకు బాగా కలిసొచ్చాయి. అందువల్లనే ఎంపికచేసిన రంగాల్లో కొనుగోళ్లు పెంచారు. ఇన్వెస్టర్లకు కొంత విశ్వాసంనింపింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ఒకటిశాతం పుంజుకోగా ప్రస్తుతం నామమాత్ర లాభంతో కదులుతున్నాయి. లండన్ మార్కెట్‌లో బ్రెంట్ ముడిచమురు 52.58 డాలర్లవద్ద ట్రేడ్ అవుతోంది. బ్రెంట్‌తో పోలిస్తే ఇటీవల అంతరం పెరిగిన లైట్‌స్వీట్ అక్కక్కడే ఉన్నట్లుకదులుతోంది. న్యూయార్క్‌మార్కెట్‌లో నైమెక్స్ చమురు బ్యారెల్ 48.37 డాలర్లుగా ట్రేడ్ అవుతోంది.



ఫ్యూచర్ సప్లయిచైన్స్ రూ.750 కోట్ల నిధుల సమీకరణ

ముంబయి,ఆగస్టు 26: ఫ్యూచర్ ఎంటర్‌ప్రైజెస్‌కు అనుబంధంగా ఉన్న ఫూచర్ సప్లయిచైన్ సొల్యూషన్స్ ఆఫర్‌ఫర్‌సేల్ రూటులో వాటాలను విక్రయిస్తోంది. ఈవిక్రయం ద్వారా రూ.750కోట్ల రూపాయల నిధులు సమీకరించేందుకు నిర్ణయించింది. కంపెనీ ఇందుకోసం సెబివద్ద ఇందుకోసం డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసింది. సుమారు 97.84లక్షల ఈక్విటీ వాటాలను విక్రయించాలనినిర్ణయించింది. ప్రస్తుతం ఉన్న అధీకృత ఈక్విటీ మూలధనంలో ఒఎఫ్ఎస్ వాటా 25శాతంగా ఉంటుంది.ప్రమోటర్ కంపెనీ ఫ్యూచర్ ఎంటర్‌ప్రైజెస్ 19.57లక్షల షేర్లను విక్రయిస్తుంది. ఈమొత్తం ఎఫ్ఎస్‌సిఎస్ఎల్ అధీకృత మూలధనంలో ఐదుశాతం వాటాగా ఉంటుంది.ఇక మరొక వాటాదారు మారిషస్ కేంద్రంగా ఉన్న గ్రిఫిన్ పార్టనర్స్ 78.28 లక్షల వాటాలను విక్రయిస్తుంది. కంపెనీలో మారిషస్ కంపెనీ వాటా 20శాతంగా ఉంటుంది. దేశంలోనే అతిపెద్ద థర్డ్‌పార్టీ లాజిస్టిక్స్ కంపెనీగా కొనసాగుతున్న ఫ్యూచర్ రవాణా కార్యకలాపాల్లో ఆగోమేటెడ్, ఐటి ఆధారిత గోదాము వ్యవస్థ, పంపిణీ ఇతర రవాణా పరిష్కారాలను అందిస్తోంది. రిటైల్, ఫ్యాషన్,దుస్తులు, ఆటోమోటివ్, ఇంజనీరింగ్, ఆహారం,శీతలపానీయాలు, ఎఫ్ఎంసిజి, ఇకామర్స్, హెల్త్‌కేర్, ఎలక్ట్రానిక్స్, ఎటిఎంలు వంటివాటిలో రవాణా సేవలుఅందిస్తోంది. కాంట్రాక్టు రవాణా సేవల్లోను గోదాముల వ్యవస్థ నిర్వహణ, పంపిణీ, విలువలుజోడించిన సేవలపరంగా ఫ్యూచర్ ముందంజలో ఉంది. అంతేకాకుండా ఎక్స్‌ప్రెస్ రవాణా సేవలు అందిస్తోంది. జిడిపికి ప్రస్తుతం ఉన్న 16శాతం నుంచి 25శాతానికి వాటాను తీసుకురావాలన్న లక్ష్యంతో ఉన్న భారత్ అంచనాలకు అనుగుణంగా మొత్తం 25 రంగాలపై ప్రభుత్వం దృష్టిసారించింది ఆటో, నిర్మాణరంగం, ఎలక్ట్రానిక్స్, ఆయిల్ అండ్ గ్యాస్, ఫార్మా, టెక్స్‌టైల్స్ వంటివివీటిలో కీలకంగా ఉన్నాయి. కంపెనీ ఈఒఎఫ్ఎస్ ద్వారా 15-20శాతం లబ్దిపొందుతుందని అంచనా. 2022 ఆర్థికసంవత్సరంనాటికి కంపెనీ 20శాతం వృద్ధిని సాధిస్తుందని వెల్లడించింది. వినియోగదారులు, పట్టణీకరణ, కొనుగోళ్ల ఆంతర్యం పెరగడం వంటివి కంపెనీకి కలిసొస్తాయని ప్రకటించింది.

స్టార్టప్‌లకోసం ఫిక్కీ లేడీస్ 'స్వయం'

హైదరాబాద్, ఆగస్టు 26: స్టార్టప్‌లు, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్‌లకోసం ఫిక్కీ లేడీస్ ఆర్గనైజేషన్ స్వయం పేరిట కార్యగోష్టిని నిర్వహించింది. ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలకు ఎదురవుతున్న బిజినెస్ సవాళ్లు, మార్గదర్శకాలు ఇచిప్చేందుకుగాను కొంతమంది నిపుణులను రప్పించి వారితో సలహాలు సూచనలు ఇప్పించడం జరిగిందని ఎఫ్ఎల్ఒ అధ్యక్ష/రాలు కామినిషరాఫ్ వెల్లడించారు. న్యాయ, ఆర్థికచట్టాల నిపుణులు వరుణ్ శ్రీరామ్ చెన్నైనుంచి వచ్చినపలువురు పారిశ్రామిక వేత్తలకు సలహాలు సూచనలు అందించారు. చఅపోలో ఆసుపత్రుల నుంచి పింకీరెడ్డి, సంగీతారెడ్డిలు కూడా హాజరై ఈ కార్యగోష్టి,ముఖాముఖి సదస్సుకు హాజరయ్యారు. సుమారు 100 మందిసభ్యులు ఎఫ్ఎల్ఒ స్వయం సదస్సుకు హాజరైనట్లు కామిని షరాఫ్ వెల్లడించారు. ఈ సందర్భంగా షరాఫ్ మాట్లాడుతూ నగరంలో 2500కుపైగా స్టార్టప్‌లు ఉన్నాయని, 19 వేలకుపైగా భారత్‌లో స్టార్టప్‌లున్నాయన్నారు. భారతీయ ప్రారంభసంస్థలు 3.5 బిలియన్ డాలర్లను నిధుల రూపంలో సమీకరించాయన్నారు వీటిలో క్రియాశీలక ఇన్వెస్టర్లు 220 మందికి వరకూ ఉన్నారని, అదే సంఖ్య 2015 నాటికి 490కి పెరిగిందన్నారు. స్వయం పరిధిలో 22 విజయగాధలు న్నాయనిగడచిన రెండేళ్లలోనే సాధించామన్నారు. బ్రాండింగ్, అడ్వర్టయిజింగ్ నిపుణులు రమాకాంత్



టి, ఆర్‌బిసి ప్రపంచ వ్యాప్తప్రతినిధిగామంచి పేరున్న వ్యక్తి సలహాలిచ్చారు. పికెఎఫ్ కన్సల్టింగ్ ప్రతినిధి జూజెర్ ఎస్‌సోని తదితరులువచ్చారు. స్టార్టప్‌లలో ఎక్కువగాఆతిధ్యం, ఇకామర్స్,ఆహారం శీతల పానీయాల ఉత్పత్తి, టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్‌సేవలు, రవాణా ఫార్మా, ఎన్‌బిఎఫ్‌సిలు వంటివి ఉన్నాయి.

నేను హ్యూలెట్‌ప్లాకార్డ్‌లో చేరడంలేదు...!

స్పష్టత ఇచ్చిన ఇన్ఫో మాజీ సిఇఒ సిక్కా


ముంబయి,ఆగస్టు 26: ఇన్ఫోసిస్ సిఇఒగా రాజీనామా చేసిన తర్వాత మాజీ సిఇఒ విశాల్‌సిక్కా హ్యూలెట్ ప్లాకార్డ్ సంస్థలో చేరుతున్నట్లు వస్తున్న వార్తలపై స్పష్టతనిచ్చారు ఈనెల 18వ తేదీ ఆయన తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిసిందే. అమెరికా ఐటి మేజర్ హ్యూలెట్‌ప్లాకార్డ్ ఎంటర్‌ప్రైజెసెన్‌లో చేరుతున్నట్లు వచ్చిన వార్తల్లో నిజంలేదని ఒక బిజినెస్‌వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. ఎవరో కొందరు తనను కావాలనే ఇరికిస్తున్నారని సిక్కాతన ఇంటర్వ్యూలో వెల్లడించారు. 50 ఏళ్ల సిక్కా ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఎన్ఆర్ నారాయణమూర్తి వైపు నుంచి పలు ఆరోపణలు, అభియోగాలను ఎదుర్కొన్న దరిమిలా నిరంతర విమర్శలదాడితోతాను పనిచేయలేనంటూ సిక్కా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. ఒకదశలో నారాయణమూర్తి సిక్కా సిఇఒ కంటే సిటిఒగా పనికొస్తారని వ్యాఖ్యలుచేసినట్లు వచ్చాయి. రాజీనామా చేసిన వెంటనే గతవారంలోనే వైదొలగాలని నిర్ణయించానని అయితేబోర్డు విజ్ఞప్తి మేరకు సర్వీసు అంతరాయం లేకుండా కొనసాగాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. తనపైవచ్చిన పనయా కొనుగోలు ఆరోపణలు ఇతరత్రా నిరాధారమైనవని అన్నారు. మాజీ ఉన్నతోద్యోగులకు ఎక్కువ భారీ మొత్తంలో వీడ్కోలు



ప్యాకేజిలు ఇవ్వడంపై నారాయణమూర్తి ఆక్షేపించారు. 2014 ఆగస్టు ఒకటవ తేదీనుంచి ఇన్ఫోసిస్‌లో తనకెరీర్ సవాళ్లతోనే సాగిందనిఅన్నారు మూడేళ్లపాటు ఒక దిగ్గజం లాంటి సంస్థలో పనిచేయగలిగానని, ఉద్యోగులు, క్లయింట్లను వేలాదిగా ఇమెయిల్స్‌రావడం తనపై ఉన్న అభిమానానికి నిదర్శనమనిఆయన అన్నారు.

ఆధార్‌తో పాన్ లింక్ తప్పనిసరి!

న్యూఢిల్లీ, ఆగస్టు 26: ఆదాయపు పన్ను చెల్లింపుదారులు పాన్ ఆధార్ అనుసంధానం తప్పనిసరి అని యుఐడిఎఐ సిఇఒ అజయ్‌భూషణ్ పాండే వెల్లడించారు. ఆధార్ పాన్ అనుసంధానానికి డెడ్‌లైన్ యధావిధిగా కొనసాగుతుందని చెప్పారు. ఈనెల చివరినాటికి పన్ను చెల్లింపుదారులు ఆధార్‌తో పాన్ నంబరు లింక్‌చేయాలని ఆయన అన్నారు. సుప్రీంకోర్టు తాజా నేపథ్యంలో ఈ నిబంధనపై ఎలాంటి మార్పు ఉంటుందని ప్రశ్నిస్తే ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలప్రకారం ఆగస్టు 31తో పొడిగించిన గడువు నాటికి ఆధార్‌తో పాన్‌చతచేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు గోప్యత మౌలికమైన హక్కు అనే అంశంపై అడిగినప్రశ్నకు సమాధానంగా ఆదాయపు పన్ను చట్టంలోని ఒక సవరణ ద్వారా ఇది తప్పనిసరి అవుతుందని పాండే స్పష్టంచేశారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో తమ వివరాలు ఇవ్వడానికి ఎవరైనా తిరస్కరించారా అన్నప్రశ్నలకు పాండే స్పందిస్తూ ఇప్పటివరకూ అలాంటిప్రశ్న ఉత్పన్నం కాలేదన్నారు. ఆధార్ చట్టం చెల్లుబాటు అయ్యే చట్టంఅని సుప్రీం తాజా తీర్పులో ఆధార్ చట్టంపై ఏమీ వ్యాఖ్యానించలేదని గుర్తుచేసారు. ఆధార్ చట్టంప్రజల గోప్యతను ఒక మౌలికమైన హక్కుగా పరిగణిస్తుందని ఆధార్ సిఇఒ వెల్లడించారు. అంతర్గతంగా గోప్యతా



రక్షణ నిబంధనలు కలిగిఉంది. వ్యక్తిగత డేటాను కాపాడేందుకు అటువంటి డేటాను ఎలా ఉపయోగించాలో దాని నిబంధనలు పొందుపరిచామని, కాబట్టి వ్యక్తియొక్క సమ్మతిలేకుండా డేటా భాగస్వామ్యం చేయబడదని అన్నారు. జాతీయభద్రత వంటి పరిస్థితులు మినహా ఈ వివరాలు ఎవరితోనూ పంచుకోలేరని అదికూడా కేబినెట్‌కార్యదర్శి నేతృత్వంలోని కమిటీ నుమతి కావాలిస ఉంటుందన్నారు. ఉపయోగపరిమితి, షేరింగ్ పరిమితి, ప్రయోజనాల పరిమితి లాంటి అన్ని పరిమితులు నిబంధనలతో ఆధార్ చట్టాన్ని రూపొందించామని సిఇఒ వెల్లడించారు.

బంగారం వెండి దిగుమతులపై నిషేధం!

న్యూఢిల్లీ, ఆగస్టు 26: దక్షిణకొరియా నుంచి విపరీతంగా బంగారం వెండి దిగుమతులు పెరుగుతుండటంతో వీటిపై ప్రభుత్వం నిషేధం విధించింది. ఈ ఉత్పత్తులను నియంత్రిత కేటగిరీలోకి చేర్చింది దీనితోబంగారం, వెండిని దిగుమతి చేసుకోవాలంటేనే దిగుమతిదారులు ముందస్తుగా ప్రభుత్వం వద్దనుంచి అనుమతితీసుకోవాలిస ఉంటుంది. జూలై ఒకటినుంచి ఆగస్టు 21వరకూ మధ్యకాలంలో దక్షిణ కొరియా నుంచి ఒక బిలియన్ డాలర్ల విలువ కలిగిన బంగారం దిగుమతులు చేసుకున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈనిర్ణయం తీసుకుంది. నాణేలు, ఆభరణాలరూపంలో అన్ని రకాల బంగారం వెండి ఉత్పత్తులపై ఈ పరిమితులు విధిస్తున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. బేసిక్ కస్టమ్స్‌సుంకం లేకుం



డా దక్షిణకొరియాకు, భారత్‌కు మధ్య ఉచిత వాణిజ్య రవాణా జరుగుతోంది.ఉచిత వాణిజ్య ఒప్పందంలేని దేశాల నుంచి దిగుమతిచేసుకునే బంగారం ఉత్పత్తులపై పదిశాతం కస్టమ్స్ సుంకం ఉంది. చైనా తర్వాత ప్రపంచంలో అతిపెద్ద బంగారం వినియోగించే దేశంగా భారత్‌నిలిచింది. ప్రస్తుతం 400పైచిలుకు ఉత్పత్తులు, నియంత్రిత దిగమతుల జాబితాలో ఉన్నాయి. వాటిలో జంతువులు కొన్ని విత్తనాలు, యురేనియం, పేలుడు పదార్థాలున్నాయి. ప్రపంచ వాణిజ్యసంస్థ నిబంధనలకు అనుగుణంగానే ఈనిషేధం ఉందని, ఎఫ్‌టిఎ నిబంధనలనుల్లంఘించడం కాదని అధికారులు పేర్కొన్నారు. జూలైలో బంగారందిగుమతులు 95శాతం పెరిగాయి.

జియోఫోన్‌కు తాత్కాలిక బ్రేక్!

ముంబయి, ఆగస్టు 26: రియన్స్‌జియో విడుదలచేసిన 4జి ఫీచర్‌ఫోన్ ప్రీబుకింగ్‌కు తాత్కాలికంగా బ్రేకులు పడ్డాయి. మిలియన్లకొద్దీ చందాదారులు వీటిని బుక్ చేసుకోవడంతో ప్రీబుకింగ్ వెసులుబాటును తాత్కాలికంగా నిలిపివేస్తున్నామని జియో తన అధికారిక వెబ్‌సైట్‌లోపేర్కొంది లక్షలమంది ఇప్పటికే ఫోన్‌ను ముందుగా బుక్ చేసుకున్నారుఅనే సందేశాన్ని హోమ్‌పేజీలో పెట్టారు. కేవలం రూ.1500కే జియో4జి ఫీచర్‌ఫోన్‌ను అందిస్తామని రిలయన్స్ అధినేత ముఖేష్ అంబానీ ప్రకటించిన నేపథ్యంలో కేవలం రూ.500 చెల్లించిఫోన్‌ను బుక్‌చేసుకునే



వెసులుబాటును సంస్థ కల్పించింది. ఈనెల 24వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు ప్రారంభించిన బుకింగ్ కొద్దిసేపటికే సర్వర్‌క్రాష్ కావడంతో సేవలు నిలిచిపోయాయి. అనంతరం మళ్లీ బుకింగ్‌చేసుకునే వెసులుబాటు వచ్చింది. 2.4 అంగుళాల డిస్‌ప్లే, వాయిస్ కమాండ్స్‌పై పనిచేసే సామర్థ్యం, 512 ఎంబి రామ్, 0.3ఎంపి ముందుకెమేరా, 2ఎంపి వెనుకకెమేరా, 128జిబి వరకూ మెమరీ పెంచుకునే సదుపాయం, 2000 ఎంఎహెచ్ బ్యాటరీ సామర్థ్యం ఉంది.

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు)		(Rs. Per Kg)
ఫామ్‌గేట్	(Farmgate)	82
డ్రెస్స్‌డ్	(Dressed)	97
విత్ స్కిన్	(with skin)	136
స్కిన్‌లెస్	(Skinless)	160

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (27 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో		Rs.per 100 eggs
హైదరాబాద్	355	Hyderabad
(రిటైల్ ధర రూ.4.15		(Retail Price Rs.4.15)
విజయవాడ	359	Vijayawada
గోదావరి	359	Godavari
విశాఖపట్నం	362	Visakha
వరంగల్	357	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	400	Mumbai
న్యూఢిల్లీ	355	New Delhi
కోల్‌కతా	394	Kolkata
బెంగళూరు	382	Bangalore
నమక్కల్	387	Namakkal

బులియన్ ధరలు

	26 ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29680	29010
22 క్యారెట్లు (10గ్రా)99.5	27800	27130
వెండి .999 (కేజి)	41933	41072
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29660	28980
22 క్యారెట్లు (10గ్రా)99.5	27780	27100
వెండి .999 (కేజి)	41921	41061
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29670	29000
22 క్యారెట్లు	27790	27120
వెండి బార్ (కేజి)	41948	41085
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29720	29030
22 క్యారెట్లు (10గ్రా)	27840	27150
వెండి (కేజి)	41956	41083
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29670	29000
22 క్యారెట్లు (10గ్రా)99.5	27790	27120
వెండి .999 (కేజి)	41933	41072
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29670	29000
22 క్యారెట్లు	27790	27120
వెండి బార్ (కేజి)	41933	41072

తెలుగు రాష్ట్రాల్లోనూ పలువురు 'డేరా' సచ్చా సౌదాలు

పేరుకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు... తెరచాటున మహిళలపై వేధింపులు, భూకబ్జాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారాలు

ఆధ్యాత్మిక గురువులకు బడానేతలు, బ్యూరోక్రాట్లు సాగిలపడుతున్న వైనం

అనేకమంది గురువులపై కేసులున్నా నామ్‌కే వాస్తేగా కొనసాగుతున్న విచారణ

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో పెను విధ్వంసానికి కారణమైన వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు డేరా సచ్చా సౌదా సంస్థ అధినేత రాం రహీంసింగ్ పేరు ఇప్పుడు దేశ వ్యాప్తంగా మారుమోగుతోంది. ఇద్దరు సాధ్విలపై జరిగిన అత్యాచారం కేసులో రాం రహీం సింగ్‌ను సిబిఐ కోర్టు దోషిగా తేల్చిన తరువాత పంజాబ్, హర్యానాలలో జరిగిన హింసాత్మక ఘటనలు ఇతర రాష్ట్రాలకు కూడా పాకడంతో డేరా సచ్చా సౌదా సంస్థ ఆస్తులను జప్తు చేయాలని అక్కడి హైకోర్టు ఆదేశించగా ఈ సంస్థ కార్యకలాపాలపై విచారణకు పోలీసు శాఖ రంగంలో దిగింది. హర్యానా కేంద్రంగా కొనసాగుతున్న డేరా సచ్చా సౌదాసంస్థ విషయం అలా ఉంచితే తెలుగు రాష్ట్రాలలోనూ ఇటువంటి గోల్‌మాల్ సంస్థలు అనేకం ఇప్పటికీ కొనసాగుతుండడం విశేషం. ఆధ్యాత్మిక ముసుగులో కొందరు వ్యక్తులు నిర్వహిస్తున్న ఈ సంస్థలు పేరుకు భక్తి కార్యక్రమాలు చేబడుతున్నా తెరవెనుక మహిళలపై వేధింపులు, భూకబ్జాలకు పాల్పడుతుండడం, రియల్‌ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ వందల కోట్ల రూపాయలను ఆర్జిస్తుండడం గమనార్హం. ఈ తరహా వ్యక్తులు ఆధ్యాత్మిక గురువులుగా చలామణి కావడానికి బడా రాజకీయనేతలతో పాటు బ్యూరోక్రాట్ల వ్యవహారశైలి ప్రధాన కారణమనే విమర్శలు ఉన్నాయి. చాలా సందర్భాలలో రాజకీయ నేతలు, బ్యూరోక్రాట్లు అధ్యాత్మిక గురువులకు సాగిలపడడం, బహిరంగంగానే కాళ్లు మొక్కుతుండడంతో సదరు గురువులు సామాన్యజనాన్ని సులభంగా టోకరా వేయగలుగుతున్నారు. ఈ క్రమంలో వివాదాస్పదంగా మారిన పలువురు గురువులపై పోలీసు కేసులున్నా అవన్నీ నామ్‌కేవాస్తేగా అన్నట్లు విచారణ సాగుతున్నాయి.

దేశ రాజధాని ఢిల్లీకి అతి సమీపంలో వున్న హర్యానా, పంజాబ్ రాష్ట్రాలతో పాటు పలు ఉత్తరాది రాష్ట్రాలలో లక్షలాది మంది అనుచరులను కలిగిన డేరా సచ్చా సౌదా అనే సంస్థ విధ్వంసకాండ దేశ వ్యాప్తంగా సంచలనం రేపింది. ఈ విధ్వంసకాండలో 30 మందికి పైగా మరణించగా వంద కోట్ల రూపాయలకు పైగా ఆస్తి నష్టం వాటిల్లిందని వార్తలు వెలువడుతున్నాయి. మరోవైపు ఈ సంస్థ కార్యకలాపాలపై పూర్తిస్థాయిలో విచారించాలని రెండు రాష్ట్రాల ఉమ్మడి హైకోర్టు ఆదేశించడం సంచలనం కలిగించింది. డేరా సచ్చా సౌదా గురించి చాలా మందికి తెలిసిన విషయమే అయినా ఆసంస్థ అధినేత రాం రహీం సింగ్ అత్యాచారకేసులో సిబిఐకోర్టు దోషిగా తేల్చడం, దీని తరువాత పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో శుక్రవారం జరిగిన పెను విధ్వంసం మరో సంచలనానికి కేంద్ర బిందువుగా మారింది. డేరా సచ్చా సౌదా కార్యకలాపాలపై ఆరా తీయాలని, ఈ సంస్థలో అసాంఘీక కలాపాలు జరిగితే కఠినంగా వ్యవహరించాని హైకోర్టు ఆదేశించడం ఇప్పుడు దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఇదే తరహా సంస్థలకు షాక్‌లా తగిలిందని చెప్పాలి. ఇతర రాష్ట్రాల విషయం ఎలావున్నా తెలుగు రాష్ట్రాలలో డేరా సచ్చా సౌదా లాంటి సంస్థలు అనేకం వుండడం గమనార్హం. ఈ సంస్థల్లో అనేకం అధ్యాత్మిక ముసుగులో కొనసాగుతూ అసాంఘీక కార్యకలాపాలకు కేరాఫ్‌గా మారుతున్నట్లు అనేక సందర్భాలలో వెలుగు చేశా యి. ఇందులో అనేక సంస్థల అధినేతలు తమను తాము దేవుళ్లమని చెప్పుకుంటూ అధ్యాత్మిక గురువులుగా చలామణి అవుతూ అమాయకులను నిలువునా ముంచుతున్నారు.



ఇదీ డేరాబాబా విచిత్రవేషం!

నగర శివార్లలోని వనస్థలిపురంలో గతంలో వెలిసిన రెండుసంస్థలు ఇదే తరహాలో భక్తులను మోసం చేయడం గమనార్హం. ఇందులో ఓ సంస్థ అధినేతగా చలామణి అయిన వ్యక్తి తనను తాను వీరబోగ వసంత రాయుడుగా చెప్పుకుని ఏకంగా పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆస్తులకే ఎసరు పెట్టేందుకు యత్నించగా అక్కడి ప్రజలు తరిమికొట్టారు. ఇక ఇదే ప్రాంతంలోని మరో వ్యక్తి తనను తాను సాయిబాబా సన్నిహితుడుగా చెప్పుకున్నాడు. ఇక మహబూబ్‌నగర్ కేంద్రంగా అధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకునే మరో వ్యక్తి తనను తాను పిరమిడ్‌బాబాగా చెప్పుకుంటూ సర్కారు భూములను కబ్జా చేయడం సంచలనం రేపింది. ఈ బాబా తమపట్ల అమర్యాదగా ప్రవర్తించాడని కొందరు మహిళలు చెప్పడం గమనార్హం. చిత్తూరులో కల్కీ భగవాన్ పేరిట మరో బాబా సాగించిన వ్యవహా రాలు కూడా సంచలనం రేపాయి. నగర శివార్లలోని జీడి మెట్లకు సమీపంలోగల మరో గ్రామంలోని ఓ అధ్యాత్మిక ఆశ్రమంలో కొందరు భక్తుల అనుమానాస్పద మరణాలు చాలా కాలంగా మిస్టరీగా వున్నాయి. కర్నూలులో మరోబాబా నిర్వహిస్తున్న ఆశ్రమం కూడా అనేక వివాదాలకు కేంద్రంగా మారింది. తనను తాను అపర సాయి బాబాగా చెప్పుకునే ఈ సంస్థఅధినేతపై అనేక పోలీసు కేసులుండడం గమనార్హం. ఇక హైదరాబాద్ వరకు వస్తే ఇక్కడ కూడా పలువురు వ్యక్తులు తమను తాము బాబాలుగా చెప్పుకుంటూ అమాయకులను నిండా ముంచుతున్నారు. ఈ క్రమంలో అనేక మంది బాబాలపై పోలీసు కేసులున్నా ఇవన్నీ నాంకే వాస్తేగా విచారణ సాగుతున్నాయి.

బడా నేతలు, బ్యూరోక్రాట్లు సాగిలపడుతుండడంతో నిరాటంకంగా కొనసాగుతున్న బాబాల మోసాలు

ఇదిలావుండగా అధ్యాత్మిక సంస్థల ముసుగులో గోల్‌మాల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న కొందరు బాబాల మోసాలు నిరాటంకంగా కొనసాగుతుండడానికి బడానేతలు, బ్యూరోక్రాట్లు వారికి సాగిలపడుతుండడం ప్రధాన కారణంగా చెప్పాలి. హైదరాబాద్‌లోని పాతబస్తీలో గల ఓ బాబా వద్దకు ఏకంగా డిజిపి స్థాయి వ్యక్తి వెళ్లి సాగిలపడడం ఐదేళ్ల క్రితం సంచలనం రేపింది. ఇలా అనేకమంది డిజిపిలు, సీనియర్ ఐఎఎస్‌లు, మంత్రుల హోదాలో వున్న నాయకులు బాబాల వద్దకు వెళుతూ వారికి సాష్టాంగ పడుతుండడం వివాదాలకు తావిస్తోంది. మంత్రులు, బ్యూరోక్రాట్లు సాష్టంగం పడుతున్న బాబాలలో పలువురిపై చీటింగ్, భూకబ్జా, మహిళలపై వేధింపుల కేసులుండడం గమనార్హం. డేరా సచ్చా సౌదా సంస్థ ఉదంతం తరువాతైనా తెలుగు రాష్ట్రాల్లో మోసకారి బాబాల ఆటలకు పుల్‌స్టాప్ పడతాయో...? లేదో...? చూడాల్సి వుంది.

గుర్మీత్‌కు రూ.కోట్లలో వ్యాపారం

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త : అత్యాచారం, హత్య కేసులో దోషిగా తేలిన గుర్మీత్‌రామ్ రహీమ్ సింగ్‌బాబా (డేరాబాబా)కు రూ.కోట్లలో వ్యాపారాలు ఉన్నాయి. పాఠశాలలు, ఆసుపత్రులు, షాంపూలు, హెయిర్ ఆయిల్ ఇలా అనేకం ఎంఎస్‌జి బ్రాండ్ పేరుతో ఉన్నాయి. ఇవికాక పలు రకాల ఆహారపదార్థాలను వేరే కంపెనీల్లో తయారు చేయిస్తూ ఎంఎస్‌జి బ్రాండ్ పేరుతో మార్కెట్లో వ్యాపారం చేస్తున్నారు. ఆయనకు 11 పాఠశాలలు, రెండు కళాశాలలు ఉన్నాయి. ఇవి కాక హర్యానాలోని సిర్సా పట్టణంలో మిఠాయిల ఉత్పత్తుల కర్మాగారం ఉంది. డేరా పేరుతో ఉన్న ఆయన వెబ్‌సైట్‌లో పొందుపరిచిన వివరాల ప్రకారం పెద్ద సంఖ్యలో ఉత్పత్తులు, వస్తువులు, దుస్తులు, బ్యాటరీల వంటి వ్యాపారాలు ఉన్నాయి. మెసెంజెర్ ఆఫ్ గాడ్(ఎంఎస్‌జి) అనే సినిమాలో గుర్మీత్ తొలిసారిగా నటించారు. దీంతో ఆయన ఉత్పత్తులు, వ్యాపారాలకు సంబంధించిన వన్ని ఎంఎస్‌జి బ్రాండ్‌తో మార్కెట్లోకి ఆయన తెస్తున్నారు. సినిమాల్లో నటించడం అంటే అమితమైన ఇష్టం ఉన్న ఆయన హీరోగా నటించడమే కాకుండా దర్శకత్వం కూడా చేశారు. సౌందర్య లహరి ఉత్పత్తులను కూడా తయారుచేసి విక్రయించే వ్యాపారం ఉంది 9-9హెయిర్ ఆయిల్, 7-7షాంపూలు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటాయి. ఇప్పటివరకు ఎంఎస్‌జి బ్రాండ్‌తో 151కొత్త ఉత్పత్తులు మార్కెట్‌లోకి వచ్చినట్లు ఆయన వెబ్‌సైట్ ద్వారా తెలుస్తోంది. మూడు హాస్పిటల్స్, నేచురోపతి ఇనిస్టిట్యూట్, ఆయుర్వేదిక్ సెంటర్, మల్టీస్పెషాలిటి ఆసుపత్రి సిర్సా పట్టణంలో ఉన్నాయి. హర్యానా, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో విద్యాసంస్థలు ఉన్నాయి.

రాజకీయాలకు దూరంగా 'డేరా'లు

ఢిల్లీ, ఆగస్టు 26: డేరా సచ్చా సౌదా గురువు గుర్మిత్ రామ్ రహీమ్‌సింగ్ అత్యాచారం కేసులో దోషిగా సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం తీర్పుతో దేశావ్యాప్తంగా డేరాల సంస్కత్రి చర్చనీయాంశమైంది. సంక్షేమ, ఆధ్యాత్మిక సంస్థగా పేర్నొనే డేరా సచ్చా సౌదా 1948లో స్థాపితమైంది. 1990లో దీని భాధ్యతలను గుర్మిత్ రామ్ రహీమ్ సింగ్ చేపట్టారు. ప్రపంచవ్యాప్తంగా డేరాకు ఐదు కోట్ల మంది మద్దతుదారులు ఉన్నట్లు అంచనా. కాగా డేరాలనుగూర్చి తెలుసుకుంటే పంజాబ్ నుండి హర్యానా వరకూ విస్తరించిన డేరాలు సహజంగా రాజకీయాలకు దూరంగా ఉంటాయి. అయితే అవి కూడా సమాజానికి లోపలే ఉండడంవల్ల వాటి ప్రభావం ఉంటుంది. కొన్ని డేరాలు ఎన్నికల్లో ఫలానా రాజకీయపార్టీకి ఓటేయండని పిలుపు కూడా ఇస్తున్నాయి. ఎన్నికల సందర్భంగా రాజకీయ నాయకులు ఎక్కువగా డేరాలను సందర్శిస్తారు. తమను గెలిపించాలని కోరుతూ వారికి కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తారు. ఈ విధంగానే రాజకీయ నాయకులు, డేరాల గురువులు పరస్పర సహకరించుకునే కొత్త సంస్కృతి వేళ్లూనుకుంటోంది. హితవాదిగా చెప్పుకునే ఢిల్లీ ముఖ్యమంత్రి కూడా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మూడు డేరాలను సందర్శించారు. డేరాల మాటున చీకటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నవారు, అరెస్టు అవుతున్నవారి సంఖ్య స్వల్పంగా ఉంటోంది.

పంజాబ్‌లాంటి రాష్ట్రాల్లో డేరాలకు ఆదరణ పెరగడానికి ప్రధాన కారణం దళితులను హిందు, గురుద్వార్, చర్చి, మసీదుల్లోకి అనుమతించకపోవడమే.ఇప్పటికి కూడా వారికి చాలాచోట్ల అనుమతి లేదు. దేశవ్యాప్తంగా 16 శాతం దళితులు ఉంటే ఒక్క పంజాబ్ రాష్ట్రంలోనే 33 నుండి 34 శాతం వరూ దళితులు ఉన్నారు. వీరికి డేరాల్లోకి అనుమతి ఉండడంతో వాటిలోకి ప్రవేశించడం ఆచారంగా మారింది పైగా డేరాల్లో ఏ మతస్తులు కూడా తక్కువ కులాల వారిని తక్కువ చేసి చూడరు. అలా చూడకూడదని, ప్రజలంతా సమభావంతో మెలగాలని డేరాల్లో బోధిస్తారు. ఈ నేపథ్యంలో డేరాల సంస్కృతినచ్చే ప్రజలు ఎక్కువగా ఉన్నారు. పంజాబ్ రాష్ట్రంలో విస్తరించిన డేరాలకు అర్థం చెప్పాలంటే ఆధ్యాత్మిక అంశాలను గూర్చి బోధించే గురువుండే గుడారం. ఒక్కో ఆధ్యాత్మిక గురువుది ఒక్కో గుడారం. ప్రతీ గుడారానికి ఒక పేరుటుంది. గుళ్లు, గోపురాల్లాగానే గుడారాలు ప్రత్యేకమైన ఆకృతిని కలిగి ఉంటాయి. మతాలకు, డేరాలకు ప్రత్యక్ష సంబంధం ఏమ ఈ ఉండదు. ఆయా మతాల విశ్వసించే గురువులను బట్టి వారి బోధనలు ఉంటాయి. పంజాబ్‌లో 10 వేలకు పైగా డేరాలు ఉంటాయని అంచనా. అత్యాచారం కేసుల్లో అరెస్టై జైల్లో ఊచలు లెక్కపెడుతున్న గుర్మిత్ రామ్ రహీమ్‌సింగ్‌ది అందులో ఒక డేరా. దేవుళ్లు, మతాలు అన్ని సమానమని చెప్పడానికి తన పేరును ఆయన గుర్మిత్ రామ్ రహీమ్‌సింగ్‌గా మార్చుకున్నారు. డేరాలకు సిక్కు, క్రిస్టియన్, ముస్లిం లేదా బౌద్ధమతస్తుడు ఎవరైనా నాయకుడిగా అంటే గురువుగా ఉండ వచ్చు. ఆ డేరాలకు తాను గురువన్న హోదాలో ప్రజలకు ప్రబోధనలు చేయవచ్చు. ఎక్కువగా చాలా డేరాల్లోని గురువులు అన్ని మతాల్లో ఉన్న మంచి అంశాలను ఎంపిక చేసుకుని బోధించడం వల్ల అవి ప్రజలను ఎక్కువగా ఆకర్షిస్తున్నాయి. అన్ని మతాల వారికి ఆహ్వానం ఉండడంతో డేరాలకు వెళ్లే ప్రజల సంఖ్య క్రమేపీ పెరగుతోంది.

ట్రాన్స్‌జెండర్ల నియామకంపై ట్రంప్ సంచలన నిర్ణయం

చెన్నై, ఆగస్టు 26, ప్రభాతవార్త : అమెరికా అధ్యక్షుడు డొలాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా హయాంలో తీసుకున్న నిర్ణయానికి స్వస్తి పలుకుతూ అమెరికా మిలటరీలో ట్రాన్స్ జెండర్ల నియామకం చేపట్టొద్దని పేర్కొన్నారు. ఈ మేరకు ట్రాన్స్ జెండర్ల నియామకం చేపట్టొద్దని పేర్కొన్నారు. ఈ మేరకు ట్రాన్స్ జెండర్ల రిక్రూట్‌మెంట్‌పై నిషేధం విధిస్తూ సంబంధింత మెమొరాండంపై ట్రంప్ సంతకం చేశారు. ట్రాన్స్ జెండర్లకు మిలటరీలో ఉద్యోగాలు కల్పించి రక్షణశాఖ విధివిధానాలను చెడగొట్టారని ఒబామాపై ట్రంప్ విమర్శలు చేశారు. విభాగాల పాలసీలను గుర్తించడంలో గత పాలకులు విఫలమయ్యారని ఎద్దేవా వేశారు. అందుకే తాను ట్రాన్స్ జెండర్ల నియామకంపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. దీనివల్ల మిలటరీపై ఎలాంటి తీవ్రమైన ప్రభావం ఉండదని ట్రంప్ పేర్కొన్నారు. ఈ విషయంపై గత నెలలలోనే ట్విటర్ ద్వారా తన నిర్ణయాన్ని వెల్లడించిన ట్రంప్ తాజాగా మెమొ రాండంపై సంతకం చేశారు. ఈ మేరకు శ్వేతసౌధం ఆ మెమొరాండంను విడుదల చేసింది. మిలటరీలో ట్రాన్స్ జెండర్ల నిషేధంపై 2018 ఫిబ్రవరి 21లోగా ప్రణాళిక రూపొందించాలని ట్రంప్ పేర్కొన్నారు. ఈ నిషేధాన్ని 2018 మార్చి 23 నుంచి అమల్లోకి తీసుకురావాలని చెప్పారు. ట్రాన్స్ జెండర్లకు మిలటరీలో స్థానం కల్పిస్తూ గతేడాది ఒబామా నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు ట్రంప్ నిర్ణయంపై డెమొక్రటిక్ నేతలు విమర్శల వర్షం కురిపిస్తున్నారు. అమెరికా మిలటరీని అవమానించేలా ట్రంప్ మెమొరాండం తీసుకొచ్చారని ఆరోపించారు.



వివాదాస్పద బాబాలు..రాసలీలలతో దొరికిపోయిన ఉదంతాలు

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: ఇద్దరు మహిళలపై జరిగిన అత్యాచారం కేసులో దోషిగా తేలిన వివాదాస్పద అధ్యాత్మిక గురువు డేరా సచ్చా సౌదా అధినేత గుర్మీత్ రాం రహీం సింగ్‌కు మరో రెండు రోజుల్లో సిబిఐ కోర్టు శిక్షను ఖరారు చేయనుండగా ఇటువంటి కేసుల్లో ఇరుక్కుని అనేక మంది దొంగ బాబాలు అరెస్టవడం లేదా జైలు పాలైన ఘటనలు జరిగాయి. 15 ఏళ్ల క్రితం నాటి కేసులో గుర్మీత్‌దోషిగా తేలడం తెలిసిందే. మహిళలపై అత్యాచారాలకు పాల్పడడం లేదా వారిని వేధించిన కేసుల్లో బాబాలు పోలీసులకు దొరికిపోవడం ఇదేం తొలిసారి కాదు. ఈ నేరాల్లో ఇరుక్కుని జైలు పాలైన బాబాలలో మొదటగా చెప్పాల్సింది కర్నాటకు చెందిన వివాదాస్పద అధ్యాత్మిక నేత స్వాతి నిత్యానంద. ఓ నటీతో నిత్యానంద కామకేళి వీడియో ఒకటి 2010లో వెలుగు చూడడం సంచలనం రేపింది. ఈ కేసులోనే నిత్యానందను పోలీసులు అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఆ తరువాత కొంతకాలానికి ఇతను బెయిలుపై విడుద ల్యాడు. ఈ కేసులో నిత్యానందకు లైంగిక సామర్థ్యం పరీక్షలు కూడా జరిగాయి. ఈ కేసు విచారణ ఇంకా జరుగుతోంది. కాగా మరో వివాదాస్పద గురువు ఆశారాం బాపు గురించి అందరికి తెలిసిందే. ఉత్తరాది రాష్ట్రానికి చెందిన ఇతను 16ఏళ్ల ఓ మైనర్ బాలికపై అత్యాచారం కేసులో అరెస్టయ్యాడు. ఆ బాలికకు దెయ్యం పట్టిందని నమ్మించి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదుపై కేసు నమోదుచేసిన యుపి పోలీసులు ఆశారాం బాపును కటకటాల్లో నెట్టారు. ఆశారాం బాపు ప్రస్తుతం జైల్లో వున్నాడు. కాగా మరో శృంగార స్వామి శ్రీలంకకు చెందిన స్వామతి ప్రేమానంద ఇదే కోవలోకి వస్తాడు. శ్రీలంకలో అనేక నేరా లకు పాల్పడ్డ ఇతను 1990 దశకంలో ఇండియాకు పారిపోయి వచ్చి ఇక్కడ పలుచోట్ల ఆశ్రమాలు ఏర్పాటు చేశాడు. 1994లో ఇతని ఆశ్రమం నుంచి పారిపోయి వచ్చిన ఓ మైనర్ బాలిక తనపై స్వాతి అత్యాచారానికి పాల్పడ్డాడని, తాను గర్భవతినని చెప్పడంతో ఇతగాడి లీలలు వెలుగు చూశాయి. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు విచారణ చేబట్టగా ఇతగాడు 13మంది బాలికలపై అత్యాచారానికి పాల్పడినట్లు తేలింది. దీంతో 1997లో ఇతనికి జీవిత ఖైదు విధిం చగా 2011లో జైలులో వుండగానే చనిపోయాడు. కాగా ఉత్తరాది రాష్ట్రానికి చెందిన మరో వివాదాస్పద గురువు స్వాతి అమృత చైతన్య పైనా అనేక మంది మహిళలు లైంగిక దాడులపై ఆరోపణలు చేశారు. ఇందులో కొందరు మైనర్ బాలికలు కూడా వున్నారు. ఇతనికి 16 ఏళ్ల జైలు శిక్ష విధించారు. కాగా మరో గోల్‌మాల్ బాబా హర్యానాకు చెందిన సాధు రాంపాల్ కూడా ఇదే కోవలోకి వస్తాడు. తన ఆశ్రమంలోని కొందరు మహిళలపై ఇతను అత్యాచారం చేయడంతో పాటు వారిని హత్య చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. 2014లో పోలీసులు విచారణ చేబట్టి ఆరుగురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. ఇతన్ని అరెస్టు చేసి జైలుకు తరలించారు. ఇతనికి సంబంధించిన కేసు విచారణలో వుంది.

హర్యానా సిఎం ఖట్టర్‌ను తప్పుబట్టిన హైకోర్టు

ఛండీగడ్, ఆగస్టు 26 : రాష్ట్రంలో ముందుస్తు హెచ్చరికలు ఉన్నా తగిన చర్యలు తీసుకోని కారణంగానే 32 మంది అమాయకులు మరణించారంటూ హర్యానా హైకోర్ట్ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఖట్టర్, ప్రధాని మోడీలతపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. హర్యానాలో డేరాబాబా అనుచరులు చేస్తున్న ఆందోళన ఉద్రిక్త పరిస్థితులపై దాఖలైన ప్రజా ప్రయోజన వాజ్యాన్ని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎస్ఎస్. సరోన్ నేతృత్వంలో జస్టిస్ అవినేఝింగాన్, జస్టిస్ సూర్యకాంత్గల ధర్మాసనం హర్యానా హైకోర్టు ఈ అంశంపై ప్రధాని స్పందన సరిలేదని, అతను కేవలం బిజెపికే కాదు యావత్ భారతదేశానికి ప్రధానిగా గుర్తుంచుకోవాలంటూ తీవ్రంగా వ్యాఖ్యానించింది. అత్యాచార కేసులో డేరా సచ్చసౌథా అధిపతిపై పంచకుల కోర్టు తీర్పు ఇచ్చిన కొద్ది సేపటికే రాష్ట్రంలో హింసాకాండ చెలరేగటం సిఎం ఖట్టార్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ భద్రతా వైఫల్యమేనని మండి పడింది. ఉగ్రవాదం, హింసాత్మక కార్యకలాలపై వేగవంతంగా స్పందించే మీరు రాష్ట్రంలో హింస చెలరేగుతున్నా మీరే ఆందోళనకారులకు లొంగిపోయినట్లుందని, అందుకే ప్రయివేటు ప్రభుత్వ ఆస్తుల విధ్వంసం జరిగిందంటూ హర్యానా రాష్ట్ర

హింసాకాండను అదుపు చేయలేకపోయారని ఆగ్రహం 'డేరా' బాబా ఆస్తులు అమ్మి బాధితులకు నష్ట పరిహారం ఇవ్వాలని హైకోర్టు ఆదేశం

పోలీసులపై హైకోర్టు ధర్మాసనం మండిపడింది. నిందితులకు కోర్టులు శిక్ష వేయటం సర్వ సాధారణం అయిన ఈ పరిస్థితిని రాజకీయ లబ్దికోసం ప్రభుత్వమే పరిస్థితి ఉద్రిక్తం చేసేలా చూస్తున్నట్లు కనిపిస్తోందని ఘాటైన వ్యాఖ్యాలు చేసింది. హర్యానా పంజాబ్‌లలో డేరా బాబా నిర్వహిస్తున్న వ్యవహారాలు, ఆస్తులు, ఆదాయాలు, బ్యాంకు ఖాతాలతో సహా అన్ని చర, స్థిర వివరాలను తమ ముందు ఉంచాలని, తదుపరి ఈ ఆస్తులను ఏం చేయాలన్నది నిర్ణయించి ప్రకటిస్తామని హైకోర్టు ధర్మాసనం పంజాబ్, హర్యానా రాష్ట్రాల పోలీసు డిప్యూటి కమిషన్లను ఆదేశించింది. ఇరురాష్ట్రాలలో జరుగుతున్న అల్లర్ల కారణంగా ఆస్తులు కోల్పోయిన వారిని గుర్తించి వారు తగిన నష్టపరిహారం పొందేలా వారిని క్లయిమ్ చేసుకునేందుకు అనువుగా పిలవాలని సూచించింది. దీంతో డేరా ఆస్తులను స్వాధీనం చేసుకుని అల్లర్ల బాధితులకు పరిహారంగా చెల్లించే ఆస్కారం ఉన్నట్లు వినవస్తోంది.

పురాతన పంచలోహ విగ్రహం స్వాధీనం

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: శ్రీకృష్ణ దేవరాయ కాలం నాటి పురాతన పంచలోహ విగ్రహాన్ని స్మగ్లింగ్ చేస్తున్న ఓ వ్యక్తిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ద్వార పాలకుడి రూపంలో వున్న ఓ పంచలోహ విగ్రహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ చీఫ్ లింబారెడ్డి శనివారం మీడియాకు వెల్లడించారు. విజయవాడలోని గౌతమినగర్‌కు చెందిన నీలకంటి వెంకటేశ్వరరావు (43) ఓ చిరు వ్యాపారి. తన వ్యాపారంలో పెద్దగా లాభాలు లేక పోవడంతో సునాయసనంగా డబ్బులు సంపాదించే మార్గాన్ని అన్వేషించగా విజయనగరం నివాసి అయిన ఇతని స్నేహితుడు శ్రీనివాసరావు తారస పడ్డాడు. ఈ సమయంలోనే శ్రీనివాస రావు తన వద్ద 15వ శతాబ్దం కాలం నాటి పంచలోహ విగ్రహం వుందని చెప్పాడు. ఈ విగ్రహం శ్రీకృష్ణ దేవరాయ కాలం నాటిదని, దీని విలువ బహిరంగ మార్కెట్లో కోటి రూపాయల వరకు వుంటుందని చెప్పాడు. ఈ విగ్రహాన్ని మంచి ధరకు అమ్మాలని, ఇందులో తనకు 40 శాత ం వాటా కావాలని శ్రీనివాసరావు కొరగా వెంకటేశ్వరరావు అంగీకరించాడు. దీని తరువాత మూడు నెలల క్రితం ఈ పంచలోహ విగ్రహాన్ని విక్రయించేందుకు వెంకటే శ్వరరావు విజయవాడ, విజయనగరంతో పాటు పలు ప్రాంతాలలో ప్రయత్నించి చివరగా హైదరాబాద్‌లోని నాగోల్‌లో గల తన స్నేహితుడి ఇంటికి వచ్చాడు. గురువారం వెంకటేశ్వరరావు పంచలోహ విగ్రహాన్ని తీసుకుని కుల్సుంపురాలోని గోపిహోటల్‌కు వచ్చాడు. దీనిపై సమాచారం అందుకున్న పశ్చిమ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి అతన్ని పట్టుకున్నారు. అతని నుంచి విగ్రహాన్ని స్వాధీనం చేసుకుని, నిందితుడిని తదుపరి విచారణకు కుల్సుంపురా పోలీసులకు అప్పగించారు. ఈ విగ్రహాన్ని పురావస్తు శాఖకు అప్పగించారు.



పంచలోహ విగ్రహంతో పాటు పోలీసులకు దొరికిన నిందితుడు

తక్కువ ధరలకు విమానం టికెట్ల పేరిట మోసం

సైబరాబాద్ పోలీసులకు చిక్కిన ముగ్గురు ఢిల్లీ నేరగాళ్లు

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: పర్యాటక ప్రదేశాలను తిలకించేందుకు ఇష్టపడే వారిని టార్గెట్ చేసుకుని వారికి తక్కువ ధరలకు విమాన టికెట్లు ఇస్తామని నమ్మిస్తూ నిండా ముంచుతున్న ఢిల్లీకి చెందిన ఓ ముఠాను సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ముఠాకు చెందిన ముగ్గురి నుంచి పోలీసులు పలు పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. సైబరాబాద్ కమిషనర్ సందీప్‌శాండిల్యా దీనికి సంబ ధించిన వివరాలను శనివారం మీడియాకు వెల్లడించారు. కెపిహెచ్‌బి కాలనికి చెందిన కామేశ్వరరావు తన కుటుంబంతో కలిసి ఉత్తరాది రాష్ట్రాలలోని పర్యాటక ప్రాంతాలను సందర్శించాలని నిర్ణయించుకుని ఇందుకు అనువుగా ఉన్న ట్రావెల్స్ గురించి ఆరా తీస్తున్న సమయంలో ఢిల్లీకి చెందిన యాత్రకం అనే సంస్థ గూగుల్‌లో కనిపించింది. ఈ సంస్థ ప్రతినిధిగా చెప్పుకున్న రాహుల్ పాఠక్ తక్కువ ధరలకు విమాన టికెట్లు ఇప్పిస్తానని నమ్మించాడు.

తమసంస్థ ఈ విషయంలో యాత్రి కులకు అన్ని విధాల సహకరిస్తుందని నమ్మ బలి కాడు. ఇతని మాటలు నమ్మిన కామేశ్వరరావు గత జూన్ నెల 13, 14, 19వ తేదీలలో మూడు విడతలుగా లక్షా 28 వేల రూపాయలు రాహుల్ పాఠక్ సూచించిన బ్యాంకు ఖాతాకు డిపాజిట్ చేశాడు. దీని తరువాత రాహుల్ పాఠక్, కామేశ్వ రరావు మెయిల్‌కు విమాన టికెట్ల రూపంలో నకిలీ టికెట్లు పంపాడు. దీని తరువాత కామే శ్వరరావు స్నేహితుడు వరుణ్‌పాల్ రాహుల్ పాఠక్‌కు ఫోన్‌చేయగా పొరపాటు జరిగిందని మరోసారి మెయిల్ ద్వారా టికెట్లు పంపగా అవి కూడా నకిలీవిగా తేలింది. దీనిపై వీరిద్దరు రా హుల్ పాఠక్‌ను నిలదీసేందుకు యత్నించగా అతను తన ఫోన్‌ను స్విచాఫ్ చేశాడు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన కామేశ్వరరావు గత జులై 19వ తేదీన దీనిపై సైబర్ క్రైం పోలీ సులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదుపై కేసు నమోదు చేసిన సైబర్ క్రైం పోలీసులు విచారణ చేబట్టగా ఈ గోల్‌మాల్‌కు పాల్పడింది ఢిల్లీకి చెందిన సూరజ్ నందన్, సౌరభ్‌సింగ్, నిరంజన్ కుమార్‌లుగా తేల్చారు. వీరికి రాహుల్ పాఠక్ అనే వ్యక్తి సహకరించగా ఈ మొత్తం ముఠాకు ఢిల్లీకే చెందిన అమిత్ అనే మరో వ్యక్తి నాయకుడుగా తేలింది.

ఈ కేసులో నిందితులను విచా రించేందుకు సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు ఢిల్లీకి వెళ్లగా సూరజ్ నందన్, సౌరభ్‌సింగ్, నిరంజన్ కుమార్‌లు పట్టుబడ్డారు. ఈ ముగ్గురికి ముఠా నాయకుడు అమిత్ ప్రతీ మోసానికి కొంత కమీషన్ ఇచ్చేవాడు. ఇందుకుగానూ వీరు తమ బ్యాంకు ఖాతాలను అతనికి ఇచ్చేవారు. కాగా అమిత్ చాలాకాలంగా ఇలాంటి మోసాలు చేస్తు న్నట్లు తేలింది. ఒకసారి మోసం చేసిన తరువాత కార్యాలయాలను మార్చడం, సెల్‌ఫోన్లను మార్చడం ద్వారా పోలీసులకు దొరకుండా అమిత్ జాగ్రత్త పడేవాడు. అమిత్ కోసం గాలిస్తున్నారు. ఈ తరహా మోసాల పట్ల ప్రజలు జాగ్రత్తగా వుండాలని కమిషనర్ కోరారు.



సూరజ్‌నందన్



సౌరభ్‌సింగ్



నిరంజన్‌కుమార్

అవినీతి అక్రమాలకు కేంద్రం అండ

విదేశాల్లో డబ్బు దాచిన వారికి దన్ను: మీడియాతో సురవరం సుధాకర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: కేంద్రంలో కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం అవినీతిపరులు, అక్రమార్కులకు అండగా నిలుస్తున్నదని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి ఆరోపించారు. విదేశాల్లో వేల కోట్ల రూపాయలను దాచిపెట్టిన వారికి కేంద్రం కొమ్ముకాయడమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శమన్నారు. ఇందులో అధికారపార్టీకి చెందిన నేతలున్నారని తెలిపారు. ఈ అంశాలపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రజలకు తగిన జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. సిపిఐ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సురవరం మాట్లాడుతూ అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారిన బిజెపి అవినీతి రహిత ప్రభుత్వంగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రమణసింగ్‌పై సహారా విషయంలో అనేక ఆరోపణలు వచ్చాయని తెలిపారు. ఇప్పటివరకు ఈ సిఎంపై కేంద్రం ఎలాంటి చర్యలకు దిగలేదని విమర్శించారు. ప్రధాని మోడీ బిజెపి మద్దతుదారులకు ఒక రకమైన నీతిని ఇతర పార్టీలకు చెందిన వారికి మరో నీతిని అవలంభిస్తున్నారని విమర్శించారు. నాన్ ఫార్మేన్స్ రిసెర్చ్ పేరుతో దేశంలోని పలు కార్పొరేట్ కంపెనీలకు ఇచ్చిన అప్పులును కేంద్రం రద్దు చేసిందన్నారు. కానీ అదే రీతిలో రైతులకు చెందిన అప్పులను రద్దు చేయాలంటే ఆర్‌బీఐ. బ్యాంకులు అడు చెప్తున్నాయనే సాకులతో తప్పించుకుంటున్నారని ధ్వజమెత్తారు. పానామా పేపర్స్ విషయంలో ఐస్ ల్యాండ్ ప్రధానితో పాటు పాకిస్థాన్ ప్రధాని కూడా రాజీనామా చేశారని మన దేశంలో ఇదే విధానం కొనసాగాలన్నారు. కేంద్రం అనుసరిస్తున్న విధానాలను ఎండగట్టేందుకు నిరసన ప్రదర్శనలకు ప్రజల మద్దతును కూడగట్టేందుకు పార్టీ శ్రేణులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రాంరహీంసింగ్ కేసులో 36 మందిని పోలీసులు చంపడం కేంద్రం వైఫల్యమన్నారు. తెలంగాణలో అప్రజాస్వామిక పాలన సాగుతుందని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌లో నంద్యాల శాసనసభకు జరిగిన ఉప ఎన్నికలు జుగుప్సాకరంగా సాగాయని ఆశ్యర్యాన్ని వ్యక్తం చేశారు.

కోపైలట్‌కు గుండెపోటు

శంషాబాద్‌లో అత్యవసరంగా ల్యాండ్ అయిన ఖతర్ విమానం

శంషాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: దోహా నుంచి బాలి వెళ్లాల్సిన ఖతర్ ఎయిర్‌వేస్‌కు చెందిన విమానం శనివారం తెల్లవారుజామున శంషాబాద్ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎమర్జన్సీ ల్యాండింగ్ అయింది. విమానంలోని క్రూటీం సభ్యుడు కోపైలట్ ఒకరికి గుండెపోటు రావడంతో అది గమనించిన పైలట్ వెంటనే అప్రమత్తంగా వ్యవహరించి విమానాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేశాడు. బాధితున్ని వెంటనే ప్రత్యేక వాహనంలో జూబ్లీహిల్స్‌లోని ఓ ఆసుపత్రికి తరలించారు. విమానం ల్యాండ్ అయిన సమయంలో దాదాపు 225 మంది ప్రయాణికులు ఉన్నారు. వీరందరు క్షేమంగా వున్నారు. ఖతర్ ఎయిర్‌వేస్‌కు చెందిన ఈ విమానం అనంతరం బాలి బయలుదేరి వెళ్లింది.

వచ్చే ఎన్నికల్లో మళ్లీ అధికారం మాదే



శనివారం హైదరాబాద్‌లో మాట్లాడుతున్న బిజెపి ప్రధాన కార్యదర్శి రాంమాధవ్. చిత్రంలో కేంద్ర మంత్రి దత్తాత్రేయ, ఆ పార్టీ నేతలు

- తెలంగాణలో ఎంపీ స్థానాలన్నింటిలో విజయం
అధిక సంఖ్యలో ఎమ్మెల్యేలూ గెలుస్తాం!:
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్

హైదరాబాద్, ఆగష్టు 26 ప్రభాతవార్త: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సొంతబలంతోపాటు మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తామని, తెలంగాణలోని ఎంపీ స్థానాలన్నింటిలో విజయం సాధించడంతోపాటు అధిక సంఖ్యలో అసెంబ్లీ సీట్లను సాధిస్తామని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి రాంమాధవ్ ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపిది సునాయాస విజయమని ప్రతిపక్షాలే చెబుతున్నాయన్నారు. ఏఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్‌గాంధీకి ఈ విషయం మరింతగా తెలుసునని ఆయన పేర్కొన్నారు. రెండునెల్లో గుజరాత్, త్వరలో చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఎన్నికలు ఉన్నాఎలాగో ఓడిపోతామనే ఉద్దేశ్యంతో ఆయన ఆరాష్ట్రాల్లో పర్యటించడం లేదని ఎద్దేవా చేశారు. 201 ఎన్నికల్లో ముగ్గురు నేతల సహకారంతో బిజెపి కేంద్రంలో అధికారంలోకి వస్తుందని చెప్పిన రాంమాధవ్..ఆముగ్గురిలో ఒకరు ప్రధాని మోడీ, మరోకరు బిజెపి జాతీయ అధ్యక్షులు అమిత్‌షా కాగా, మూడో వ్యక్తి రాహుల్‌గాంధీ అని చమత్కరించారు. కాంగ్రెస్‌ను రద్దు చేయాలనీ మహాత్మాగాంధీ చెప్పినా 70 ఏళ్లలో ఆపార్టీనేతలు అలా చేయలేదని, కానీ రానున్న ఐదేళ్లలో చిత్తశుద్ది ఉన్ననేత రాహూల్‌గాంధీ సారథ్యంలో కాంగ్రెస్ రద్దు కానుందని రాంమాధవ్ వ్యగ ్యంగా పేర్కొన్నారు. కేంద్రంలో బిజెపి గెలుపు విషయంలో ఎలాంటి సంశయాలు అవసరంలేదని తేల్చిచెప్పారు. బిజెపి నగర అధ్యక్షులు, ఎమ్మెల్సీ ఎన్. రాంచందర్‌రావు అధ్యక్షతన శనివారం సాయంత్రం సికింద్రాబాద్‌లో నిర్వహించిన నవభారత్ నిర్మాణ సభ'కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాజకీయాలు చారిటీ కోసం కాదన్న మాటకు కట్టుబడి ఉన్నానని రాంమాధవ్ స్పష ం చేశారు. అధికారం కోసమే రాజకీయ పార్టీలు పనిచేయాలనీ. పార్టీలు ఉన్నదే అధికారం కోసమని ఆయన వ్యాఖ్యానించారు. అయితే 2022 నాటికి దేశాన్ని పేదరికం, కుల, మత, ఉగ్రవాద, అవినీతిరహిత నవభారత్ నిర్మాణాన్ని బిజెపి సంకల్పించిందని ప్రకటించారు. ఈ5ఏళ్లలో దీనికోసం పార్టీ కార్యర్తలు సంకల్పంతో పనిచేయాలన్నారు. ఈసందర్బంగా కార్యకర్తలతో ఆయన నవభారత్ సంకల్ప్ సిద్ది ప్రతిజ్ఞ చేయించారు. ప్రస్తుతం దేశానికి మచ్చలేని ప్రధాని మోడీ సమర్థ నాయకత్వం ఉందన్నారు. మోడీ పాలనపై అవినీతి ఆరోపణలు చేసే దుమ్మదైర్యం ప్రపంచంలో ఎవరికి లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాల మాదిరిగా పేదరికాన్ని తగ్గించడం కాకుండా, దాన్ని నిర్మూలించే దిశగా మోడీ ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. ప్రధాని మోడీ పిలుపుమేరకు నవభారత్ నిర్మాణానికి పార్టీ కార్యకర్తలంతా కృషి చేయాలనీ రాంమాధవ్ పిలుపునిచ్చారు.

సిఎం కేసిఆర్ ఇంటలీజెంట్!..

తెలంగాణ సిఎం కేసిఆర్ చాలా చురుకైన వ్యక్తి అని, కేంద్రంలోని ఢిల్లీ సర్కారును, ప్రధాని మోడిని పొగడటంలో ఆయన ఎప్పుడు ముందుంటారని రాంమాధవ్ పేర్కొన్నారు. పక్కన ఉన్న హర్యానా సిఎం గ్రీటింగ్స్ రాకముందే తెలంగాణ సిఎం గ్రీటింగ్స్ మోడీకి చేరుకుంటాయని ఇది మంచి సంప్రదాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్రంతో సత్స ంబంధాలు కలిగి ఉండాలనీ, అయితే రాజకీయాలు రాజకీయాలేనన్నారు. ఎన్నికల్లో అధికార పార్టీ వైఫల్యాలను బిజెపి నిలదీసి తీరుతుందన్నారు. సిఎం కేసిఆర్ 10 జిల్లాలను 31 జిల్లాలు చేసి మంచి పనిచేశారనీ, కానీ అందులో 21 జిల్లాలు అత్యంత వెనుకబడి ఉన్నాయన్నారు. పార్లమెంటులో కశ్మీరీ పండిట్ల హక్కుల కోసం మాట్లాడుతున్న కాంగ్రెస్, టిఆర్ఎస్ హైదరాబాద్‌లో మతతత్వ మజ్లిస్‌తో అంటకాగుతున్నాయని ఆయన ఆరోపించారు. తెలంగాణ అభివృద్దికి సిఎం కేసిఆర్ మరింత బాధ్యతాయుతంగా పనిచేయాల్సి ఉందని రాంమాధవ్ హితవు పలికారు. రూపాయికి కిలో బియ్యం ఇచ్చి హోర్డింగ్‌లు పెట్టుకోవడ కాదు..పేదలు తమ కాళ్లపై తామే నిలబడి ఆర్థికంగా అభివృద్ది చెందేలా కార్యక్రమాలు అమలు చేయాలని సూచించరాడు. పేదల ఆర్థికాభివృద్దే లక్ష్యంగా మోడీ ప్రభుత్వం స్టార్టప్, స్టాండప్ ఇండియా, ముద్ర యోజన పథకాలు అమలు చేస్తుందని రాంమాధవ్ వివరించారు.

కేంద్ర మంత్రి బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ హైదరాబాద్ ఇప్పటికీ టెర్రరిజానికి కే ంద్రబిందువుగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. టెర్రరిజం నుంచి హైదరాబాద్‌ను విముక్తి చేయాల్సి న అవసరం ఉందన్నారు. ప్రధాని మోడీ పిలుపునిచ్చిన నవభారత్ నిర్మాణం కోసం కార్మిక శాఖమంత్రిగా దేశంలోని 50 కోట్ల మంది కార్మికులకు మేలు చేసే కార్యక్రమాలు చేపడుతామని ప్రకటించారు. క్విట్‌ఇండియా ఉద్యమం తరహాలో దేశం నుంచి అవినీతిని పారద్రోలే ఉద్యమాన్ని చేపట్టాలని కార్యకర్తలకు దత్తన్న పిలుపునిచ్చారు. సభకు పెద్దసంఖ్యలో ముస్లిం మహిళలు హాజరుకావటంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు డా.కె. లక్ష్మణ్ మాట్లాడుతూ నిజాంను ఎదిరించి పోరాడిన యోధులకు, అమరులకు రాష్ట్ర ప్రభుత్వం తగిన గుర్తింపునివ్వటం లేదని ఆరోపించారు. మజ్లిస్‌తో అంటకాగుతున్న టిఆర్ఎస్ ప్రభుత్వం సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచనదినాన్ని అధికారికంగా నిర్వహించకుండా ప్రజల మనోభావాలను దెబ్బతీస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసమావేశంలో బిజెపి ఎల్పి నేత కిషన్‌రెడ్డి, పార్టీ ఎమ్మెల్యేలు చింతల రాంచంద్రారెడ్డి, రాజాసింగ్, బిజెపి రాష్ట్ర, నగర నేతలు భారీగా కార్యర్తలు పాల్గొన్నారు.

ప్రపంచ ఛాంపియన్‌షిప్

సెమీస్‌లో సైనా ఓటమి



గ్లాస్గో: ప్రపంచ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల సెమీస్‌లో భారత షట్లర్ సైనా నెహ్వాల్ నిరాశ పరిచింది. తన ప్రత్యర్థి జపాన్ షట్లర్ నొజోవా ఒకుహర చేతిలో ఓటమిపాలైంది. ఎన్నో ఆశల మధ్య సెమీస్‌లోకి అడుగుపెట్టిన సైనా తొలి గేమ్‌లో దూకుడు ప్రదర్శించి విజయాన్ని సొంతం చేసుకుంది. తొలి గేమ్‌లో జపాన్ షట్లర్ ఒకుహరాపై 21-12తేడాతో సైనా గెలుపొందింది. ఆ తర్వాత వరుస గేముల్లో 17-21, 10-21తో వరుస గేముల్లో ఓటమి పాలైంది. తొలుత రెండో గేమ్ ఉత్కంఠ భరితంగా సాగింది. ఒకానొక సమయంలో ఇద్దరి మధ్య పాయింట్లు సమానమైనప్పటికీ చివరికి ఒకుహరనేపై చేయిగా నిలిచి 21-17 తేడాతో విజయాన్ని సొంతం చేసుకుంది. ఇక నిర్ణయాత్మక మూడో గేమ్‌లో ఒకుహర మొదటి నుంచి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. మూడో గేమ్‌లో సైనాపై 21-10పాయింట్లతో ఒకుహర విజయం సాధించి ఫైనల్‌కు చేరుకుంది. శుక్రవారం జరిగిన క్వార్టర్స్‌లో స్కాట్లాండ్ క్రీడాకారిణి గిల్‌మార్‌పై విజయం సాదించి సెమీస్‌లోకి అడుగుపెట్టిన సైనా కాంస్యపతకంతో సరిపెట్టుకుంది.

ప్రపంచ బ్యాడ్మింటన్ నుంచి శ్రీకాంత్ ఔట్



గ్లాస్గో: ప్రపంచ బా ్యడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో పతకం సాధించాలన్న స్టార్ షట్లర్ తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ కల నెరవేరలేదు. శుక్రవారం గ్లాస్గోలో జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్‌లో తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ ఓటమిపాలయా ్యడు. కొరియాకు చెందిన ప్రపంచ నెం.1 సన్ వాన్ హో చేతిలో రెండు వరుస సెట్లలో ఓడిపోయాడు. రెండో సెట్‌లో హోరాహోరీగా పోరాడినా ఫలితం లేకపోయింది. తొలి గేమ్‌ను చేజార్చుకున్న కిదాంబి...రెండో గేమ్‌లో పుంజుకొని మంచి ఆటతీరును కనబరిచినప్పటికీ అనవసర తప్పిదాలతో మూల్యం చెల్లించుకున్నాడు. దీంతో 14-21, 18-21 తేడాతో పరాజయం చెంది టోర్నీ నుంచి నిష్క్రమించాడు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, సింగపూర్ ఓపెన్‌లలో వరుసగా టైటిళ్లను సొంతం చేసుకున్న శ్రీకాంత్ తనపై అంచనాలను పెంచేశాడు. ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో శ్రీకాంత్‌కు పతకం ఖాయమనే అనుకున్నారంతా...కానీ శ్రీకాంత్ క్వార్టర్ ఫైనల్‌లోనూ వెనుదిరగడంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. శ్రీకాంత్ నిష్క్రమణతో ఇప్పుడు దృష్టంతా పివి సింధు, పైనే ఉంది. మరి వీరిద్దరిలో ఎవరు పతకం తెస్తారో చూడాలి.

క్రెడిటంతా ధోనీదే : భువనేశ్వర్



పల్లెకెలె: శ్రీలంతో జరిగిన రెండో వన్డేలో అర్థసెంచరీ సాధించి భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడానికి సహచర ఆటగాడు ఎంఎస్ ధోనినే కారణమని పేసర్ భువనేశ్వర్ కుమార్ చెప్పాడు. తాను క్రీజులోకి వచ్చిన క్షణంలో తనకు ధోని ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చాడన్నారు. ముందు ఒత్తిడికి లోనుకాకుండా టెస్టు తరహా ఆటను ఆడమని ధోని తనకు సలహా ఇచ్చినట్లు అతను చెప్పాడు. ఇంకా చాలా ఓవర్లు ఉన్నాయనే విషయాన్ని గురు పెట్టుకోమన్నాడని, దీంతో తనపై ఒత్తిడిని తగ్గించుకునే ప్రయత్నం చేశానని వివరించాడు. ధోని చెప్పినట్లే క్రీజులో నిలబడటానికి తొలి ప్రాధాన్యతనిచ్చి ఒక్కో పరుగుతో ముందుకు సాగానని, ఆయన సలహాలతోనే విలువైన భాగస్వామ్యం నమోదైందని భువీ మీడియాకు వివరించాడు. ధోనీ సలహాలే టీమిండియా విజయానికి దోహదం చేశాయని భువనేశ్వర్ అన్నాడు. రెండో వన్డేల ఓటమి అంచుల వరకు వెళ్లిన భారత్‌ను గెలిపించడంలో భువీ పోరాట పటిమపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. క్రీజులోకి వచ్చిన భువనేశ్వర్ క్రికెట్ అభిమానులను ఆశ్చర్యాన్ని కలిగించింది. 131 పరుగులకే 7 వికెట్లు కోల్పోయిన దశలో 27ఏళ్ల భువనేశ్వర్ 53 పరుగులతో నాటౌట్‌గా నిలిచి టీమిండియాకు చిరస్మరణీయమైన విజయం అందించిన విషయం తెలిసిందే. ఓపెనర్లు శుభారంభం చేయడంతో భారత్ అలవోకగా విజయం సాధిస్తుందని అనుకున్నానని, అనూహ్యంగా వరుస వికెట్లు కోల్పోవడంతో ఓటమి కోరల్లో చిక్కుకుందని భువీ చెప్పాడు. ఈ తరుణంలో బ్యాటింగ్‌కు దిగిన తాను భారత్‌ను గెలిపిస్తానని ఊహించలేదని అన్నాడు. మిస్టర్ కూల్ ధోని తన దగ్గరకు వచ్చి సుదీర్ఘ ఫార్మట్ వలె ఒత్తిడి లేకుండా ఆడుకోమని చెప్పడంతో తాను స్వేచ్ఛగా బ్యాటింగ్ చేయగలిగానని చెప్పాడు. కెరీర్‌లో భువనేశ్వర్‌కిది తొలి అర్థశతకం కావడం విశేషం.

ప్రతినెలా వ్యాపారులతో సమావేశమవుతా

మంత్రి ఈటల



హైదరాబాద్,ఆగస్టు 26 ప్రభాతవార్త: వ్యాపార స్థులకు చెందిన వివిధ సమస్యల పరిష్కారంకోసం ప్రతినెల వారితో సమావేశ మవుతానని ఆర్థిక మంత్రి ఈటల రాజేందర్ పేర్కొన్నారు. సచివాలయంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, పత్తి, మిర్చి, పసుపు వ్యాపారస్థులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిఎస్‌టి అమలు మొదలైనా కూడా ఇంకా వ్యాపారులకు ఎదురవుతున్న అనుమానాలను నివృత్తి చేసేందుకు ఇకపై ప్రతినెల సమావేశ మవుతానని ఆయన ప్రకటించారు. పత్తి, మిర్చి, పసుపు పంటలను వ్యాపారస్థులు రైతుల నుంచి కొనుగోలు చేసేటప్పుడు టాక్స్ చెల్లించడం వల్ల పెట్టుబడి వ్యయం భారీగా పెరిగే అవకాశం ఉందని అలా కాకుండా తాము విక్రయించేటప్పుడు టాక్స్ చెల్లించే విధంగా వెసులుబాటు కల్పించాలని వ్యాపారులు మంత్రిని కోరుతు పలుసమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. జిఎస్‌టి కౌన్సిల్ సమావేశాలు నిరంతరం జరుగుతుంటాయని, సమస్యలను కౌన్సిల్‌లో వినిస్తానని మంత్రి వ్యాపారులకు హామీ ఇచ్చారు. అవగాహన లేని వారికి కమర్షియల్ టాక్స్ డెవలప్‌మెంట్ తరుపున అన్ని జిల్లాలలో అవగాహన కల్పిస్తామని, రెండు మూడు నెలల వరకు ఇబ్బంది ఉంటుందని ఆ తరువాత సులభం అవుతుందని (కమర్షియల్ టాక్స్) ప్రిన్సిపల్ సెక్రటరీ సోమేశ్‌కుమార్ పేర్కొన్నారు.

గణేశ ఉత్సవాలకు అన్ని వర్గాల వారు సహకరించాలి

పీస్ కమిటీ సభ్యులతో జరిగిన భేటీలో సిటీ కొత్వాల్ మహేందర్‌రెడ్డి వెల్లడి



శనివారం హైదరాబాద్‌లో శాంతి కమిటీ సభ్యులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న సిటీ కొత్వాల్ మహేందర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: జంట నగరాలలో కొనసాగుతున్న గణేష్ ఉత్సవాలకు అన్ని వర్గాల వారు సహకరించాలని పోలీసు కమిషనర్ మహేందర్ రెడ్డి కోరారు. గణేష్ ఉత్సవాలకు పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేసినప్పటికీ ప్రజల సహకారం, ఆయా ప్రాంతాలలోని శాంతి సంఘాలు, మైత్రి సంఘాల తో ద్పాటు ఎంతో ముఖ్యమని ఆయన తెలిపారు. బషీర్‌బాగ్‌లోని కమిషనర్ కార్యాలయంలో శనివారం నాడు నగరంలోని అన్ని ప్రాంతాలకు చెందిన శాంతి సంఘాల ప్రతినిధులతో కమిషనర్ భేటీ అయ్యారు.

ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ నగరం విశ్వ నగరమని, అన్ని వర్గాల వారు ఇక్కడ శాంతియుతంగా కలిసి జీవిస్తారని చెప్పారు. ప్రపంచ నగరాలలో హైదరాబాద్‌కు ఒక ప్రత్యేక స్థానం వుందని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో గణేష్ ఉత్సవాలు సాఫీగా సాగేందుకు అందరు సహకరించాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో అదనపు పోలీసు కమిషనర్ (శాంతి భద్రతలు) వివి శ్రీనివాస రావుతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

డేరా బాబాపై తీర్పు జైల్లోనే

గట్టి భద్రత మధ్య జైలుకు వెళ్తున్న జడ్జి

చండీగఢ్, ఆగస్టు 26: సాధ్వీల అత్యాచారాల కేసులో ఆధ్యాత్మి గురువు గుర్మీత్ రామ్ రహీం సింగ్‌పై చేసిన ఆరోపణలు రుజువు అయినట్లు హైకోర్టు తేల్చి చెప్పడంతో పంజాబ్, ఛండీగర్, హర్యానా రాష్ట్రాలలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థతుతల దృష్ట్యా సోమవారం వెలువరించాల్సి ఉన్న తన తీర్పును జడ్జి జగ్దీష్ సింగ్‌నే రోహతక్ నేరుగా జైలుకే వెళ్లి తన తీర్పును ప్రకటించనున్నారు. ఈ మేరకు హర్యానా డిపిపి బిఎస్ సంధు ఈ వివరాలను వెల్లడిస్తూ, రెండు రాష్ట్రాలలో డేరాబాబా భక్తులు చేస్తున్న విధ్వంసం మరింత విస్తరించే అవకాశాలున్నందున అవసరమున్నతవరకు న్యాయమూర్తే నేరుగా జైలుకు వెళ్లి ముద్దాయి సమక్షంలో తీర్పు వెలువరిస్తారని లేని పక్షంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డేరా బాబాకు శిక్ష ఖరారు చేసే అవకాశాలు కూడా లేకపోలేదని చెప్పారాయన.

న్యాయమూర్తికి ప్రత్యేక రక్షణ: దేరాబాబా అనుచరగణం చేస్తున్న విధ్వంస ఖాండను దృష్టిలో ఉంచుకుని శాంతి భద్రతలను పరిరక్షించే క్రమంలో హర్యానా ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని కేంద్ర హోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. అత్యాచార కేసులో దోషిగా దేరాబాబాను నిర్ణయించి న్యాయమూర్తిపైనా బాబా అనుచరులే దాదులకు దిగే ఆస్కారం ఉన్నట్లు సమాచాం ఉందని, తక్షణం హోంశాఖ వర్గాలతో చర్చించి జడ్జి రోహతక్‌కు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయాలని హర్యానా ప్రభుత్వానికి కేంద్రం ఆదేశించింది. ఇప్పటికే కేంద్ర ఆదేశాలు తమకు అందాయని, సోమవారం జైలు నుంచి కానీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కానీ తీర్పు ప్రకటించనున్న న్యాయమూర్తికి అవసరమైన భద్రత కలిపించేందుకు సిఐఎస్‌ఎఫ్ లేదా సీఆర్పీఎఫ్ బలగాలను వినియోగించనున్నట్లు హర్యానా పోలీసు శాఖ ఉన్నతాధికారి మీడియాకు చెప్పారు.

బిసి కమిషన్ చైర్మన్‌కు సాహితీ సాంస్కృతిక పురస్కారం

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: తెలుగు సాహిత్యంలో బహుముఖ ప్రజ్ఞతో తనదైన సాహిత్యాన్ని వెలువరించిన ప్రఖ్యాత రచయితలలో బిఎస్ రాములు ఒకరని అధికార భాషా సంఘం చైర్మన్ దేవులపల్లి ప్రభాకరరావు అన్నారు. బిసి కమిషన్ చైర్మన్ బిఎస్ రాములు గతితార్కిక భౌతికవాదంపై రాసిన తన రచనతో సామాజిక తత్వవేత్తగా గుర్తించబడ్డారని అన్నారు. బహుగ్రంథ కర్తగా నిరంతరం రాములు చేస్తున్న కృషి నవతరానికి మార్గదర్శకమని అన్నారు. పల్లేరు స్వయంప్రభ స్మారక సాహితీ సాంస్కృతిక పురస్కారాన్ని ఆయన తన చేతుల మీదుగా బిఎస్ రాములుకు అందించారు. పురస్కారాన్ని అందించడం తనకొన అరుదైన అవకాశమని అన్నారు. అమరజీవి పల్లేరు స్వయం ప్రభ 12వ వర్థంతి సందర్భంగా శనివారం వరంగల్ రూరల్ జిల్లా పరకాలలో ఆమె పేరటి ఇస్తున్న ప్రతిష్టాత్మకమైన ఈ పురస్కారాన్ని ఈ ఏడు రాములుకు అందజేశారు. ఈ కార్యక్రమానికి పురస్కార కమిటి అధ్యక్షులు డా.టి.శ్రీరంగస్వామి, నేషనల్ బుక్ ట్రస్ట్ సంపాదకులు డా.పత్తిపాక మోహన్, రయచిత్రి ఏరుకొండ శశిరేఖ, జి.గిరిజా, మనోహరబాబు కవులు, రచయితలు, సాహితీవేత్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సెప్టెంబరులో చీరెల పంపిణీకి శ్రీకారం

కలెక్టర్లతో వీడియో కాన్ఫ్‌రెన్స్ నిర్వహించిన సిఎస్

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని సెప్టెంబర్‌లో చేపట్ట నున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ.సింగ్ తెలిపారు. గ్రామాన్ని యూనిట్‌గా చేసి చీరల పంపిణీ చేపట్టాలని ఆయన కలెక్టర్లకు సూచించారు. సెప్టెంబర్ 18, 19 , 20 తేదీలలో మూడు రోజలపాటు చీరల పంపిణీకి చేపట్టాలన్నారు. బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంపై సీఎస్ శనివారం సచివాలంయలో జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్స్ రెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పేద మహిళలకు సుమారు 200 రూపాయల కోట్ల విలువ గల చీరలను 1,04,57,610 మంది పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆహార భద్రత కార్డులో నమోదై 18ఏళ్లు నిండిన మహిళ లందరికీ పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. కుల, మతాలకు అతీతంగా పంపిణీ జరుగుతుందన్నారు. ఈ చీరల పంపిణీని గ్రామస్థాయిలో నిర్వహిం చాలని తెలిపారు. పంపిణీ సమయంలో లబ్ధి దారులు ఫోటో గుర్తింపు కార్డులను చూపించాల్సి ఉంటుందన్నారు. ఆగస్టు 1వ తేదీ నాటికి ఆహార భద్రత కార్డుల అఫ్‌డేటేడ్ లిస్టు ప్రకారం పంపిణీ ఉంటుందన్నారు. మున్సిపాలిటీలలో పరిధిలో మున్సిపల్ కమిషనర్లు, ఇతర ప్రాంతాల్లో రెవెన్యూ అధికారులు ఈ పంపిణీకి బాధ్యత వహిస్తారని తెలిపారు. కలెక్టర్లు జిల్లా స్థాయి, గ్రామ స్థాయిలో చీరలను భద్ర పరచుటకు గోడౌన్లను గుర్తించాలని సూచించారు. గ్రామాలలో ప్రభుత్వ భవనాలు, గౌడౌన్లుగా గుర్తించాలన్నారు. జిల్లాలకు చీరల పంపిణీ వచ్చే వారం నుంచి ప్రారంభమవు తుందని తెలిపారు. సెప్టెంబర్ 15వ తేదీ వరక జిల్లా పాయింట్లకు చీరలు చేరుతాయని తెలిపారు. గ్రామాలలోని గోడౌన్లకు ఈ చీరలు 17వ తేదీలోగా పంపాలన్నారు. గ్రామ స్థాయిలో జిల్లా కలెక్టర్లు నియమించిన ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా పంపిణీ చేస్తామని చెప్పారు. పంపిణీ పూర్తిస్థాయిలో పారదర్శకంగా ఉండాలని తెలిపారు. జిల్లా కలెక్టర్లు బతుకమ్మ చీరల పంపిణీ ప్రణాళికలను వారం రోజుల లోపుగా రూపొందించాలని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. పంపిణీ విషయంలో సిబ్బందికి కూడా శిక్షణను ఇవ్వాలని తెలిపారు. ఈ పంపిణీ కోసం అవసరమైన బృందాలను కలెక్టర్లు సిద్ధం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్ జిల్లా పరిధిలో జీహెచ్ఎంసీ చీరలు పంపిణీ చేస్తుందన్నారు.

రెడ్డి హాస్టల్‌కు 5 ఎకరాల స్థలం కేటాయింపు

హైదరాబాద్,ఆగస్టు 26 ప్రభాతవార్త: ఆర్‌బివిఆర్‌ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రెడ్డి హాస్టల్‌కు రాష్ట్ర ప్రభుత్వం 5 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో సర్వేనెంబర్ 325కు అదనంగా ఈ స్థలం అదనం. ఇందుకు సంబంధించిన అలాట్‌మెంట్ జిఓను శనివారం హోంమంత్రి నాయిని నర్సింహ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షుడు డా. ఇ.రఘుపతిరెడ్డి, మాజీ ఎంఎల్‌సి ఎస్.ఇంద్రసేనారెడ్డిలకు నాయిని సెక్రటేరియట్‌లో అందజేశారు.

ఎస్‌ఎల్‌ఆర్ గన్‌తో కాల్చుకుని కానిస్టేబుల్ ఆత్మహత్య

ప్రభాతవార్త ప్రతినిధి / కరీంనగర్

ఆరోగ్య పరిస్థితులే కారణమా?



ఆత్మహత్య చేసుకున్న చంద్రయ్య మృతదేహం

సిటి అర్మూడ్ రిజర్వ్ విభాగానికి చెందిన కానిస్టేబుల్ ధూళం చంద్రయ్య (45) శనివారం రోజున ఎఆర్‌హెడ్ క్వాటర్‌లో ఎస్కాట్ డ్యూటిపై వెల్లుతూ ఎస్‌ఎల్‌ఆర్ గన్‌తో కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. హుటాహుటిన డిఐజి రవివర్మ, పోలీస్ కమీషనర్ విబి. కమలాసన్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. చంద్రయ్య గత ఆరు సంవత్సరాలుగా ఇన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో విధులు నిర్వర్తించి ఆగస్టు మాసంలో ఎఆర్ హెడ్‌క్వాటర్‌కు వచ్చారు. జిల్లా ఖారాగారం నుండి ఖైధీలు, ఇతర రోగులను ఎస్కాట్‌తో జిల్లా ప్రధాన ఆసుపత్రికి తీసుకువెల్లి చికిత్స చేయించి తిరిగి వారిని ఖరాగారంలో అప్పగించాల్సి వుంటుంది. కుటుంబ సమస్యలు మానసిక స్థితి సరిగాలేక గత కొన్ని రోజులుగా చికిత్స పొందుతున్న చంద్రయ్య బావుపేట నుండి రాంనగర్‌కు వచ్చి స్థిర నివాసం ఏర్పరుచుకున్నారు. ఆయనకు భార్య, ఒక కొడుకు, కూతురు వుంది. శనివారం ఉదయం 10గంటల వరకు నిరసంగా వున్నా చంద్రయ్య సహచరులతో సైతం సరిగ్గా మాట్లాడలేదు. డ్యూటీకి వెల్లేందుకు కార్యాలయం ఆవరణకు చేరుకుని ఎస్‌ఎల్‌ఆర్ గన్‌తో ఒక రౌండ్ కాల్చుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వగా హుటాహుటిన చేరుకున్నారు. ఒకట టౌన్ సిఐ తుల శ్రీనివాస్‌రావు దర్యాప్తు ప్రారంభించారు. పోలీస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు యం. సురేందర్, నాయకులు సిహెచ్. సాగర్ చంద్రయ్యకు నివాళి అర్పించారు.

మంత్రి కెటిఆర్‌కు మంచు లక్ష్మి లేఖ

హైదరాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త: నగరంలో వినాయక ఉత్సవాలపై నటి మంచు లక్ష్మి మంత్రి కెటిఆర్‌కు లేఖ రాసారు. వినాయక చవితి సందర్భంగా నగరానికి జరుగుతున్న నష్టం గురించి ఆమె తెలిపారు. మండపాలకు నిర్మిం చడానికి రోడ్లను తవ్వుతున్నారని, ఫిల్మ్‌నగర్ రోడ్ నం.1లో తాను ఆ దృష్యాన్ని చూసినట్లు ఆమె లేఖలో పేర్కొన్నారు. ఎత్తైన వినాయక విగ్రహా లను తరలించేందుకు అడ్డంగా ఉన్న కేబుల్ వైర్లను కట్ చేశారన్నారు. వీటన్నింటిన తిరిగి బాగు చేసే బాధ్యత ఎవరూ తీసుకుంటారో ఓ సిటిజన్‌గా తెలుసుకో వాలని ఉందన్నారు. ప్రస్తుతం వినయక చవితిని ఓ పోటీగా భావిస్తు న్నారని, ఈ పండుగను ఇతరుల కంటే వైభవంగా జరపాలని కష్టపడుతున్నారు. ఆ విధంగా కాకుండా ప్రాంతానికి ఒకే మండపం ఉండేలా చర్యలు తీసుకుంటే బాగుటుందని ఆమె అభిప్రా యాన్ని వెల్లడించారు. అలా చేయడం వల్ల వ్యక్తులలో ఐకమత్యం పెరుగుతుందని, అంతే కాకుండా అందరూ కలిసి పండుగను జరుపుకుని, కలిసి మెలసి ఉండాలనే ఆలోచన వస్తుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఆమె ట్విట్టర్‌లో పేర్కొన్నారు. వెంటనే ఈ విషయంపై చర్యలు తీసుకుంటారని తెలుసనని ఆమె తెలిపారు. రానున్న రోజుల్లో గణపతి విగ్రహాల ఎత్తుపై పరిమితులు పెట్టాలని మంచులక్ష్మి కెటిఆర్‌ను కోరారు. మట్టి విగ్రహాలకు ఆదరణ పెరగడం సంతోషంగా ఉందని లేఖలో పేర్కొన్నారు. ఫిల్మ్‌నగర్‌లో గణపతి వేడుక కోసం రోడ్డును తవ్వి, ఏర్పాటు చేసిన అంశాలను ఆమె ఈ సందర్భంగా పోస్ట్ చేశారు.

మినీ ట్యాంక్‌బండ్‌గా జడ్చర్ల నల్లచెరువు

హైదరాబాద్ ఆగస్టు 26,ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని నల్లచెరువును మినిట్యాంక్‌బండ్‌గా మార్చేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఈ పనులకు రూ.5.05కోట్ల నిధులకు ఇరిగేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్‌రాజ్ పరిపాలనా అనుమతులను శనివారం జారీచేశారు. తొలుత మిషన్‌కాకతీయలో భాగంగా ఈ చెరువు పునరుద్ధరణ పనులు చేపట్టారు. దీనిని మినిట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయాలని స్థానికుల నుంచి డిమాండ్ వచ్చింది. ఈ మేరకు ప్రతిపాదనలను ఇరిగేషన్ అధికారులు పంపించడంతో వాటికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

వైద్యవిద్యలో సీట్ల భర్తీకి తుది విడత కౌన్సెలింగ్

హైదరాబాద్, ఆగస్టు 26, ప్రభాతవార్త: తెలంగాణలో వైద్యవిద్య సీట్ల భర్తీకి తుది విడత కౌన్సిలింగ్ ప్రక్రియను కాలోజి ఆరోగ్య విశ్వవిద్యాలయం చేపట్టింది. ఏ-కేటగిరిలో ఎంబిబిఎస్, బిడిఎస్ సీట్ల భర్తీకి తుది విడతగా మూడో దశ కౌన్సిలింగ్‌కు వెబ్ ఆప్షన్స్ ఇవ్వడానికి ఆదివారం తుదిగడువుగా నిర్ణయించారు. గడువు ముగిసిన వెంటనే సీట్లను కేటాయిస్తారు. వీటితోపాటే ఎన్‌సిసి, స్పోర్ట్స్ కోటా సీట్లనుకూడా భర్తీ చేయనున్నారు. రెండో విడత ఏ - కేటగిరి కోసం ఎంబిబిఎస్‌లో 84, బిడిఎస్‌లో 263సీట్లు ఖాళీగా ఉన్నా యి. అలాగే ప్రయివేటు, అన్‌ఎయిడెడ్, మైనార్టీ కళాశాలల్లో రెండో విడత బి,సి కేటగిరీల సీట్ల భర్తీ పూర్త యింది. రెండో విడత ముగిసే సరికి బి- కేటగిరిలో ఎంబీబీఎస్ సీట్లు ప్రైవేటు, అన్‌ఎయిడెడ్‌లో 3, సి-కేట గిరిలో 4 ఖాళీగా ఉన్నాయి. బిడిఎస్‌లో బి-కేటగిరిలో 25, సి-కేటగిరిలో 44సీట్లు అందుబాటులో ఉన్నాయి.

హర్యానా అల్లర్లు ఇంటిలిజెన్స్ వైఫల్యం: పొంగులేటి


హైదరాబాద్, ఆగస్టు 26 ప్రభాతవార్త: హర్యానా అల్లర్లను అరికట్టడంలో ఇంటెలీజెన్స్ విభాగం పూర్తిగా విఫలమైందని శాసనమండలి విపక్ష ఉపనేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి విమర్శించారు. శనివారం అసెంబ్లీ ప్రెస్‌హాల్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గుర్మిత్‌సింగ్ అనుచరులు సృష్టించిన హింసను తీవ్రంగా ఖండిచారు. వందలాది మంది మృతిచెందడానికి బాధ్యత వహిస్తూ హర్యానా సిఎం కట్టర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే కేంద్రం జోక్యం చేసుకోవాలని కోరారు. అల్లర్లను ఉక్కుపాదంతో అణచివేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో వర్షానికి నీరు ఇళ్లలోకి వచ్చిందని, కాలుష్యం నురగలతో ప్రజలు నరకం అనుభవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్ కార్పొరేటర్లు అక్రమదందాలు చేస్తున్నారని ఆరోపించారు. పరిపాలన గాలికొదలడంతో చిన్న వర్షానికే హైదరాబాద్ అస్తవ్యస్తంగా మారుతోందన్నారు. భూ సర్వేపై ఒక్క టిఆర్ఎస్ పార్టీ నేతలతోనే కాదని అన్ని పార్టీల సలహాలు సూచనలు తీసుకోవాలని సూచించారు. భూసర్వేపై అసెంబ్లీ, మండలిని సమావేశ పరిచి చర్చించాలని డిమాండ్ చేశారు.

హైదరాబాద్ • తిరుపతి • విశాఖపట్నం • చెన్నై • మధురై • తిరుచ్చి • పుదుచ్చేరి • కుంభకోణం • బెంగళూరు • రామనాథపురం • కోయంబత్తూరు

34 ఏళ్లకు పైగా, నగల సామ్రాజ్యంలో ఉన్నత సంప్రదాయాలతో, చేతిరాశికి ప్రతిరూపంగా నిలుస్తూ.. దక్షిణ భారతదేశంలోనే అగ్రగామిగా భాసిల్లుతున్న లలితా జ్యువెల్లరి మీ శుభాశిస్సులతో తెలంగాణలో అడుగిడుతోంది.

హైదరాబాద్, సోమాజిగూడలోని మా కొత్తషోరూంకు సుస్వాగతం!

జ్యోతి ప్రజ్వలన



శ్రీ బండారు దత్తాత్రేయ గారు
కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి వర్యులు.

గౌరవ అతిథులు



శ్రీ డా॥ టి.సుబ్బరామిరెడ్డి గారు
పార్లమెంటు సభ్యులు మరియు ఛైర్మన్
కమిటీ ఆన్ సబార్డినేట్ లెజిస్లేషన్, రాజ్యసభ.



శ్రీ నాయిని నర్సింహారెడ్డి గారు
హోం, కార్మిక శాఖ మంత్రి వర్యులు, తెలంగాణ.



శ్రీ చింతల రామచంద్రారెడ్డి గారు
శాసనసభ సభ్యుడు, ఖైరతాబాద్.



శ్రీ దిలీప్ చాబ్రియా గారు
ఛైర్మన్, డీసీ డిజైన్ ప్రై. లిమిటెడ్.



శ్రీ డా॥ ఐసరి కె.గణేశ్ గారు
ఛైర్మన్, వేల్స్ విశ్వవిద్యాలయం, చెన్నై.



శ్రీ కె.టి.శ్రీనివాస రాజా గారు
మేనేజింగ్ డైరెక్టర్, అడయార్ ఆనందభవన్ (ఏ2బి).

అధిక తరుగు నుండి స్వాతంత్ర్యం

అన్ని ఆభరణాల శ్రేణిపై ఆశ్చర్యపోయేరీతిలో అతి తక్కువ తరుగు!

కేవలం **1** నుంచి **9%** వరకు తరుగు. కొన్ని ఆభరణాలకు మాత్రమే 10 నుంచి 16%. చైన్లు 3% నుంచి తరుగు | గాజులు 4% నుంచి తరుగు.

మీరు మునుపెన్నడూ చూడని ఆకట్టుకునే లక్షలాది డిజైన్లతో లెక్కలేనన్ని కౌంటర్లు. తయారీ ధరకే.. బంగారు, వజ్రాభరణాలు..!

ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక సదుపాయం

అన్ని బంగారు నగలకు **తరుగులో 1% రాయితీ** | అన్ని వజ్రాభరణాలకు క్యారెట్‌కు **రూ.2000 తగ్గింపు**

ఇది అత్యంత పరిమితకాలమే !

బంగారం, వజ్రం,
వెండి, ప్లాటినం
ఆభరణాల మహా సామ్రాజ్యం.

BIS 916 హాల్‌మార్క్
లక్షలాది డిజైన్లు !



www.lalithaajewellery.com

వజ్రాభరణాలు క్యారెట్‌కు రూ.48000 నుంచి
V.A గ్రాముకు రూ.975 మాత్రమే

స్వర్ణ ఉదయం
11 నెలల 'నగల కొనుగోలు పథకం'
మొదటినెల వాయిదా ఉచితం !
100% తరుగు లేదు.

అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్
ఒకసారి నగదు చెల్లించి తరుగు లేకుండా 7 నెలల తర్వాత మనసుకు నచ్చిన నగలను కొనొచ్చు.
100% తరుగు లేదు
పాత నగలు ఇచ్చి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు.

6-3-883, SBR సౌక్, రాజీవ్‌గాంధీ విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ, హైదరాబాద్. ఫోన్: 040 - 6748 6677.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 **Air Surcharge:** Delhi : 40 Ps.